
శ్రీ పొట్టిశ్రీరాములు

ఆంధ్రజ్యోతి 16 నెల్లూరు

శుక్రవారం 25 ఆగస్టు 2017





గం.. గం గణేశా..!

- నేడు వినాయక చవితి
- ప్రతిమల తయారీపై జీఎస్టీ ఎఫెక్ట్
- భారీ విగ్రహాల కొరత.. పెరిగిన ధరలు
- పండుగ ఖర్చు రూ.25కోట్ల పైమాటే!

వివరాలు 8, 9లో

వినాయకుడి జన్మదినాన్ని వేడుకగా, ఉత్సాహంగా జరుపుకునేందుకు ఊరూ వాడా సిద్ధమైంది. నగరం, పట్టణాలు, గ్రామాలలో చందాలు పోగేసిన యువత, ఉత్సవ కమిటీలు ప్రధాన కూడళ్లలో షామియానా పందిళ్లు, అందమైన వేదికలు సిద్ధం చేశాయి. కళ్లు జిగేల్ మనేలా విద్యుద్దీప వెలుగులు అమర్చారు. వివిధ ఆకృతులలో రూపొందిన గణనాథుల ప్రతిమలను ప్రతిష్ఠించారు. ఇక ప్రతిమల ధరతోపాటు పూజా సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ ఏడాది 'చవితి' ఉత్సవాలకు రూ.20 కోట్ల నుంచి రూ.25కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నట్లు అంచనా.



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి, సీఎంఆర్ షాపింగ్ మాల్ సౌజన్యంతో గురువారం సాయంత్రం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు తదితరులు



కావలి ట్రంకురోడ్డులో పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు

మూషికా.. ఇక చాలు...

ఉదయగిరిలో ఇంత కరువేంటి!? • కావలిలో వరాహాల భయం

నెల్లూరులో బెట్టింగ్ భూతం • గూడూరులో ఆ కళ ఏదీ!?

విగ్రహాలు సరే.. నా ఆకలి తీర్చేవారేరి!? • గణపయ్య పరేషాన్!

బెట్టింగ్‌లపై టీడీపీ ఆగ్రహం

- పసుపు కుంభకోణంపై కూడా ఆరా
- నేడో రేపో సస్పెన్షన్లు

2లో..

పసుపు కుంభకోణంలో వీఆర్వోలపై సస్పెన్షన్ రద్దు

- వివరాలు 14లో

సిద్ధమైన పీఎస్ఎల్వీ-జీ39 రాకెట్

- వివరాలు 2లో

క్రికెట్ బెట్టింగ్‌ల కేసు

కథనాలపై ఆగ్రహం

- వైసీపీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ హడావుడి
- ఆంధ్రజ్యోతి నగర ప్రాంతీయ కార్యాలయంపై దాడి యత్నం
- రమేష్‌రెడ్డినగర్‌లో ఉద్రిక్తత
- భారీగా పోలీసుల మోహరింపు
- అడ్డుకున్న పోలీసులు, వెనుదిరిగిన ఎమ్మెల్యే

2లో..



నెల్లూరు : రమేష్‌రెడ్డినగర్‌లో ఆంధ్రజ్యోతి ప్రతిని చూపి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్



తెప్పపై వెంకయ్యస్వామి విహారం

గొలగమూడిలో ముగిసిన ఆరాధనోత్సవాలు

- వేడుకగా వెంకయ్య రథోత్సవం
- రాత్రి తెప్పోత్సవం.. తరలివచ్చిన భక్తజనం

16



7

విద్యార్థి సంఘాల

దాడులు అరికట్టాలి

కలెక్టరేట్ ఎదుట ప్రైవేట్ విద్యా సంస్థల ఐక్యవేదిక ధర్నా

రోదసిలోకి 41వ సారి

- సిద్ధమైన పీఎస్ఎల్వీ
- ఐఆర్ఎన్ఎస్ఎస్-1హెచ్ ఉపగ్రహంతో 31న నింగిలోకి
- సాయంత్రం 6.59 గంటలకు ప్రయోగం

శ్రీహరికోట,(సూళ్లూరుపేట) : ఇస్రో అమ్ములపొదిలోని 41వ పీఎస్ఎల్వీ రాకెట్ రోదసిలోకి దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలోని రెండవ ప్రయోగవేదిక నుంచి ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5.59 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. షార్‌లోని వాహన అనుసంధాన భవనంలో పీఎస్ఎల్వీ-జీ39 రాకెట్‌ను సిద్ధం చేశారు. ఈ నెల 27వ తేదీ వ్యాబ్ నుంచి రెండవ ప్రయోగవేదికపైకి ఈ రాకెట్‌ను తరలిం చనున్నారు. అనంతరం వివిధ పరీక్షలు నిర్వహించి రోదసిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ద్వారా మనదేశ వాహనచోదకులకు మార్గ నిర్దేశం కోసం ఇస్రో రూపొందించిన నావిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఐఆర్ఎన్ఎస్ఎస్-1హెచ్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేరవేయనున్నారు. గతంలో ఈ వ్యవస్థ కోసం ఇస్రో 7 నావిగేషన్ ఉపగ్రహాలను ప్రయోగించింది. తొలి నావిగేషన్ ఉపగ్రహం ఐఆర్ఎన్ఎస్ఎస్-1ఎలో సాంకేతిక లోపాలు తలెత్తడంతో ఇస్రో ఆ ఉపగ్రహస్థానంలో ఐఆర్ఎన్ఎస్ఎస్-1హెచ్‌ని ప్రవేశపెడుతోంది. ఈ ప్రయోగం కోసం రాకెట్‌ను ఇలా సిద్ధం చేశారు.



మూడు, నాలుగు దశల మోటారును రాకెట్ అగ్రభాగానికి తరలింపు



ఐఆర్ఎన్ ఎస్ఎస్ ఉపగ్రహాలకు గ్రీన్‌రూములో తనిఖీలు

భవిష్యత్తు ప్రయోగాల కోసం షార్‌కు చేరిన రాకెట్ పరికరాలు

శ్రీహరికోట,(సూళ్లూరుపేట) : ఈ ఏడాది షార్ నుంచి ప్రయోగించనున్న మరో రెండు పీఎస్ఎల్వీ రాకెట్ల విడిభాగాలు గురువారం శ్రీహరికోటకు తరలించారు. కేరళలోని వీఎస్ఎస్సీ నుంచి ప్రత్యేక వాహనంలో ఈ పరికరాలను భారీ బందోబస్తు మధ్య షార్‌కు తరలించారు.

క్రికెట్ బెట్టింగ్ కేసు

కథనాలపై ఆగ్రహం

- వైసీపీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ హడావుడి
- ఆంధ్రజ్యోతి నగర ప్రాంతీయ కార్యాలయంపై దాడికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు, వెనుదిరిగిన ఎమ్మెల్యే

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

నెల్లూరు నగరంలోని ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయంపై నగర వైసీపీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, ఆయన అనుచరులు గురువారం సాయంత్రం దాడికి యత్నించారు. క్రికెట్ బెట్టింగ్ కేసుకు సంబంధించి ఆంధ్రజ్యోతిలో వరుసగా ప్రచురితమవుతున్న కథనాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు విచారణలో అడగని ప్రశ్నలు అడిగినట్టు, బుకీ కృష్ణసింగ్‌తో తమకు సంబంధాలున్నట్టు ఆంధ్రజ్యోతిలో రాస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే తన అనుచరులతో కలసి ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం ఉన్న రమేష్‌రెడ్డినగర్‌కు చేరుకోవడంతో గంటకుపైగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు భారీగా మోహరించి వారిని వెనక్కి పంపారు. ఈ సందర్భంగా అనిల్ ఆంధ్రజ్యోతిపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ ఆంధ్రజ్యోతిని తాము బహిష్కరిస్తున్నామని ప్రకటించారు.

● గంట పాటు ఉద్రిక్తత

జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లు, బుకీల అరెస్టులపై నెల రోజులుగా ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు ప్రచురితమవుతున్నాయి. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నెల్లూరు సిటీ వైసీపీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పోలీసులు ప్రశ్నలు సంధించి వివరాలు రాబట్టారు. 2014లో జరిగిన కార్పొరేషన్ మేయర్ ఎన్నికల్లో వైసీపీ నేతలు నిర్వహించిన క్యాంపులకు జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్ ఆర్థిక సహకారం అందించారని వెల్లడి కావడంతో ఆ దిశగా విచారణ జరిగింది. ఇదే అంశంపై ఆంధ్రజ్యోతిలో 'కృష్ణసింగ్... క్యాంపు ఖర్చు..!' శీర్షికన కథనం గురువారం ప్రచురితమైంది. అయితే ఆ కథనం వాస్తవ విరుద్ధమంటూ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎమ్మెల్యే అనుచరులు, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్, ఫ్లోర్ లీడర్ రూపుకుమార్‌యాదవ్ తదితరులు ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం దగ్గరలో పెద్ద ఎత్తున మొహరించారు. ఈ సమాచారం తెలుసుకున్న డీఎస్పీ బాలసుందరరావు ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, స్పెషల్ ఫోర్స్ పోలీసులు ముందుగానే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించి వారికి అడ్డుగా నిలిచి రానీయకుండా ఆపేశారు. ఇలా గంటపాటు పోలీసులకు, వైసీపీ కార్యకర్తలకు వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇలా గుంపుగా ఉండడం చట్ట పరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. కార్యాలయానికి వెళ్లేందుకు కనీసం నలుగురికైనా అనుమతి ఇవ్వాలని వైసీపీ నేతలు పోలీసులను కోరారు. ఎట్టి పరిస్థితిలో అడుగు ముందుకు పెట్టనీయమని, వెనక్కి వెళ్లాలని పోలీసులు కోరారు. దీంతో పోలీసుల మీద గౌరవంతో వెనక్కి వెళుతున్నామని ప్రకటించిన అనిల్ అక్కడే మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి కథనాలపై తీవ్రస్థాయిలో విరుచకపడ్డారు.



ఆంధ్రజ్యోతి కార్యాలయం వీధిలో గుమికూడిన వైసీపీ శ్రేణులు, ఎమ్మెల్యే అనిల్



ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద పోలీసుల రోప్ పార్టీ బందోబస్తు

యువ ఐపీఎస్‌కు సన్మానం

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి) : ఇందుకూరుపేట మండలం కొరుటూరు గ్రామానికి చెందిన యువ ఐపీఎస్ అద్దూరు శ్రీనివాస రావును గ్రామస్థులు గురువారం ఘనంగా సన్మానించారు. గిరిజన కుటుంబంలో జన్మించిన శ్రీనివాస రావు అత్యుత్తమ ప్రతిభ పాఠవాలతో 2016 ఐపీఎస్ బ్యాచ్‌కి ఎన్నికై శిక్షణ విజయవంతంగా పూర్తి చేసి గురువారం స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మండల గ్రామపెద్దలు, స్నేహితులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఐటీడీఏ అధికారి వెంకటేశ్వర్లు, దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, వీరేంద్ర, బూదూరు కేశవరాం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసరావుతో గ్రామస్థులు

బెట్టింగ్‌లపై టీడీపీ ఆగ్రహం

- పసుపు కుంభకోణంపై కూడా ఆరా
- నేడో రేపో సస్పెన్షన్లు

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంలో టీడీపీ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. ఎవరెవరు సూత్ర, పాత్ర ధారులుగా ఉన్నరో వారి వివరాలను పార్టీ పెద్దలు సేకరించారు. వీరిపై ఒకటి రెండు రోజుల్లో సస్పెన్షన్ వేటు వేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కాగా ఉదయగిరి నియోజకవర్గంలో జరిగిన పసుపు కుంభకోణంలో ఉన్న టీడీపీ నేతలపై వేటు వేసేందుకు రంగం సిద్ధమయినట్లు తెలిసింది.

నెల రోజులుగా క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు, పంటర్ల అరెస్టు పరంపర కొనసాగుతుంది. ఇందులో అధ్యధికంగా వైసీపీ నేతలే ఉండగా, కొందరు టీడీపీ నేతల కూడా భాగస్వామ్యం ఉన్నట్లు వెల్లడి అయ్యింది. దీనితో పార్టీ అధిష్ఠానం ఎవరెవరి భాగస్వామ్యం ఉందో వివరాలు సేకరించింది. క్రికె ట్ బెట్టింగులలో సూత్ర, పాత్ర ధారులుగా వ్యవహరించిన నేతలను ఇప్పటికే టీడీపీ అధిష్ఠానం సాగనంపేం దుకు జాబితా రూపొందించినట్లు సమాచారం. మరో వైపు ఉదయగిరి నియోజకవర్గంలో జరిగిన పసుపు కుంభకోణంలో టీడీపీ, వైసీపీ నేతల ప్రమేయం ఉన్నట్లు గుర్తించి పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ కుంభకోణంలో టీడీపీ నేతల వివరాలు కూడా అధిష్ఠానం సేకరించింది. ఇటు క్రికెట్ బెట్టింగులు, అటు పసుపు కుంభకోణంలో ఉన్న నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేసేందేకు రంగం సిద్ధమయ్యింది. ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ఈ జాబితా విడుదల కానుంది

క్రికెట్ బెట్టింగ్‌ను

రాజకీయ వివాదం చేయవద్దు

- టీడీపీ కుట్రలు చేసి ఉంటే రూప్‌కుమార్ బయటకు వచ్చేవాడా ?
- జిల్లా ప్రతిష్ఠను మంట కలుపుతున్న వైసీపీ
- ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



మాట్లాడుతున్న బీద రవిచంద్ర

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : క్రికెట్ బెట్టింగ్‌పై సాగుతున్న విచారణను వైసీపీ రాజకీయ వివాదం చేస్తుందని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పేర్కొన్నారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం వైసీపీ ఎమ్మెల్యేలను విచారించడం, దానికి వారు వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు తమ నేతలను వేధిస్తున్నట్లు అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నట్లు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు.

● రూప్‌కుమార్ బయటకు వచ్చేవాడా..?

క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో టీడీపీ కుట్రలు చేసి ఉంటే రూపుకుమార్‌యాదవ్ బయటకు వచ్చేవాడా అని ప్రశ్నించారు. నాన్ బెయిల్‌బుల్ కేసుతో ఎల్ఎస్ఆర్ బయటకు వస్తాడా ? ఒక్కసారి వైసీపీ నాయకులు ఆలోచించాలన్నారు. వైసీపీ నాయకులు జిల్లా ప్రతిష్టను దిగజారేలా రాజకీయాలు చేస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు తప్పు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర ఇన్‌చార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, చాట్ల నరసింహారావు, జెడ్ శివప్రసాద్, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, కొండూరు పాలిశెట్టి, నూనె మల్లికార్జున యాదవ్, మైథిలి మనోహర్‌రెడ్డి, తిరుమలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెడిపోయిన పాల ప్యాకెట్ల తరలింపు

ఉదయగిరి: ఉదయగిరి ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన పురుగు పట్టిన పాల ప్యాకెట్లను ఎట్టకేలకు తరలించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పాల ప్యాకెట్లు పూర్తిగా పురుగుపట్టి దుర్వాసన వెదజల్లడంపై ఈనెల 16న 'ఆంధ్రజ్యోతి'లో పురుగు పట్టిన పాల ప్యాకెట్లు అనే శీర్షికన కథనం ప్రచురించింది. స్పందించిన కాంట్రాక్టర్ బుచ్చిరెడ్డి గురువారం ఆయా కేంద్రాల్లో అద్దె గది తాళాలు తెరిపించి అందులో చెడిపోయిన పాల ప్యాకెట్లను తొలగించి గదిని శుభ్రం చేశారు. ఈ నిర్ణయం పట్ల పిల్లల తల్లులు, అంగన్‌వాడీలు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రొయ్యల పరిశ్రమల ముట్టడి

- తరలివచ్చిన రైతులు
- ఇండస్ట్రీ పైప్‌లైన్ల ధ్వంసం
- అడ్డుకున్న పోలీసులు
- 10 మంది అరెస్టు



రైతుల ముట్టడి

ఇందుకూరుపేట : ఇందుకూరుపేట మండలం యాగర్ల వద్ద మూడు మల్టీ నేషన్ రొయ్యల పరిశ్రమలను రైతులు గురువారం ముట్టడించారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు, నెల్లూరు రూరల్ మండల రైతులు ఈ ముట్టడిలో పాల్గొన్నారు. పరిశ్రమల నుంచి రసాయనిక, కలుషిత, మురుగు నీరును వ్యవసాయ కాలువలకు వదలకుండా చూడాలని రైతులు చాలాకాలంగా కోరుతున్నారు. పలుమార్లు మండల, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో రైతులు ఈ ఆందోళనకు పూనుకున్నారు. రైతు సంఘం పిలుపు మేరకు భారీగా తరలి వచ్చిన రైతులు కాలువల్లోకి వదిలిన పైపులైన్లను, రహస్యంగా భూగర్భం నుంచి వదిలిన పైపులను ధ్వంసం చేశారు. పరిశ్రమల గోడలు దూకి లోనికి వెళ్లారు. ఎస్‌ఐ బలరాంరెడ్డి, శేఖర్‌బాబు, మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో భారీగా పోలీసులను మోహరించినా రైతులు పైపులను ధ్వంసం చేశారు. తర్వాత రైతులను బలవంతంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు. రైతులను అదుపులోకి తీసుకోవడంతో గంట సేపుకు పైగా పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. రాష్ట్ర, జిల్లా నాయకులను 10 మందిని అరెస్టు చేసి బలవంతంగా పోలీసు స్టేషనుకు తరలించారు. వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి పంపేశారు. ఎస్‌ఐ బలరాం రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల దృష్ట్యా అదుపులోకి తీసుకుని విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ముట్టడిలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వెంకమరాజు, పులగండ్ల శ్రీరాములు, టీవీవీ ప్రసాద్, వెంకయ్య, రవి, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

హైవే పనులు త్వరగా పూర్తి చేయండి

- కలెక్టర్ ముత్యాలరాజు

నెల్లూరు(కలెక్టరేట్): జిల్లాలో జాతీయ రహదారి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ముత్యాలరాజు నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బంగ్లాలో 'హైవే' అధికారులతో ఆయన సమీక్షించారు. గౌరవరం వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ట్యాంక్ బండ్ వాల్ కట్టించి రోడ్డును అభివృద్ధి చేయాలన్నారు. సాలుచింతల వద్ద హైవేపై ఆక్రమణలు ఉన్నాయని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు, కావలి ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలరెడ్డి, ఎన్‌హెచ్ జేఏవో కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక పనులు ఆలస్యమైతే చర్యలు

స్వదేశీ దర్శన్ పథకం కింద చేపట్టిన పర్యాటకాభివృద్ధి పనులు జరగటం లేదని, అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ముత్యాలరాజు హెచ్చరించారు. గురువారం కలెక్టర్ బంగ్లాలో అటవీ, టూరిజం శాఖల అధికారులతో సమీక్షించారు. రూ.26 కోట్లతో పులికాట్, నేలపట్టు, అటకానితిప్ప, వేనాడు, ఇరకం దీవి, బీవీ పాళెంలో పనులు జరగాల్సి ఉండగా అవి జరగటం లేదన్నారు. ఈ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయించాలని ఆదేశించారు. అటవీ శాఖ పరిధిలో వేనాడు, ఇరకం, అటకానితిప్ప పనులు ఉన్నాయన్నారు. వాటిని కూడా పూర్తి చేయించాలన్నారు. ఈ సమావేశంలో డివిజనల్ ఫారెస్టు అధికారి హిమశైలజ, పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, ఏజెన్సీ కన్సల్టెంట్లు పాల్గొన్నారు.



పర్యాటక శాఖ పనులపై సమీక్షిస్తున్న కలెక్టర్

గవదబిళ్లల వ్యాధిగ్రస్థుల పరిశీలన

దగదర్తి: మండలంలోని మనుబోలుపాడు గ్రామంలో 15 రోజులుగా గ్రామంలో సుమారు 40 మందికి పైగా గవదబిళ్ళల వ్యాధితో అవస్థలు పడుతున్నారు. ఈ వ్యాధి ఒకరి నుంచి మరోకరికి వ్యాపిస్తోంది. రోజురోజుకు వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. ఈ విషయాన్ని బాధితులు ఫోన్ ద్వారా స్వయంగా జిల్లా వైద్యఆర్యోగశాఖాధికారి వరసుందరానికి తెలిపారు. స్పందించిన వరసుందరం గురువారం వైద్య సిబ్బందితో గ్రామంలో శిబిరం నిర్వహించారు. గవదబిళ్ళల వ్యాధి సోకిన వారిని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గేదె పాల ద్వార ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, నిర్ధారించేందుకు ప్రత్యేక బృందాన్ని, వ్యాధి నివారణ మందులతో గ్రామానికి పంపిస్తామన్నారు. ఇది ప్రమాదకరమైన వ్యాధి కాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రోగులను పరిశీలించి ప్రాథమిక చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయనివారణ అధికారి డాక్టర్ ప్రసాద్, వైద్యులు సంపూర్ణమ్మ, శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగులకు వైద్యపరీక్షలు

నెల్లూరు(కలెక్టరేట్): వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి వికలాంగులకు గురు వారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు అభ్యర్థులకు అంగవైకల్య నిర్ధారణ పరీక్షలు జరిపారు.

పీఎంపీ, ఆర్ఎంపీ వైద్యులకు గుర్తింపు హర్షణీయం

కావలి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వడం హర్షణీయమని పీఎంపీ అసోసియేషన్ కావలి డివిజన్ అధ్యక్షుడు పీ వెంకటరమణయ్య పేర్కొన్నారు. కావలి కారొనేషన్ రీడింగ్‌రూమ్ ఆవణంలో గురువారం పీఎంపీ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చేస్తున్న పోరాటం నేడు ఫలించిందన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు వైద్య ఆరోగ్యశాఖమంత్రి కామినేని శ్రీనివాస్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు అహ్మద్, కామేశ్వరరావు, శ్రీలక్ష్మి, గౌరవ సలహాదారు మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు దారులతో కిటకిటలాడిక కావలి ట్రంకురోడ్డు


కొండాపురంలో విద్యార్థుల మట్టి గణపతుల ప్రదర్శన


అల్లూరులో పూజా సామగ్రి విక్రయం


కలిగిరిలో ఉత్సవానికి తరలుతున్న గణేశుడు

గణేశుడి పూజకు ఘనంగా ఏర్పాట్లు

• గ్రామాలకు తరలిన విగ్రహాలు • కిటకిటలాడిన దుకాణాలు • యువత కేరింతలు

కావలిటౌన్: వినాయక చవితి పూజ చేసేందుకు విగ్రహాలు కొనుగోలు, పూజాసామగ్రి కొనుగోలు కోసం తరలి వచ్చిన ప్రజలతో కావలి గురువారం కిటకిటలాడింది. ట్రంకురోడ్డుకు ఇరువైపుల తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారులు పత్రి విక్రయించారు. ముసునూరు, ప్రగతినగర్, గాయత్రి నగర్ ప్రాంతాల నుంచి యువత విగ్రహాలను కొనుగోలు కేరింతలు కొడుతూ వాహనాల్లో తరలించారు. పట్టణంలో ప్రధాన కూడళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లలో గణేశ పూజకు సర్వం సిద్ధం చేశారు. విద్యుద్దీపాలంకరణతో తాత్కాలిక మంటపాలు పండుగ శోభ సంతరించుకున్నాయి.

మట్టి గణపతిని పూజిద్దాం

కొండాపురం: మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గొట్టిగుండాల బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాలకొండయ్య అన్నారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో మట్టితో గణపతి విగ్రహాలు తయారుచేయించారు. ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు- మట్టి విగ్రహాలే ముద్దు తదితర నినాదాలతో విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. శివుడు, పార్వతి, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి తదితర విభిన్న రూపాల మాస్క్‌లు ధరించి విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి: జైజై గణేశా...జైజై గణేశా అంటూ గ్రామీణ యువకులు గణనాథుడి విగ్రహాలను ట్రాక్టర్లు, ఆటోలలో తరలించుకు వెళ్లే కార్యక్రమం గురువారం ఊపందుకుంది. 20రోజుల కు పైగా మండలంలోని ప్రధాన కూడళ్లలో గణనాథుడి విగ్రహాలను వ్యాపారులు విక్రయిస్తున్నారు. గ్రామీణ యువకులు విగ్రహాన్ని ఎంపికచేసుకొని కొంత అడ్వాన్సు చెల్లించారు. గురువారం విగ్రహాలను తీసుకువెళుతుండటంతో కలిగిరిలో పండుగ శోభ కనిపించింది.

మండలంలో పలు ప్రాంతాలలో వినాయకుడి పూజకు అవసరమైన సామగ్రి, మట్టి విగ్రహాల విక్రయ దుకాణాలు వెలిశాయి. పూజా సామగ్రి సెట్ రూ.50 నుండి, రూ.200 వరకు ధర పలికింది.

అల్లూరు : వినాయక చవితి పండుగను జరుపుకునేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. వాడవాడలా గణపతి ప్రతిమలను ఏర్పాటు చేసేందుకు యువత సిద్ధమైంది. పూజకు అవసరమయ్యే మట్టి వినాయక ప్రతిమలను కళాకారులు తయారు చేసి విక్రయానికి ఉంచారు. అల్లూరు ప్రాంతం పండుగ శోభ సంతరించుకుంది. యువకులు గణపతి విగ్రహాలను తరలించేందుకు ఉత్సాహాన్ని చూపారు వేదికలను ఏర్పాటు చేసి విగ్రహాలు తీసుకొచ్చేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు తరలివెళ్లారు.

బిట్రగుంట: వినాయక చవితి సందర్భంగా బోగోలు మండలంలో ఆలయాలకు విద్యుద్దీపాలంకరణ, వీధివీధిల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు తాత్కాలిక మంటపాలు ఏర్పాటు చేశారు. బోగోలు కూడలిలోని విజయ గణపతి ఆలయం వద్ద బారీ విద్యుద్దీపకటౌట్లు ఏర్పాటు చేశారు.

• ఇంటర్వ్యూ



పందులను పట్టణానికి దూరంగా తరలిస్తాం

మున్సిపల్ కమిషనర్ అన్నవరపు వెంకటేశ్వర్లు

? : పట్టణంలో పందుల తరలింపునకు తీసుకుంటున్న చర్యలేంటి.

! : పెంపకందార్లకు పందులను పట్టణానికి దూరంగా తరలించాలని చెప్పాం. వారు స్పందించక పోవడంతో కాల్చివేసే కార్యక్రమం చేపట్టాల్సి వచ్చింది.

? : ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారా.

! : పట్టణానికి దూరంగా పెంపకందార్లకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి పందులను అక్కడకు తరలిస్తాం.

? : పట్టణంలో పందులెన్ని ఉన్నాయి.

! : దాదాపు రెండు వేల వరకూ ఉండొచ్చు.

? : పెంపకదారులు ఎంతమంది ఉన్నారు.

! : పట్టణంలో 117 కుటుంబాలు కేవలం పందుల పోషణపై ఆధారపడి జీవిస్తున్నాయి.

? : పట్టణంలో పందులు తిరగకుండా చేయలేకపోతున్నారన్న ఆరోపణలున్నాయి.

! : పట్టణానికి దూరంగా స్థలం కేటాయించి పందులన్నింటిని అక్కడకు తరలిచేలా చేస్తాం. అయినా పట్టణంలో పంది కనిపిస్తే అప్పుడు కఠిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరిస్తాం.

- కావలి(క్రైం)

సినిమాగైడ్

కావలి

మానస :	వీఐపీ-2
లత ఏ/సీ :	అర్జున్‌రెడ్డి
స్రవంతి:	జయ జానకీ నాయకా
ఎస్పీ వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

కావలిటౌన్: సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని కావలి సహాయ బీసీ సంక్షేమ అధికారిణి ఎం. శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం వెంగళరావునగర్‌లోని బీసీ సంక్షేమ వసతిగృహ సముదాయంలో సంక్షేమ అధికారి రవికుమార్ అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం జరిగింది. శ్రీదేవి మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థుల విషయంగా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల విద్యాభ్యాసం స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. వారి సూచనలు, సలహాలను సంక్షేమ అధికారులతో పంచుకోవాలన్నారు. హాస్టళ్లల్లో విద్యార్థులకు ఏటా నాలుగు జతలు సమదుస్తులు, ప్రతి విద్యార్థికి నెలకు రూ. 62లు కాస్మోటిక్ చార్జీలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. భోజనంలో ప్రతి రోజు గుడ్డు, అరటిపండు, రాగిజావ, సాయంత్రం పూట పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం కోట్లాది ఖర్చుపెట్టి అమలు చేసే ఇటువంటి బృహత్తర పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలన్నారు. ఎస్ఎస్‌కె వెల్‌నెస్ సెంటర్ వారు విద్యార్థులకు ఉపాధ్యాయులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికిమందుల పంపిణీతోపాటు వైద్య ఆరోగ్య అవగాహన కల్పించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వార్డెన్‌ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ఖాదర్‌బాష, మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చౌదరి, ఆంధ్రకేసరి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీసీ సంక్షేమ అధికారిణి శ్రీదేవి

వృద్ధులు, దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

కావలిటౌన్: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రెడ్‌క్రాస్ కార్యాలయంలో పేద వృద్ధులు, దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సంయుక్త అధ్యక్షుడు జి సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాతలు బుర్లా శ్రీనివాసులరెడ్డి తన తండ్రి బుర్లా రాఘవరెడ్డి జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. మాజీ ఏఎంసీ చైర్మన్ గ్రందియానాధిశెట్టి ఈ కార్యక్రమంలో అతిథిగా మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ వారు వృద్ధులు, దివ్యాంగులను ఆదరించడం, ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్‌లో విస్తృత పరచాలని దాతృత్వం కల వారు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడు రెడక్రాస్ జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్న, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ చెన్నయ్య,వై కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న బుర్లా శ్రీనివాసులరెడ్డి, యానాదిశెట్టి


సమావేశంలో మాట్లాడుతున్న కందుకూరి సత్యనారాయణ

బీజేపీ బలోపేతంపై అధిష్ఠానం దృష్టి : కందుకూరి

కావలిటౌన్: ఆంధ్రరాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్ఠానం ప్రతేక దృష్టి పెట్టిందని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు, ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి కందుకూరి వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతంలో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడలో పర్యటించి పార్టీ అన్ని విభాగాల వారితో సమావేశమై దిశానిర్దేశం చేస్తారన్నారు. గడిచిన మూడేళ్ల కాలంలో ప్రధాన మోదీ నాయకత్వంలో ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఫలాలను అర్హులయిన ప్రతి వ్యక్తికి అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేశారన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుందని, వాటి ఫలాలను గ్రామీణ స్థాయి నుంచి ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా మోర్చ నాయకులు వరలక్ష్మి, మైనార్టీ మోర్చ నాయకులు మస్తాన్‌వలి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దళిత అధ్యక్షుడు మస్తాన్‌కు సన్మానం

బిట్రగుంట: ఏపీ గిరిజన సంఘ జేఏసీ సమావేశంలో ఏపీ దళిత సంఘ అధ్యక్షుడిగా తుమ్మా మస్తాన్‌ను రాష్ట్ర గిరిజన అధ్యక్షుడు పాలకీర్తి రవి ఎంపిక చేశారు. బుధవారం బోగోలులో అంబేద్కర్ కమ్యునిటీ హాలులో దళిత నాయకులు మస్తాన్‌నుపూలమాలలతో సత్కరించారు.కలిగిరికి చెందిన టీడీపీ ˉత మెట్టుకూరి రామ్‌జీరెడ్డి, రాష్ట్ర గిరిజన ఉపాధ్యక్షుడు సముద్రాల దావిద్ మాట్లాడుతూ మస్తాన్‌ను దళిత అధ్యక్షుడు పదవికి ఎంపిక చేయడం దళిత గిరిజనులు హర్షించదగ్గ విషయమన్నారు. దారా సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దళిత సంఘ జిల్లా అధ్యక్షుడు ఎస్ నాని, శీను, కృష్ణ, వెంకట రామకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి : డీఎస్పీ



గుర్తింపు కార్డులిచ్చిన బైక్ మెకానిక్‌లతో డీఎస్పీ రాఘవరావు

కావలి: బైక్ మెకానిక్‌లు వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని రాణించాలని కావలి డీఎస్పీ ఎస్ రాఘవరావు పేర్కొన్నారు. కావలి బైక్ మెకానిక్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ సభ్యులకు గురువారం డీఎస్పీ కార్యాలయంలో గుర్తింపుకార్డులను పంపణీ చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ బైక్ మెకానిక్‌లు డ్రైవింగ్ లైసెన్స్ పొంది మోటార్ వెహికల్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారుడు ఎం. మాలకొండారెడ్డి, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌డి కాలేషా, ఎస్‌కె బాష, కోశాధికారి సుధీర్, కమిటీ సభ్యులు షరీఫ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అభివృద్ధికి సహకరించాలి : బీఎంఆర్

కావలి: కావలి నియోజకవర్గంలోని కావలి, బిట్రగుంట స్టేషన అభివృద్ధికి సహకరించాలని రైల్వే బోర్డు సభ్యుడు సురేష్‌యాదవ్‌ను సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు కోరారు. గురువారం నెల్లూరులో సురేష్‌యాదవ్ దృష్టికి రైల్వే సమస్యలు ఆయన తీసుకెళ్లారు. బిట్రగుంట రైల్వే ఆస్తులను సద్వినియోగం చేసుకునే ప్రాజెక్టును మంజూరు చేయించాలని, కావలిలో సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెˉˉలల నిలుపుదలకు కృషి చేయాలన్నారు. సురేష్‌యాదవ్ స్పందిస్తూ రైల్వేబోర్డుతో చర్చించి సహకరిస్తానన్నారు.

నీరు-చెట్టు పనుల పరిశీలన

కలిగిరి: మండల పరిధిలోని కలిగిరి, పోలంపాడు తదితర ప్రాంతాలలో నీరు-చెట్టు పథకం కింద జరుగుతున్న చెరువుకట్ట అభివృద్ధి పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాన్ని నీటిపారుదలశాఖ క్వాలిటీకంట్రోల్ సెల్ డీఈ ఎన్ వీ శ్రీధర్ గురువారం పరిశీలించారు. డీఈ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుకట్ట నిర్మించాలన్నారు. చెక్‌డ్యాం నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. నాణ్యత లోపిస్తే బిల్లులు చెల్లించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఈ రమేష్, నీటిపారుదలశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పీడీ నరసింహమూర్తి సేవలు ప్రశంసనీయం

కలిగిరి: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టరుగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న నరసింహమూర్తిని గురువారం పాఠశాలలో సహాధ్యాయులు సత్కరించారు. వారు మాట్లాడుతూ నరసింహరావు పాఠశాలలో క్రీడల అభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. క్రీడల్లో పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో బహుమతులు సాధించారన్నారు. ఈ సందర్భంగా పీడీ నరసింహమూర్తికి సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

దివ్యాంగుల ఇళ్లకే ఆర్టీసీ సేవలు

కొండాపురం: దివ్యాంగుల చెంతకే ఆర్టీసీ సేవల్లో భాగంగా గురువారం మండలంలో రాయితీ బస్‌పాసులను పంపిణీ చేశారు. కావలి ఆర్టీసీ డిపో అసిస్టెంటు మేనేజరు బసవయ్యనాయుడు ఆధ్వర్యంలో 30 మంది వికలాంగులకు రాయితీ పాసులు, 30 పొదుపు సంఘాల మహిళలలకు వనితకార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జనరల్ ఏడీసీ నరసింహారెడ్డి, ఏపీఎమ్ షాలిమ్‌రోజ్, ఘనీభాషా తదితరులు పాల్గొన్నారు.

నిందితుడి అరెస్టు

కావలి(క్రైం): కావలి బాపూజీ నగర్‌లో మార్చి నెలలో దొంగతనానికి పాల్పడిని నిందితుడు రవినాయక్‌ని గురువారం రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు అరెస్టు చేశారు. బాపూజీనగర్ ఐడీఎస్‌ఎంటీ కాలనీలో సయ్యద్ బషీర్ అహ్మద్ ఇంటి తాళాలు పగలగొట్టి రెండు బీరువాలలోని సొత్తును అపహరించిన కేసులో రవినాయక్ నిందితుడు.

ఉపయోగపడని చిరుజల్లులు

జలదంకి: నెల రోజులుగా అడపాదడపా జల్లులు పడుతున్నాయి. 5, 10 నిమిషాలు మాత్రమే వర్షం కురిసి ఆగిపోవడం, అప్పుడప్పుడు గంటసేపు చిరుజల్లులు పడడంతో రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండడంలేదు. దీంతో మాగాణి భూమి బీడుగా మారిపోయింది. పొలాల్లో ఎక్కడ చూసిన పచ్చిగడ్డి విపరీతంగా పెరిగిపోయింది. భూమి తేమ ఆరేలోపు చిరుజల్లులు పడడంతో దుక్కులకు మాగాణి నోచుకోవడంలేదు. ఈ ఏడాది పైరు ఎలాపెంచాలని రైతు దిగాలు పడుతున్నారు. భారీ వర్షాలు లేకపోవడం, మండలంలోని ఏ చెరువులో చూసిన చుక్కనీరు కనిపించకపోవడంతో ఆగస్టు ఆఖరుకు వచ్చినా పరిస్థితి ఇంత తీవ్రంగా ఉండడంతో కరువు కరాళ నృత్యం తప్పేట్టు లేదు. సోమశిల ప్రాజెక్టులలో నీరు డెడ్‌స్టోరేజ్‌లో ఉండడం కావలి కాలువ కింద ఆయుకట్టు రైతులకు ఆందోళన కలిగిస్తోంది.

భక్తిశ్రద్ధలతో వెంకయ్యస్వామి ఆరాధన ఉత్సవాలు



ఆకుతోట గిరిజనకాలనీ వెంకయ్యస్వామి ఆలయంలో భక్తుల భజన

కావలిరూరల్: కావలి పట్టణ పరిధిలోని బుడమగుంట క్రాస్ రోడ్డు సమీపంలో వేంచేసి ఉన్న వెంకయ్యస్వామి ఆలయం, ఆనెమడుగు పంచాయతీ ఆకుతోట గిరిజన కాలనీలోని స్వామి ఆలయం వద్ద స్వామివారి ఆరాధన మహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. స్వామి వారి ఆలయాలను విద్యుత్ దీపాలు, పచ్చతోరణాలతో ముస్తాబు చేసి స్వామివారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు నిర్వహించారు. ఆకుతోట గిరిజన కాలనీలో ఆరాధన మహోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు చలంచర్ల పోలయ్య, పోలమ్మ దంపతుల అన్నసంతర ్ణణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కుటీర పరిశ్రమలతో ఆర్థికాభివృద్ధి

బిట్రగుంట: నిరుద్యోగులు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని టీడీపీ జిల్లా యువత కార్యవర్గ సభ్యుడు సాతుపాటి ఉదయకుమార్ అన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో గురువారం బిట్రగుంట ఆంధ్రబ్యాంకు శాఖ వారి సహకారంతో ఏర్పాటు చేసిన పేపరుప్లేట్లు తయారీ పరిశ్రమను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, బ్యాంకులు ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు రుణాలు మంజూరు చేయిస్తారని, కొత్తూరు గ్రామంలో మొట్టమొదటసారిగా కుటీర పరిశ్రమ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. నిర్వాహకులు పసుపులేటి రాంబాబును అభినందించారు. ఉత్పత్తులు విక్రయానికి అవసరమైన మార్కెట్ సదుపాయానికి కూడా అధికారులు సహకరించాలని, అప్పుడే వేరొకరు దీన్ని స్ఫూర్తిగా తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచుసుధీర్, ప్రైవేటు వైద్యుడు చలపతి రావు, ప్రముఖ కళాకారుడు జయ, రాజ, నాగేంద్రబాబు పాల్గొన్నారు.



పేపరు ప్లేట్లు తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉదయకుమార్

న్యాయవాదులు విధుల బహిష్కరణ

నెల్లూరు (లీగల్) : జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. కేసులు త్వరితగతిన పరిష్కరించే విషయమై రాష్ట్ర హైకోర్టు 2012లో ఇచ్చిన ఉత్తర్వులను పునఃసమీక్షించాలని కోరుతూ 13 జిల్లాల బార్ అసోసియేషన్ల జేఏసీ పిలుపు మేరకు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీ ఫణిరత్నం, రామిరెడ్డి రోజారెడ్డి, సీనియర్ న్యాయవాది వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి దాట్ల రమణారెడ్డి, లైబ్రరీ సెక్రటరీ ఆర్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదుల ఆందోళనతో జిల్లా వ్యాప్తంగా కోర్టులలో కార్యకలాపాలు స్తంభించాయి.

ప్రాణం మీదికి తెచ్చిన సెల్‌ఫోన్

- రైలును గమనించకుండా పాటలు వింటూ పట్టాలు దాటిన యువకుడు
- మెమూ రైలు ఢీకొని తీవ్రగాయాలు
- 15 రోజుల్లో వివాహం ఉండగా ప్రమాదం



తడ : సెల్‌ఫోన్ మరొకరి ప్రాణం మీదికి తెచ్చింది. సెల్‌ఫోన్‌లో పాటలు వింటూ రైలు గమనాన్ని గమనించకుండా రైలుపట్టాలు దాటుతూ ఓ యువకుడు ప్రమాదం బారినపడ్డాడు. 15 రోజుల్లో పెళ్లి జరగాల్సిన ఆ యువకుడు ప్రస్తుతం చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. తడ కండ్రిగ పంచాయతీ సెల్వకుప్పం గ్రామానికి చెందిన చిన్నపట్టు శరవణన్ గురువారం మధ్యాహ్నం పని నిమిత్తం తడకు వెళ్లాడు. పనిచూసుకొని తిరిగి ఇంటికి బయలుదేరాడు ఈ సమయంలో హెడ్‌ఫోన్లను పెట్టుకొని పాటలు వింటూ బయలుదేరాడు. మార్గ మధ్యంలో తడ రైల్వే స్టేషన్‌కు సమీపం దక్షిణ క్యాబిన్ దగ్గర పట్టాలు దాటుతున్నాడు. ఇదే సమయంలో చెన్నై నుంచి నెల్లూరు వైపు మెమూ రైలు తడ నుంచి బయలు దేరింది. రైలు రాకను యువకుడు వినిపించుకోలేదు. డ్రైవర్ గుర్తించి బ్రేక్ వేసినా ఫలితం లేకపోయింది. రైలు ఢీకొనడంతో అతడు రైలుకు, పట్టాలకు మధ్యలో చిక్కుకుపోయాడు. కుడికాలు పూర్తిగా తెగిపోయింది. తలకు బలమైన గాయమైంది. రైలు ఆగడంతోనే చుట్టుపక్కల వాళ్లు అతి కష్టంమీద అతడిని బయటకు లాగారు. 108లో సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో చెన్నైకు తరలించారు.

15 రోజుల్లో వివాహం

క్షతగాత్రుడు శరవణన్ స్థానికంగా ఉండే ఓ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. తడ కొత్తకుప్పానికి చెందిన యువతితో పెళ్లి నిశ్చయమైంది. మరో 15 రోజుల్లో వివాహం జరగాల్సి ఉంది. ఈ లోపు ఈ ప్రమాదం జరగడంతో రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది.

పది మంది బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

నెల్లూరు (క్రైం) : నెల్లూరులో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న పదిమందిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఏసీ నగర్‌లోని ఎంఎస్ఎం స్కూల్ సమీపంలోని ఓ ఇంటిలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందన్న సమాచారంతో ఆరో నగర ఎస్ఐ భాస్కరయ్య ఆ ఇంటిపై దాడి చేశారు. అక్కడ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఆత్మకూరు ప్రసాద్, వీ శంకర్, పీ చంద్రశేఖర్ రెడ్డి, నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.8,600 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, మూలాపేట కొండదిబ్బలోని ఓ ఇంటిపై ఒకటో నగర ఎస్ఐ కరిముల్లా దాడి చేశారు. అక్కడి బెట్టింగ్ నిర్వహిస్తున్న సీహెచ్ బాలకృష్ణ అలియాస్ చందు, ఎన్ వెంకట నాగ ప్రతిరూప్ అలియాస్ ప్రతాప్, మానికల సునీల్, తాటిపర్తి సునీల్‌కుమార్, అన్నంగి ప్రసాద్, గుడుగండ్ల యల్లా వెంకట సుబ్రహ్మణ్యంను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.12,100 నగదు, ఆరు సెల్‌ఫోన్లు, ఒక టీవీ స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు కేసుల్లో నిందితులపై ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

చేజర్లలో అనుమానితుల విచారణ

చేజర్ల: పోలీసులు కొందరు క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం. చేజర్లలో జరిగిన ఒక చోరీ కేసుపై విచారిస్తున్న సమయంలో బెట్టింగ్‌రాయుళ్ల విషయం వెలుగుచూసింది. మండల కేంద్రం చేజర్లతో పాటు మడపల్లిలో కొందరు క్రికెట్ బెట్టింగు నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఎస్ఐ బాచిరెడ్డి రహస్య విచారణ చేపట్టారు. కొందరు యువకులను అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిసింది. దీంతో బెట్టింగ్ రాయుళ్లలో కలవరం మొదలైంది. పోలీసులు పక్కాగా విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఇసుక ధరపై తనిఖీలు ముమ్మరం


మనుబోలులో తనిఖీలు చేస్తున్న మైనింగ్ అధికారుల టాస్క్‌ఫోర్స్ బృందం

మనుబోలు : సీఎం ఆదేశాల మేరకు మైనింగ్ చీఫ్ సెక్రటరీ సూచనలతో జిల్లాలో ఇసుక ధరపై తనిఖీలు ముమ్మరం చేశామని మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పీ రాజశేఖర్ అన్నారు. గురువారం మనుబోలులో ఇళ్లు, దుకాణాలు నిర్మించుకునేందుకు నిల్వ చేసుకున్న ఇసుక కుప్పలను మైనింగ్ అధికారుల టాస్క్‌ఫోర్స్ బృందం పరిశీలించింది. నిర్మాణాల యజమానులను ఇసుక ధరపై ప్రశ్నించింది. ఇసుక ఎక్కడి నుంచి తెస్తున్నారు, ఎంత ధర చెల్లిస్తున్నారు, ఇబ్బందులు ఏమైనా ఉనానయా అని ఆరా తీశారు. నెల్లూరు పెన్నా నది నుంచి తీసుకువచ్చే ట్రాక్టర్ ఇసుక ఓ వ్యక్తి రూ. 2000, మరో వ్యక్తి రూ.2,200లు తీసుకుంటున్నారని నిర్మాణాల యజమానులు ఆ బృందానికి వివరించారు. దీనిపై ఏడీ రాజశేఖర్ మాట్లాడుతూ వారం రోజులుగా జిల్లాలోని ప్రతి మండలంలో ఇసుక ధర తెలుసుకునేందుకు పర్యటిస్తున్నామన్నారు. వందమంది నుంచి సమాచారం సేకరించడమే గాక వారితో మాట్లాడే దృశ్యాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. నివేదికల అనంతరం ఇసుక ధరపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ బృందం బాలరాజు, మోహన్‌రావు, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

పిడుగుపడి మహిళ మృతి

విడవలూరు: పిడుగుపడి మహిళ మృతి చెందింది. ఈ సంఘటన మండలంలోని పొన్నపూడి కొత్తూరులో గురువారం వేకువజామున జరిగింది. అల్పపీడనం కారణంగా మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ సమయంలో పొన్నపూడి కొత్తూరుకి చెందిన కొడూరు ఆదిలక్ష్మి (51) ఇంటి నుంచి బయటకు రావటంతో ఆమెపై పిడుగుపడి మృతి చెందింది. తహసీల్దారు బాలమురళీ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించారు.

విద్యుదాఘాతంతో కార్మికురాలి మృతి

చిట్టేడు(కోట): మండలంలోని చిట్టేడులోని జీవీఆర్ రొయ్యల పరిశ్రమలో గురువారం విద్యుదాఘాతానికి గురై కార్మికురాలు బద్దెపూడి సునీత(16) మృతి చెందింది. స్థానికుల కథనం మేరకు.. వాకాడు మండలం దుగరాజపట్నం దళితవాడకు చెందిన బద్దెపూడి సునీత జీవీఆర్ రొయ్యల పరిశ్రమలో రొయ్యలు వలిచే పనిచేస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం పనులకు హాజరైన సునీత ప్రాసింగ్ యూనిట్‌లో రొయ్యల తలకాయలు వలుస్తుంది. ఈమెతో పాటు అదే యూనిట్‌లో 500 మంది మహిళా కార్మికులు పని చేస్తున్నారు. సునీత వలిచిన రొయ్యల తలకాయలను కన్వేయర్‌లో పోస్తుండగా ఆమె చేతులు గోడకు ఉన్న విద్యుత్ స్విచ్‌లకు తగిలాయి. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడే స్పృహతప్పి పడిపోయింది. ఈ విషయాన్ని సహచర కార్మికులు యాజమాన్యానికి తెలియజేయడంతో ఆమెను చికిత్స నిమిత్తం కోటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషంగా ఉండటంతో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్ష చేసే లోపే సునీత మృతి చెందింది. అనంతరం కార్మికులు సునీత మృతదేహాన్ని పరిశ్రమకు తీసుకువచ్చి యాజమాన్యం ఎదుట నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రాస్థులు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. పరిశ్రమ ఎండీ చల్లారావు, జీఎంలు బుజ్జయ్యనాయుడు, కృష్ణన్ కార్మికులు, గ్రామస్థులతో చర్చించారు. మృతురాలి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. అంతేకాకుండా ఆ కుటుంబంలో ఒకరికి తమ పరిశ్రమలో ఉద్యోగం కల్పిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. కాటా విషయం తెలుసుకున్న వాకాడు సత్యనారాయణ, కోట ఇన్‌చార్జి ఎస్ఐ వేణుగోపాల్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దుగరాజపట్నంకు చెందిన చెంచురామయ్య, నాగమ్మలకు ఏకైక కుమార్తె అయిన సునీత జీవనోపాధి కోసం వచ్చి మృత్యువాత పడటంతో మహిళా కార్మికులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.


సునీత మృతదేహం


ఎండీ చల్లారావుతో మాట్లాడుతున్న దుగరాజపట్నం గ్రామస్థులు, కార్మికులు

విద్యుదాఘాతంలో యువకుడు..

ముత్తుకూరు: ముత్తుకూరు మండలం నారికేళపల్లిలో విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన గురువారం జరిగింది. నారికేళపల్లికి చెందిన పసుపులేటి సురేష్(27) తన రొయ్యల చెరువులో విద్యుత్ మోటారు మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. సమాచారం అందుకున్న ముత్తుకూరు ఎస్ఐ సాంబశివరావు ఘటనా స్థలానికి చేరుకొని సురేష్ మృతదేహాన్ని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబానికి చంద్రన్న బీమా కింద వెలుగు అధికారులు తక్షణ ఆర్థిక సాయంగా ఐదు వేలు అందజేశారు.

జనారణ్యంలోకి నెమలి



ఉదయగిరి రూరల్: అటవీ ప్రాంతం నుంచి ఓ నెమలి జనారణ్యం లోకి వచ్చింది. మండలంలోని దుర్గంపల్లి గ్రామంలోకి గురువారం నెమలి గ్రామ వీధుల్లో తిరిగింది. చెట్ల కొమ్మలపై కూర్చొంది. ప్రజలంతా దానిని చూసేందుకు ఎగబడ్డారు. దానిని చూసి ఆనందించారు. పర్యాటకులు సైతం దానిని చూసి తమ సంతోషం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతానికి గ్రామం దగ్గరగా ఉండడం, నీటి ఎద్దడి లేకపోవడంతో నెమలి వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. కుక్కల బారినపడి ఎక్కడ మృత్యువాతపడుతుందోనని గ్రామస్థులు కొంతసేపు తరువాత నెమలిని అటవీ ప్రాంతంలోకి తరిమివేశారు.



ప్లాట్లు కొనబడును

కొత్తూరు వద్దగల వసుధ, విజయలక్ష్మి, పోలీస్ కాలనీ మరియు ఇస్కాన్ సిటి కావేరి, కొండాయపాళెం ప్రాంతంలోని కనుపర్తిపాడు వసుధ, విజయలక్ష్మి, ఆర్.కె., పడారుపల్లిలోని అన్ని లేఅవుట్ లోని ప్లాట్లు కొనబడును. **సంప్ర: 9989063239.**

AJR - 399547

ఇల్లు అమ్మబడును

నెల్లూరుకి దగ్గరలో గోలగముడి గ్రామం నందు శ్రీ వేంకయ్యస్వామి గుడికి దగ్గరలో 30 అ.ల స్థలంలో 15 అం.ల కట్టుబడి కల్గిన ఇల్లు అమ్మబడును. **సం.ప్ర.: 9000911591.**

AJR-399753

PLOT FOR SALE

ఆత్మకూరు బస్టాండ్ నుండి 10 కి.మీ.లో కొడవలూరు మం. లో హైస్కూల్, ఇళ్ళ ప్రక్కనే ఇళ్ళు నిర్మించుటకు అన్ని సౌకర్యాలతో ప్లాట్ కే. 2,50వేలు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో Bangkok Trip Free. **సం.ప్ర.:88868 88843.**

AJR-399548

PLOT FOR SALE

90వేలకే ప్లాట్. ఇంటర్నేషనల్ స్టేడియం, నగరవనం, ఇండస్ట్రీయల్ పార్క్ అతి దగ్గరగా ప్లాట్స్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ EMI సౌకర్యం, ఈ నెల ఆఖరు వరకు మాత్రమే. **సం.ప్ర.:95539 52508.**

AJR-399807

ప్లాట్లు అమ్మబడును

అం. 30,000/-లకే విక్రమ సింహపురి యూనివర్సిటీ కాకుటూరు, **NH5** కి దగ్గరలో ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ ఫ్రీ. **సం.ప్ర.: 77992 01651.**

AJR -386446

PLOT FOR SALE

25% డిస్కౌంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ డాక్టర్స్, ఆఫీసర్స్‌కు మాత్రమే. NH5 మెయిన్ రోడ్డుకు ఫాంహౌస్‌లకు, స్కూల్స్, ఇళ్ళకు అనువైన ప్లాట్స్ NUDA స్పాట్ రి. తో కలవు. **సం.ప్ర.:83095 88817.**

AJR-399545

కార్తీక పౌర్ణమి యాత్ర

ప్రయాణం తే:31-10-17ది. దర్శించు క్షేత్రములు: నైమిశారణ్యం, అయోధ్య, అలహాబాద్, త్రివేణిసంగం, ఆనందభవన్, యాదదేశ్వరి, కాశి. కాశి నందు 9రాత్రులు నిద్ర చేయుటకు సౌకర్యం కలదు. **సం.ప్ర.: S.T.ట్రావెల్స్ సెల్ : 9885853240.**

AJR-399755

ద్వారకా యాత్ర

ప్రయాణం తే:2-10-17ది. దర్శించు క్షేత్రములు: స్వామనాధ్(జ్యోతిర్లింగం), పోరుబందర్, మూల్‌ద్వారక, భేటిద్వారక, నాగేశ్వర్, ఉజ్జయని, ఓంకారేశ్వర్, మహంకాళి. 10రోజులు టూర్ అన్ని వసతులతో కలిపి టి.1కి. రూ.10,999/-. **సం.ప్ర.: S.T.ట్రావెల్స్ సెల్ : 9885853240.**

AJR-399756

కావేరినది పుష్కరాల యాత్ర

రామేశ్వరం యాత్ర 14-9-2017 5రో. 12 క్షేత్రములు రూ.6,300/-. కొద్ది సీట్లు మాత్రమే కలవు. షిరిడి యాత్ర-8రో. **సం.ప్ర.: శ్రీ సరస్వతి ట్రావెల్స్ సెల్ : 9949147238, 9949797907.**

AJR-277350

శ్రీ చెంగాళమ్మతల్లి జ్యోతిష్యాలయం

ప్రేమ, పెళ్ళి, చదువు, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, ఆరోగ్యం, రాజకీయ సమస్యలు లక్ష్మి శాంతి, గృహశాంతి, నరఘోష వాస్తు దోషం ఎటువంటి సమస్యలకైనా ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. కొండాయపాళెం గేటు. **సం.ప్ర : S లక్ష్మణారాజు 98494 75006.**

AJR - 277349

క్యాండిల్స్

శ్రీనివాస క్యాండిల్స్ వారి అచ్చులు, మైనం లభించును. రోజుకు 700/- వరకు సంపాదించుకొనె అవకాశము కలదు. కోవూరు. **సెల్: 79971 35959.**

AJR-386447

SPOT ADMISSIONS

University Campus regular courses. B.Tech (Mining & Cement Technology), D-Pharmacy, LLB, Bed, Med, Bped, Mped, M.A. Edu., M.Phil, Phd, Agricultural in Diploma, BSC, MSC. Contact Maruthi Academy, Cell : TPT- 90320 30146/147, NLR- 90320 30145/147.

AJT - 393259

బంగారు కొనబడును

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ. 2,900/- వివరాలకు సంప్రదించండి : 97003 12403.

AJT - 5200

JOB OPPORTUNITY

1.Relation Ship Manager No:1. Qlfy:Any Degree with english Fluency, attractive salary & Incentives. 2.Part time English Faculty No:2. Qlfy: Any Degree with Fluency & grammar knowledge. **Cont : 0861-2356777, 9347777756.**

AJR- Kishore Kumar-1

SPOKEN ENGLISH SIMPLIFIED

Medha Language Theatre starts a new batch on 28th Aug timing : 9 to 11 A.M & 6:30 to 8:30 P.M. Free Demo Classes are available. limited 30 seats LEARN AND LEAD THE WORLD. **Cont : 0861-2356777, 9347777756.**

AJR-Kishore Kumar

WORK FROM HOME

Daily 2-3 hours Earn extra income be your own boss. **Cont : 9440069234, 7981575779.**

AJR- 399806

SHRI RAM GROUP

శ్రీరామ్ గ్రూప్‌లో పనిచేయుటకు మండలాల వారిగా BDE /SO లు కావలెను. Age - 25 above, Qu : డిగ్రీ exp: in any Marcketing. **Cont : 99890 59717.**

AJR-386143

కావలెను

నెల్లూరులో ఆఫీసు నందు పని చేయుటకు స్త్రీ / పు. కావలెను. ఎటువంటి చదువు, అనుభవం, వయస్సు అవసరం లేదు. జీతం:10,000/-. **సంప్ర:9502316019, 9502276048.**

AJR -6861

BUSINESS OFFER

★ గ్లోబల్ కంపెనీలో పనిచేయుటకు మీ ఏరియాలో ఉంటు వారం వారం పుల్ టైం, ఆఫ్ టైం చేసి అధిక ఆదాయం సంపాదించే సువర్ణావకాశం అందరూ అర్హులు సం.ప్ర: 9705847111, 9705843111

AJM -393667

శ్రీ సమ్మక్క సారక్క జ్యోతిష్యాలయం

☞ **జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు,** కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర. రాజు కోయదొర, సిరిమల్టీ ప్లెక్స్ ప్రక్కన, నెల్లూరు. **సెల్ : 99599 23006**

AJB-0008

TOLET

డైకస్‌రోడ్డు కావేరినగర్, 4వ వీధి సాయిబాబా గుడి పక్కన డబుల్ బెడ్‌రూమ్-1, సింగిల్ బెడ్‌రూమ్-2 ఇల్లులు బాడుగకు ఇవ్వబడును. **సం.ప్ర.:97002 02880.**

AJR-399757

JOB OPPORTUNITY

Gov కాంట్రాక్ట్, MNC రిసప్షనిస్ట్, అకౌంటెంట్, మేనేజర్లు, (సెక్యూరిటీ) జీతం : 30,000/-. TOSHIBA కంపెనీలో జాబ్ కలవు. అర్హత ITI, డిప్లమా, డిగ్రీ, B.Tech, PG . **Cont : 8686705684, 8500816844.**

AJR-399572

GST సువిధ కేంద్రాలు

భారత ప్రభుత్వంచే నిర్వహించిన GST కేంద్రాలు, మండలాల వారిగా ఏర్పాటు చేయుటకు బిజినెస్ ప్రొవైడర్‌లు కావలెను. GST SAP నేర్పి Placement కలదు . **Cont : 8500813844**

AJR- 399573

విహారయాత్రలు

దసరా సందర్భంగా షిర్డి 5 జ్యోతిర్లింగాలు, 3 శక్తి పీఠాలు, పండరీపురం, భద్రాచలం, కాళేశ్వరం, వరంగల్ తేది.20-09-17. 9రోజులు టిక్కెట్ 1కి 9999/-. **సం.ప్ర : కె.వాసు నెల్లూరు సెల్: 9491340504.**

AJR -399568

WATER PROOFING

వాటర్‌ప్రూఫింగ్ స్లాబ్, రూఫ్, గోడలు లీకేజీ సమస్యలకు క్రింద నంబర్లకు సంప్రదించగలరు. సెల్: **9880251117, 94923 25277.**

AJR-399563

అకౌంటెంట్స్ కావలెను

■ **"GST ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ కొరకు"** ఆకౌంటెంట్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ కావలెను. మరియు వ్యాపారసంస్థలకు & అన్ని రకాల వ్యాపారస్థులకు ఇవ్వబడును. సెల్: **82976 40099, 70975 25709**

AJO-395456

అమలోద్భవి క్రైస్తవ పెళ్ళిపందిరి

క్రైస్తవ అబ్బాయిలకు - అమ్మాయిలకు మరియు కన్వర్టు వారికి పెండ్లి సంబంధములు కుదుర్చుట మా ప్రత్యేకత. ఆర్. విజయకుమార్, సంప్ర : 099089 76245, 094411 26982.

AJT - 393303

మూలికా వైద్యం

☞ అంగస్థంబన లేకపోవడం, సెక్సులో ఎక్కువ సేపు చేయలేకపోవడం, అంగం లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు అద్భుతమైన వనమూలికా ఔషదం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును. **సెల్: 84650 56299**

AJB-398702

విద్యార్థి సంఘాల దాడులు అరికట్టాలి

● కలెక్టరేట్ ఎదుట ప్రైవేట్ విద్యా సంస్థల ఐక్యవేదిక ధర్నా



మాట్లాడుతున్న మనోహర్ రెడ్డి

నెల్లూరు (కలెక్టరేట్) : ప్రైవేటు పాఠశాలలపై విద్యార్థి సంఘాల అసాంఘిక, అనైతిక దాడులు అరికట్టాలని ప్రైవేటు విద్యా సంస్థల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం నెల్లూరులో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అపస్మా జిల్లా అధ్యక్షుడు బీ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కర్నూలులోని ఓ ప్రైవేటు పాఠశాల హాస్టల్‌లో ప్రీతిబాయి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందన్నారు. ఆమె మృతదేహాన్ని సందర్శించడానికి ఆ జిల్లా అపస్మా అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, పుల్లయ్య అక్కడి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాల నాయకులు భౌతిక దాడికి పాల్పడ్డారని చెప్పారు. శ్రీనివాసరెడ్డిపై హత్యాయత్నం కూడా చేశారన్నారు. ఈ దాడిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలపై దాడిగా భావిస్తున్నామని, కారకులను శిక్షించాలని కోరారు. ఇటీవల కాలంలో వివిధ విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల ముసుగులో అసాంఘిక శక్తులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఇబ్బంది కలిగిస్తూ, పాఠశాలల ఆస్తులను ధ్వంసం చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే బలవంతపు వసూళ్లకు పాల్పడుతూ ప్రతిఘటించిన వారిపై దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కర్నూలు ఘటన మరెక్కడా జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా అనంతరం ఇన్‌చార్జి జేసీ వెంకట సుబ్బారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ధర్నాలో అపస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి వై వెంకట రమణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వాకాటి విజయ్ కుమార్‌రెడ్డి, కృష్ణచైతన్య విద్యా సంస్థల అధినేత చంద్రశేఖర్‌రెడ్డి, గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ సుధాకర్ రెడ్డి, గోమతి స్కూల్ అధినేత అరుణ, వశిష్ట స్కూల్ అధినేత రాధిక, నాయకులు శ్రీధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

టి.పి.గూడూరు బ్రాంచ్, SPSR నెల్లూరుజిల్లా

ఫోన్: 0861-2371122, 9908523554.


బంగారు నగల వేలం ప్రకటన

దిగువ తెలియపరచిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టుపెట్టి ఋణములు పొందియున్నారు. గతంలో సదరు నగలు విడిపించుకొమ్మని లిఖిత పూర్వకంగా తెలియజేయడమైనది. కాని వారి నుండి ఎటువంటి స్పందన లేని కారణంగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా సదరు బంగారు నగలను **తేది: 30-08-2017 బుధవారం మా బ్యాంకు టి.పి.గూడూరు శాఖ ఆవరణములో మధ్యాహ్నం 3 గంటలకు** బహిరంగంగా వేలము వేయబడును. **వేలంపాట పాడదలచిన వారు రూ.10000/- ధరావత్తు సొమ్ము చెల్లించి మధ్యాహ్నం 12.00 గం.లోపు** పేర్లు నమోదు చేసుకోవలెను. పై వేలము జరుపు విషయములో ఏమైన మార్పులు జరుపుటకు గాని వేలము నిలుపుటకు గాని బ్యాంకు వారికి పూర్తిగా అధికారము కలదు.

షరతులు : 1. ఇది వరకు నోటీసు చేరని వారు ఇదే ఆఖరు నోటీసుగా భావించవలెను. 2. ఈ ప్రకటన ఖర్చు అప్పుదారులే భరించవలెను. 3. వేలము పొందిన వారు మిగిలిన సొమ్ము వెంటనే చెల్లించి నగలు స్వాధీనము చేసుకోవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. 4.ఎటువంటి కారణము తెలుపకనే వేలము వాయిదా వేయుటకు గానీ, పూర్తి/ పాక్షికంగా రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 5. వేలంలో పాల్గొనదలచినవారు **ఆధార్‌కార్డు, పాన్‌కార్డు** తప్పనిసరిగా తీసుకొని రావలెను. 6. బంగారు నగలు వేలం వాయిదా పడినచో తదుపరి ఎటువంటి సమాచారం లేకుండా బ్యాంకు వారు వేలం వేయబడును. 7. మీరు రాసి ఇచ్చిన ప్రామిసరీ నోటు ప్రకారము బంగారు నగలను వేలం వేయగా ఇంకనూ ఏదైనా మొత్తము తగ్గిన యెడల చట్టబద్ధంగా మీరే బాధ్యులు అవుతారని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వ. నెం.	అకౌంట్ నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం గ్రాములలో
1.	34106210542	సన్నారెడ్డి రమేష్ తండ్రి వెంకురెడ్డి, వరిగొండ, టి.పి.గూడూరు(మం)	57.00
2.	34167056291	నక్కా ప్రశాంతి భర్త మనోహర్, కొవెరపాళెం, టి.పి.గూడూరు(మం)	60.00

సం/- బ్రాంచిమేనేజర్, టి.పి.గూడూరు బ్రాంచ్



‘చవితి’కి వచ్చిన గణపయ్య పరేషాన్!

మూషికా.. ఇక చాలు...
పోదాం.. పదా!

“మూషికా.. ఓయ్... మూషికా... ఎక్కడ చచ్చావురా... చవితి గడియలొచ్చేస్తున్నాయ్... రా... భూ లోక సంచారానికి పోదాం.” ఎలుకను అరుస్తూ తెగ ఆయాసపడిపోతున్నాడా బొజ్జ గణపయ్య

“కాసేపైనా కలుగులో హాయిగా పడుకుందామంటే ఒప్పుకోడుగద ఈయన. భూలోకమంటా... భూలోకం... ప్రతి పండక్కీ అత్తారింటికిపోయే కొత్త అల్లుడిలా ప్రతి వినాయక చవితికీ ఏగేసుకుపోవాల్నా!?” గొను క్కుంటూ కలుగులోనుంచి తల బయటపెట్టి “వస్తున్న సామి... వచ్చేస్తున్నా..” వినయంగా చెప్పాడా ఎలుకయ్యా

“ఏం నాయనా.. ఎక్కడికి బయలుదేరుతున్నావ్! ముఖానికి, తొండానికి పౌడర్ అద్దు కొంటూ... అంగ వస్త్రాన్ని సరి చేసుకొంటూ.. కిరీటాన్ని నెత్తి నపెట్టుకొని అద్దంలో ఆడపిల్లలా చూసుకుంటున్న ఆ వినాయకుడ్ని ప్రశ్నించింది పార్వతమ్మ.

“ఏందమ్మా... మర్చిపోయావా... వినాయక చవితి గదా. భూలోకానికి పోయి నా భక్తులుపెట్టే కుడుములు, ఉండ్రాళ్లు ఆరగించి, వారిని ఆశీ ర్వదించి వచ్చేస్తా...” బదులిచ్చాడు వినాయకుడు.

“వద్దు నాయనా... భూలోకానికి పోబాక... అక్కడ పరిస్థితు లేమీ బాగోలేవు. భారత్‌లో నోట్ల రద్దుచేసి పేదోళ్లని కలవ రపెట్టేశారు... ఇప్పుడు జీఎస్టీ అని.. వస్తువుల ధర లన్నీ అందకుండా చేసేస్తుండారు... ఆంధ్రదేశంలో రాజకీయనాయ కులు తిట్టుకునే తిట్లు కైలాశం దాకా వినబడుతున్నా య్ చిట్టి తండ్రీ.” ఆందోళనగా హితవు పలికింది పార్వతమ్మ,

“సర్లేమ్మా.. ఎక్కడికి పోవాల్నో నాకు తెలీదా... నెల్లూరోళ్లు చానా మంచోళ్లట. ఏందబయా అంటూ ఆప్యాయంగా సొంత బిడ్డను పిలిచి నట్లు నన్ను చూస్తారు... ఆ జిల్లాకి పోతాల్నే” అంటూ మూషికం మీద ఎక్కి నెల్లూరుజిల్లా వైపు దూసుకుపోయాడు వినాయకుడు.

“సామీ ముందు ఎక్కడికిపోదాం..” గణనాథుడి బరువును మోయలేక ఆపసోపాలుపడుతూ ప్రశ్నించాడు ఎలుకయ్యా.

“అదిగదిగో అక్కడ కనబడుతోందే ఉదయగిరి దుర్గం దాని పైన దిగదాం.. అక్కడ నుంచి ఒక్కో ప్రాంతానికి వెళాదాం.” ఆదేశించాడు.

ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతాలమీదుగా పయనిస్తున్న వినా యకుడు ఆశ్చర్యంగా కళ్లు పెద్దవయ్యాయి. “మూషికా.. ఏందీరా.. ఉదయగిరి ప్రాంతం ఇట్టా ఎండిపోయి ఉందే. అదిగదిగో అక్కడ ఆత్మకూరు పరిస్థితి కూడా అట్టాగే ఉందే? పిళ్లారిచవితికి పిళ్లారంతా పైరు ఉండాలి కదా... పైరు మాటేమోగాని పచ్చగడ్డి కూడా మొలవలేదు ఈ ఊర్లో.” ఆశ్చర్యపోయాడు వినాయకుడు.

“కరువుసామి కరువు... వానల్లేక ఇలా ఎండిపోయాయి ఈ ప్రాంతాలు. చెరువు లన్నీ నీళ్లలేక పగుళ్లబారిపోయాయి. బావుల్లో నీరు అడుగంటిపోయాయి.. గొంతు తడుపుకునేందుకు నీళ్లు కూడా దొరక్క అల్లాడుతున్నారా జనాలు. ఇంకా వాళ్లు మీకు కుడుములు ఏం పెడ్తారుగానీ.. పదండి వేరే ఊరెళదాం’.

“సరేలే.. కావలి వైపు పోదాం.” బయలుదేరతీశాడు వినాయకుడు.

“ఏందిరో అక్కడ వరాహాలు అన్ని ఉన్నాయ్..” ప్రశ్నించాడు గణనాథుడు

“ఆ పక్కన ఎవరో అనుకుంటుంటే ఇప్పుడే విన్నా. ఇవి రాకాసి పందులట. మొన్నామధ్య ప్రాణం పోయేలా ఓ ముదుసలిని కొరికేశాయట.”

“ముసికా వద్దు వద్దు.. వాటిని చూస్తుంటే అడుగేయాలంటేనే భయంగా ఉంది. పదా నెల్లూరెళుదాం.”

నెల్లూరు సమీపిస్తోంది... క్రికెట్ కోలాహలం దద్దరిల్లుతోంది... ఎస్.. సిక్స్.. ప్రేక్ష కులహోరు... ఫోర్... తప్పట్లజోరు... ఎస్ ఇండియా గెలుస్తోంది బెట్... పోరా... శ్రీలంక విన్... ఎంత బెట్... అలలు అలలుగా ఆ హోరు... ఆ బెట్టింగ్ జోరు.. ఇదంతా విన్న వినాయకుడు మూషికా... నెల్లూరులో క్రికెట్ మ్యాచ్ జరగతా ఉన్న ట్లుంది.. ఏసీ స్టేడియంలో గామాలా... పద పదా అటువైపు... మనమూ చూద్దాం... తొందరపెట్టాడు వినాయకుడు.

“ఓ సామి నువ్వింత వెర్రోడిలా అయిపోయావేంది.? ఈ మధ్య ఆంధ్రజ్యోతి పేప ర్, ఏబీఎన్ చానల్ చూళ్లేదా!? నెల్లూరు క్రికెట్ బెట్టింగ్ జోరుమీద ఉందని.. ఎస్పీగా వచ్చిన రామకృష్ణ సారూ పసిగట్టేశాడంటా... బెట్టింగ్ రాయళ్లని బూటుకాలుకింద వేసి నలిపేస్తుండాడంటా!. అదిగో ఆ ఎస్పీ ఆఫీసు కాడ చూడండి ఎంత గుంపు ఉండాదో... బెట్టింగ్ రాయుళ్లతో సంబంధం ఉండే ఎమ్మెల్యేలనూ వదలడం లేదంటా ఆ ఎస్పీ... అందరూ శభాష్ అంటూ మెచ్చుకొంటా ఉండారు.” అసలు విషయం వివరించాడు మూషికుడు.

“సరేలే సంబరం... ఇట్టా క్రికెట్ బెట్టింగ్ జోరుతో ఉండేవాళ్లు మనల్ని ఏం పట్టించుకుంటారు... మనకిక్కడ ఇన్ని గుగ్గిళ్లు కూడా దొరికేటట్టులేదు. కడుపు నకనకలాడుతోంది... పద గూడూరుకన్నాపోదాం.” నీరసంగా ఆదేశించాడు వినాయకుడు.

“సామి.. పోద్దుననగా బయలుదేరాం... కాఫీ చుక్క కూడా పొట్టలో పడ లేదు.. నా కడుపులో పేగులు అరస్తాఉండాయి. ఇక నిన్ను మోసే ఓపిక లేదయ్యా..” ఆ ఎలుక నీరసపడిపోయింది.

“సరే పదా. నెల్లూరు పక్కన పెన్నా ఉందట. ఆ నది నీళ్లు చాలా రుచిగా ఉంటాయని ఎవరో చెబుతుంటే విన్నా ఆడపోయి దాహం తీర్చుకుందాం. తీరా నదిలో చుక్క నీరు లేకపోయేసరికి ఇద్దరూ బిక్కముఖం వేశారు. వెనుతిరిగి కాలు ఈడ్చుకొంటూ రంగనాయకుని గుడివద్ద గోలీసోడ అమ్మేవాడిని బతిమాలి రెండు సోడాలు గొంతులో పోసుకొని గూడూరు వైపు పయనమయ్యారు.

గూడూరంటే ఒకప్పుడు మైకా గనులతో కళకళలాడేది.. ఇప్పుడు వట్టిపోయిన గేదెలా ఎలా ఉందో... పెదవి విరిచాడు వినాయకుడు. ఇక్కడా మనల్ని ఎవరూ పట్టించుకోరుగాని పద... ఆ నాయుడుపేటకో.. సూళ్లూరుపేటకో పోదాం.. బయలు దేరారు వినాయకుడు.. మూషికుడు...

“ఏంది మూషికా నీరు లేక స్వర్ణముఖి ఎండిపోయి ఉంది. ఇక్కడా కరువు ఉన్నట్టుంది కుడుములు దొరకవుగాని పద సూళ్లూరుపేటకు పోదాం...” నీరసంగా కాళ్లు ఈడ్చుకొంటూ బయలుదేరారు.

అదిగదిగో సూళ్లూరుపేట వచ్చేసింది. అరే... ఇదేందిరా ఈ ఊరు ఇట్టా పెరిగిపోయిందే...?

మీకు పూర్తిగా భూజ్ఞానం పోయినట్టుఉండాది.. సూళ్లూరుపేట సమీపంలో శ్రీసిటీ సెజ్ పెట్టారు. విదేశాల నుంచి చాలామంది వచ్చారు. మాంబట్టు సెజ్‌లో చైనావాళ్లు ఓ పెద్ద బూట్ల కంపెనీ కూడా పెట్టేశారు... అదేదో సెల్‌ఫోన్ ఫ్యాక్టరీ అంటా... దాంట్లో వేలమంది పనిచేస్తున్నారు..వివరించాడు మూషికుడు. అదిగో.. అక్కడ నా విగ్రహాలు పెడుతున్నారంటూ సంబరపడ్డాడు వినాయకుడు.

సడేలే సంబరం... భక్తిగా మీకు ఉండ్రాలుపెట్టి నాకింత గుగ్గిళ్లు పెట్టే రోజులా ఇవి... ఎక్కడైనా భక్తితో ఉత్సవాలు చేస్తున్నారా.. విగ్రహాలు పెడుతున్నారు... తాగి తందనాలు ఆడుతున్నారు.. చివరికి ఆ విగ్రహాలు తీసుకెళ్లి బురదలోపడేసి పోతాఉండారు. దీంతో దీనంగా వినాయకుడు ముఖం పెట్టాడు.

సామీ.. పదండి.. పదండి అదిగో శ్రీహరికోట నుంచి పీఎస్‌ఎల్‌వీ-సీ39 రాకెట్ ఎగిరేందుకు సిద్ధంగా ఉంది దాన్ని పట్టుకొని కైలాశానికి పోదాం. అంటూ పరుగందుకున్నారు.. వినాయకుడు.. మూషికుడు.

- సూళ్లూరుపేట

మట్టి గణపతే ముద్దు!!



మట్టి వినాయక విగ్రహాల తయారీ నేర్పిస్తున్న ఉపాధ్యాయుడు పద్మారత్నం

ముత్తుకూరు: మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహా లను పూజించాలని విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించారు సుబ్బారె డ్డిపాళెం ప్రాథమికోన్నత పాఠశా లకు చెందిన ఉపాధ్యాయులు సోమా పద్మారత్నం. విద్యార్థులతో గురువారం మట్టి వినాయక విగ్ర హాలు ఆయన తయారు చేయిం చారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో కాలుష్యం అధికమవుతోందన్నారు. మట్టి విగ్రహాల వినియోగం గురించి విద్యార్థులకు వివరించడం కంటే వారి చేత విగ్రహాలు తయారు చేయించడం ఎక్కువ ఫలితా న్నిస్తుందని భావించానన్నారు.


కళాఖండాలతో చవితి శుభాకాంక్షలు



నెల్లూరు (సాంస్కృతికం) : నెల్లూరుకి చెందిన చిత్రకారుడు షేక్.అమీర్‌జాన్ వినాయక చవితి సందర్భంగా పెన్సిల్‌పై 222 వివిధ భంగిమల్లో వినాయక చిత్రాలను చిత్రించారు. 15 సెం.మీ పొడవు కలిగిన పెన్సిల్‌పై రకరకాల భంగిమల్లో ఉండే 222 చిత్రా లకు యాక్రిలిక్ రంగులు ఉపయోగించారు. ఈ చిత్రాలను గీసేం దుకు ఎటువంటి లెన్స్ వాడకుండా రెండు గంటల్లో చిత్రించారు. అలాగే బీవీనగర్‌కు చెందిన కార్పెంటర్ ఎం.శ్రీనివాసులు తన వృత్తినైపుణ్యంతో 108 వినాయకుల ఫొటోలు, 108 శివలింగాలు, 108 జైగణేశ్ ప్లాస్టిక్ స్టాండ్లు, గిన్నెలతో గోపురం, కుంకుమ భరి ణతో గోపురం బొమ్మలను కొలువుగా తీర్చిదిద్ది సృజనాత్మకతను చాటుకున్నారు.



● టెంకాయతో గణపతి విగ్రహాలు



ముత్తుకూరు మండలం ముసునూరువారి పాళెం హైస్కూల్‌లో తెలుగు పండితుడిగా పనిచే స్తున్న గంధవళ్ల ఉమాశంకర్ టెంకాయ లపై గణేషుడి ప్రతిమలను చెక్కారు. కాలుష్యరహిత గణపతుల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పిచేందుకు ఈ కళాఖండాలను రూపొందించానని తెలిపారు.

● సీసాలో మట్టి గణపతి



జిల్లా ట్రెజరీ కార్యాలయంలో పని చే స్తున్న సూక్ష్మ చిత్రకారుడు కాళహస్తి శేషగి రిరావు సీసాలో మట్టి గణపతిని అమ ర్చారు. సీసాలో 2సెంమీ ఎత్తు, 2సెం.మీ వెడల్పుతో మట్టి విగ్రహాన్ని అమర్చారు. ఇందుకు రెండు గంటలపాటు శ్రమిం చారు.





వేదాయపాళెంలో వినాయక విగ్రహాలను తరలిస్తున్న భక్తులు



సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో చాకోపీస్‌లతో చేసిన వినాయకుడు



గాంధీనగర్‌లో వినాయకస్వామి దేవాలయాన్ని అలంకరిస్తూ..



సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో చెరకు గడలతో సిద్ధం చేసిన వినాయకుడు

నేడే వినాయక చవితి

400 భారీ విగ్రహాల ప్రతిష్ఠ

ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో విగ్రహాల కొరత

భగ్గుమన్న పూజాద్రవ్యాల ధరలు

పండుగ ఖర్చు రూ. 25కోట్లపైనే

ఓ బొజ్జ గణపయ్య..
నీ బంటు మేమయ్య!

శ్లోకం : సర్వస్వాత్మా సర్వగః సర్వశక్తిః
సర్వవ్యాపీ సర్వకర్తా పరేశః
సర్వద్రష్టా సర్వసంహార కర్తా
దాతాపాతా విశ్వనేతా పితాపి

భావం : వినాయకుడు అనే పదానికి అణచువాడు అని అర్థం. అంటే విఘ్నాలను అణిచివేసే దైవం. ఉదారత, ఉజ్జ్వలన, విద్యా విజ్ఞానం, నేర్పు, విజ్ఞత, వివేకం, విచక్షణ, చతు రత, తదితర విశిష్ట లక్షణాలు కలిగిన దైవమే వినాయకుడు. ఆయనకు ఆకృతిని బట్టి కొన్ని పేర్లు, ఆధిపత్యాన్ని అనుసరించి కొన్ని పేర్లు ఉన్నా, గణాలకు నాయకుడు అయినందునే గణపతి అయ్యారు.

ఏ శుభకార్యం తలపెట్టినా గణపతిని పూ జించడం ఆనవాయితీ. భాద్రపద శుద్ధ చవితి రోజు ఆయన జన్మదినం కావడంతో ఏడాదికి ఒకసారి జన్మదిన వేడుకలు జరుపుకుంటాం. ఈ వేడుకలను నవరాత్రులుగా కూడా నిర్వహి స్తారు. వినాయకచవితి వెనుక కులాలు, మతా లు మధ్య విభేదాలు కనుమరుగై ఐక్యతాభా వం, భక్తిభావం, చైతన్యం కలుగుతాయి. అం దుకే గణనాథుడికి దేశ వ్యాప్తంగా వేడుకలు జరుగుతాయి.

వినాయకుడి ప్రత్యేకతలు

- వినాయకుడు భక్తుల్ని త్వరగా అనుగ్ర హించి సుఖసంతోషాలు ప్రసాదిస్తాడు.
- వినాయకుడు సస్యకారకుడు, మట్టితో చేసిన గణపతిని పూజించిన అనంతరం ఆ విగ్రహాన్ని పొలాల్లో ఉంచితే అవి సస్యశ్యామ లమవుతాయని ప్రతీతి.



- గణనాథుడు సఫలతత్వశక్తికి అధిష్ఠాన దేవత. కనుకనే తొలిపూజలు ఆయనను చిత్త శుద్ధితో ఆరాధిస్తే తలపెట్టిన కార్యాలు ఫలవం తమై సకల సౌభాగ్యాలు పొందుతారు.
- గణనాథుడికి కొబ్బరి నూనెతో ఆరాధన శ్రేష్ఠం.
- వినాయకుడికి కుడుములు, ఉండ్రాళ్లు, లడ్డూలు, చెరకు గడలు, అరటిపండ్లు, నారికేళ ఫలాలు, మాదీ ఫలాలు, గారెలు, అప్పములు ఎంతో ఇష్టం.

● పూజకు ఏం కావాలి..?

వినాయక చవితి రోజున(శుక్రవారం) తెల్ల వారు జామున లేచి అభ్యంగన స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించాలి. గుమ్మాలకు మం గళ తోరణాలు అలంకరించాలి. పూజ కోసం మట్టి వినాయకుడిని సిద్ధం చేసుకోవాలి. పూజా ద్రవ్యాలు సిద్ధం చేసుకోవాలి. 21 పత్రిని సిద్ధం చేసుకోవాలి. ఇంటిలో ఈశాన్య ప్రదే శంలో తూర్పు ముఖంగా శుభ్రం చేసి పేడతో అలికి ముగ్గులు పెట్టాలి. వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి పీఠం కానీ మండపాన్ని కానీ పసుపు, కుంకుమలతో పూ జించాలి. మండపంలో అష్టదళ పీఠం వేసుకో వాలి. వెదురు కర్రలతో పాలవెల్లి తయారు చేసుకోవాలి. వెలగ, మారేడు, మొక్కజొన్న కంకులు, జామపండ్లు, అరటి, మామిడి, ఆకులు, పుష్పాలతో, పాలవెల్లిని అలంకరిం చాలి. దానిని మండపంపైన కట్టాలి. అష్టదళ పద్మంలో బియ్యం పోసి అందులో వినాయ కుడి ప్రతిమను ప్రతిష్ఠించి నేయి లేదా నూనె తో దీపం వెలిగించాలి. తర్వాత కలశపూజ చేయాలి. పసుపుతో చేసిన గణపతిని తమల పాకుపై ఉంచి బంగారు, వెండి ఇతర లోహ విగ్రహాలకు పూజలు చేసేవారు. మరొక మట్టి ప్రతిమను కానీ, పసుపు గణపతిని ఏర్పాటు చేసి పూజ చేయాలి. మట్టి విగ్రహం, పసుపు విగ్రహాలను పత్రితో కలిసి నిమజ్జనం చేయాలి.

పూజ ఎలాగంటే..

ద్యానమ్, అవాహనం, పంచామృతాభిషేకం, క్షీరసమర్పణ, దధి సమర్పణ, ఆజ్య సమర్పణ, శర్కర సమర్పణ, ఫలోదకములు సమర్పిం చాలి. అనంతరం వస్త్ర సమర్పణ, యజ్ఞోప వేతం, గంధం, ఆభరణం, సింధూరం, రకాక్షిం సమర్పణలు చేయాలి. చివరిగా ధూప దీప, ద క్షిణ, ఫలాలు సమర్పించాలి. అనంతరం వాయినం ఇచ్చి ఉద్వాసనం చేయాలి.

చతురా వృత్తి తర్పణం

సూర్యుడు నమస్కార ప్రియుడు
విష్ణువు అలంకార ప్రియుడు
గణపతి తర్పణ ప్రియుడు

అందువల్ల మహాగణపతికి ప్రియమైన చతురా వృత్తి తర్పణం చేయడం వల్ల ఆయు ష్షు, బుద్ధి, యశస్సు, కవిత్వం, ఐశ్వర్యం, బలం, భుక్తి, ముక్తి, యుక్తి చేకూరుతాయి.




ఉత్సవాలకు సర్వం సిద్ధం

జిల్లాలో గణేష్ ఉత్సవాలు ఏడాదికి ఏడాది భారీగా జరుగుతున్నాయి. ఉత్సవ కమిటీలు పోటాపోటీగా గణేష్ ఉత్సవాలకు సిద్ధం చేసు కున్నారు. చిన్న గణేష్ ఉత్సవ కమిటీ కనీసం లక్ష రూపాయలు ఖర్చు చేస్తుంటే భారీ గణ పతులను ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలు దాదాపు రూ.30 నుంచి 40లక్షల ఖర్చు చేస్తు న్నాయి. ఉత్సవ గణపతులు జిల్లా వ్యాప్తంగా 400కు పైగా ఏర్పాటు చేస్తుండగా, నగరంలో 150 విగ్రహాలకు పైగా ఏర్పాటు చేస్తున్నారు. జీఎస్టీ పెద్ద నోట్ల రద్దు... తదితర కార ణాలు కారణంగా జిల్లాలో ప్లాస్టర్ ఆఫ్ పారీ స్ విగ్రహాల తయారీ తగ్గింది. దీంతో ఉత్సవ



మూలాపేటలోని ఆలయం..



కమిటీలు విగ్రహాలకు భారీగానే ధరలు చెల్లించాల్సి వస్తోంది. ఈ ఏడాది గణేష్ ఉత్స వాలకు దాదాపుగా రూ.20 నుంచి రూ.25 కోట్లకు పైగా ఉత్సవ కమిటీలు ఖర్చు చేస్తు న్నాయి. అలాగే ప్రతి కుటుంబం సరాసరిగా చవితి పండుగకు రూ.వెయ్యి నుంచి రూ.1500 ఖర్చు చేస్తున్నాయి. గతం కంటే ఈ ఏడాది పోలీసు నిబంధనలు కఠినంగా ఉన్నాయి.

ఆలయాల్లో భారీ ఏర్పాట్లు

గణేష్ ఉత్సవాలు సందర్భంగా అన్ని ఆలయాలలో ఏర్పాట్లు చేశారు. కొన్ని గణ పతి ఆలయాల్లో నవరాత్రి వేడుకలు నిర్వహి స్తున్నారు.

భగ్గుమన్న ధరలు

జీఎస్టీ అమలులో రావడంతో నిత్యావ సర సరుకులు, కూరగాయలు, గణపతి పూజా ద్రవ్యాలు, కొబ్బరికాయలు, స్వీట్లు, పూలు, పండ్లు, ధరలు భగ్గుమన్నాయి. వీటి ధరలు గత ఏడాది కంటే ఈ ఏడాది 10 నుంచి 15 శాతం పెరిగాయి.

- నెల్లూరు (సాంస్కృతికం)



మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్న కమిషనర్ ఢిల్లీరావు

మట్టి గణపతులతో
పర్యావరణ పరిరక్షణ

● నగర పాలక కమిషనర్ ఢిల్లీరావు

నెల్లూరు (సాంస్కృతికం) : ప్రజలంతా మట్టి గణపతులను పూజించి, పర్యావరణా న్ని పరిరక్షించాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనరు ఢిల్లీరావు పిలుపునిచ్చారు. గురువారం రాత్రి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, సీఎంఆర్ షాపింగ్‌మాల్ చందనా బ్రదర్స్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల ప్రతిమల పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా పా ల్గొన్న ఆయన మాట్లాడుతూ గణేశ్ ఉత్స వాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు, కృత్రిమ రంగులు వాడిన ప్రతిమలు వాడడం వల్ల నీరు, భూమి కాలుష్యం అవుతాయని తెలిపారు. ఇందు వల్ల పర్యావరణంతోపాటు ప్రజలకు, జంతు వులకు ఎంతో ప్రమాదకరమని చెప్పారు. ఐదేళ్ల నుంచి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, సీఎంఆర్ చందనా బ్రదర్స్ సంస్థలు మట్టి ప్రతిమ లను అందచేయడం గొప్ప విషయమని ఆయన అభినందించారు. రాజీ యాడ్స్ అధినేత మోపూరు పెంచలయ్య మాట్లా డుతూ కాలుష్యకారక విగ్రహాలతో వి నాయక చవితిని జరుపుకోవడం వల్ల భూమి, నీరు కలుషితమవుతుందన్నారు. కార్యక్రమంలో కమిషనరు పాల్గొని మట్టి ప్రతిమలను పంపిణీ చేసినందుకు ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ హరికృష్ణ కృత జ్ఞతలు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సీఎంఆర్ చందనా బ్రదర్స్ కలిసి మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో సీఎంఆర్ షాపింగ్ మాల్, చందనా బ్రదర్స్ అధినేత మావూరు శ్రీనివా సరావు, ఎడిషన్ ఇన్‌చార్జి జీ రామకృష్ణ, బ్యూరో బీ గోవిందస్వామి, సీనియర్ సబ్ ఎడిటర్ చంద్రశేఖర్, ఏబీఎన్ బ్యూరో మహేష్, స్టాఫ్ రిపోర్టర్ అమరేంద్ర, ప్రకటన విభాగం మేనేజర్ రహీం, నగర పాలక సంస్థ హెల్త్ ఇన్‌స్పెక్టర్ శివనాగేశ్వర రావు, సీఎంఆర్ సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

స్వర్ణంతో హరిత గణపతి





నెల్లూరు (వెంకటేశ్వరపురం) : వినాయక చవితిని పురస్కరించుకుని సూక్ష్మ కళాకారుడు షేక్ ముసవ్వీర్ స్వర్ణంతో హరిత గణపతి రూపాన్ని తయారు చేశారు. 80 మిల్లీ గ్రాముల బంగారం ఉపయోగించి 0.7 సెం.మీ ఎత్తు, 0.7 సెం.మీ వెడల్పుతో సూక్ష్మ విఘ్నేశ్వరుడిని రూపొందించి జిల్లా ప్రజలకు చవితి శుభా కాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించి పర్యావరణ సమతు ల్యతను కాపాడాలని కోరారు.

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. 'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between ________
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. What is "Repo"?
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. What is "Reverse Repo" ?
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. When Economic Survey Vol.2 was released?
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. Insolvency and Bankruptcy Code (2016) aims at what?
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?
a) Soft Power: Incredible India 2.0;

BANK PO/ CLERKS EXAM SPECIAL

b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. 86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large borrowers?
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. When Asset Quality Review (AQR) exercise as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. In the abbreviation WALR, the letter W stands for what?
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

22. Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Deri vatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. Who are eligible to issue CPs (Commercial Papers)?
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be _________ .
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		7) b	12) a	17) a	22) d
		8) c	13) d	18) b	23) d
1) d	4) b	9) a	14) b	19) b	24) b
2) b	5) c	10) a	15) c	20) b	25) c
3) c	6) d	11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్‌ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఎ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ
2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010
3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854
4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర
5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా
6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958
7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్
8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు
9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956
10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961
11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు
12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో
13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం
14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు
15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్
16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923
17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973
18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు
19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ
20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా
21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు
22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు
23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అస్సోం
25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు
26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా
27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు
29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు
30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్
31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్తి
32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్
33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ
35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్
36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ
37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా
38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అస్సోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక
39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్
40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	20) డి	27) ఎ	34) సి
1) డి	7) ఎ	14) సి	21) బి	28) సి	35) సి
2) సి	8) బి	15) బి	22) ఎ	29) బి	36) డి
3) బి	9) ఎ	16) ఎ	23) డి	30) సి	37) డి
4) సి	10) బి	17) బి	24) సి	31) సి	38) సి
5) బి	11) ఎ	18) డి	25) సి	32) డి	39) ఎ
6) ఎ	12) సి	19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

ప్రైవేటు విద్యాసంస్థల బంద్

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెంలో గురువారం విద్యార్థి సంఘాల ముసుగులో పలువురు ప్రైవేటు విద్యాసంస్థలపై దాడులు చేస్తునందుకు నిరసనగా ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు విద్యాసంస్థలను మూసివేసి బంద్ నిర్వహించారు స్థానిక పుర వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. సమాజానికి దిశానిర్దేశం చేసే విద్యాసంస్థలపై దాడులు చేయడం తగదని హితవులు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల అసోసియేషన్ నాయకులు కృష్టారెడ్డి, శ్రీధర్, మున్నా, మల్లేశ్వరరెడ్డి, వసంత తదితరులు పాల్గొన్నారు.

సబ్ ట్రెజరీ రికార్డుల పరిశీలన



మాట్లాడుతున్న జిల్లా ఖజానా డిప్యూటీ డైరెక్టర్ ఉదయలక్ష్మి

కోవూరుతి: ఉప ఖజనా కార్యాలయంలో రికార్డుల్ని సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఖజనా డిప్యూటీ డైరెక్టర్ వి.ఉదయలక్ష్మి కోరారు. ఉపఖజనా కార్యాలయాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. జిల్లాలో 15 ఉపఖజనా కార్యాలయాల్లో ఐదు అద్దె భవనాల్లో ఉన్నాయన్నారు. ఉపఖజనా కార్యాలయాలకు భవనాల్ని నిర్మించేందుకు స్థల సేకరణ చేపట్టామన్నారు. జిల్లా ఖజనా కార్యాలయాన్ని పొదలకూరు రోడ్డులో టీబీ ఆసుపత్రి సముదాయంలో నిర్మించేందుకు 60 సెంట్లు భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆమె వెంట ఉపఖజనా అధికారి రోహిత్‌కుమార్ ఉన్నారు.

రాయితీ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక

కోవూరు: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాపు రుణాలకు సంబంధించిన ఇంటర్వ్యూల్ని నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అంబేద్కర్ లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని నిరుద్యోగులకు 391 యూనిట్లు మంజూరు కాగా 1897 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాలిరెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు ఉన్నారు.

వైభవంగా వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు



పుష్పాలంకరణలో స్వామివారు

బుచ్చిరెడ్డిపాళెంరూరల్: గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధ నోత్సవాల సందర్భం గా గురువారం మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాలలో కొలువైవున్న వెంకయ్య స్వామి ఆలయా లలో ఆరాధ నోత్సవాలు వైభ వంగా నిర్వహించారు. పలుచోట్ల ప్రత్యేక అన్నదా నాలు ఏర్పాటు చేశారు. మండలంలోని జొన్నవాడ, కాగుల పాడు రోడ్డు సెంటర్, రెడ్డిపాళెం, పంచేడు తోపాటు పలు గ్రామీణ ప్రాంతాలలో వెంకయ్యస్వామికి ఆరాధ నోత్సవాలు నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

తడలో భారీ వర్షం

తడ : తడలో బుధవారం అర్థ రాత్రి భారీ వర్షం పడింది. బుధవా రం అర్థరాత్రి నుంచి గురువారం తెల్ల వారుజాము వరకు భారీ వర్షం కురి సింది. రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది. కరిపేటికాలువలో సైతం ఈ వర్షపునీరు ఓ మోస్తారుగా ప్రవహిచింది. ఈ ఏడాది ఈ 8 నెలల సమయంలో ఇదే అతి పెద్ద వర్షంగా చెప్పుకోవచ్చు. 46.2 మిలీమీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ ఏడుకొండలు తెలిపారు.

గణపయ్యా.. విఘ్నాలు తొలగించవయ్యా



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న మీ కోసం మేము ఫౌండేషన్ సభ్యులు

కోవూరు: సంవత్సరం పొడవునా విఘ్నాలు కలుగకుండా తమను కాపాడమని కోరుతూ భక్తులు గురువారం పూజలు చేసేందుకుతి సిద్ధమయ్యారు. పట్టణంలోని బజారుకూడలిలో పూజా సామగ్రిని కొనుగోలు తో దుకాణాలు కిటకిటలాడాయి. ఎ వినాయకుని కొలిచేందుకు పత్రిని సిద్ధం చేసుకున్నారు. పలు కూడళ్లలో మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాల్ని విక్రయించారు. వీధివీధినా వినాయకుని ప్రతిమల ఏర్పాటులో యువత ఉత్సాహంగా ఉన్నారు. ఇప్పటికే మందిరాల అలంకరణతో పల్లెలో వెలిగిపోతున్నాయి.

గ్రామాలకు చేరుకున్న గణేష్ మహరాజ్‌లు

బుచ్చిరెడ్డిపాళెంరూరల్: వినాయకచవితి సందర్భంగా మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో గణేష్ విగ్రహాలను నెలకొల్పేందుకు పలువురు యువకులు గురువారం మధ్యాహ్నం నుంచే గణేష్ మహరాజ్ విగ్రహాలను వారి వారి గ్రామాలలో ఏర్పాటు చేసే ప్రాంతాలకు తరలించారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలకు నెల్లూరు, బుచ్చి, ఇనమడుగు తదితర ప్రాంతాలనుంచి ముందుగా రిజర్వు చేసుకున్న వినాయకుడి విగ్రహాలను తరలించారు. మరి కొంతమంది వినాయక చవితిరోజే విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలతో విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన పలువురు యువత కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



కోవూరులో మట్టి వినాయక ప్రతిమలు



ఓ దుకాణం వద్ద కొనుగోలు దారుల సందడి

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

కొడవలూరు: మండలంలోని బసవాయపాళెం, చింతచెలిక గ్రామాల్లో మీ కోసం ఫౌండేషన్ సభ్యులు మట్టి వినాయక ప్రతిమలను గురువారం ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కార్తీక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినాయక మట్టి ప్రతిమలు వాడాలని వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భార్గవ్,వినోద్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

కొడవలూరు: రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా రైతు పరిశీలన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రాజన్ తెలిపారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సదస్సులో శాస్త్రవేత్త రాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో బీపీటీలు వేసుకొనేవారు అక్టోబరు నెలలో నార్లు పోసుకోవాలని ఆయన అన్నారు. భూసారం పెరిగేందుకు పచ్చరొట్ట విత్తనాలైన జీలగలు, పిల్లిపెసర వేసుకోవాలన్నారు. ఈ సమయంలో ఎక్కువగా వరిపైరు పడుతుందని దానికి నత్రజని ఎక్కువగా వాడడమే ప్రధాన కారణమన్నారు. అనంతరం రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఏడీ కుప్పయ్య, ఏవో సురేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అనువైన వంగడాలు ఎంచుకోవాలి

విడవలూరు: రానున్న రబీ సీజన్‌లో అధిక దిగుబడులను ఇచ్చే వరి వంగడాలను ఎంచుకోవాలని వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్త రమేష్‌బాబు తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతు సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రబీలో ఎన్ఎల్ఆర్ 40054,3354 రకాల వరి వంగడాలు వేసుకోవటం మంచిదన్నారు. అదేవిదంగా వేరుశెనగలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాజన్, పుల్లంరాజు, హరిణి, వ్యవసాయాధి కారులు కుప్పయ్య, రఘునాథ్‌రెడ్డి రైతులు దేవల్ల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వరి గురించి వివరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

రుణాలకు లబ్ధిదారుల ఎంపిక

కొడవలూరు: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపికకు గురువారం ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో వసుంధర మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1519 మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. బీసీలు 40, కాపులు 74, మైనార్టీ 32, కుమ్మరి 8, గీత కార్మికులు 20, క్రిస్టియన్ మైనార్టీలకు 2, ఎస్సీలకు 81, ఎస్టీ 30 మందిని రుణాలకు ఎంపిక చేశామన్నారు.

జీవీకే చిన్మయా మిషన్‌లో చవితి

ఇందుకూరుపేట : ఇందుకూరుపేట జీవీకే చిన్మయా హైస్కూల్‌లో వినాయక చవితి వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. చిన్మయా మిషన్ స్వామీజీ అతిథిగా పాల్గొని పండుగ విశిష్టతను వివరించారు. ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్వ్యూలు

విడవలూరు: సబ్సిడీ రుణాలకు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ ఆలివేలమ్మ, ఉపాధ్యక్షురాలు సుజాతమ్మ, ఎంపీడీవో విజయకుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు శ్రీహరిరెడ్డి, సత్యంరెడ్డి దరఖాస్తు దారుల సర్టిఫికెట్లు పరిశీలించారు.

ఇందుకూరుపేటలో..

ఇందుకూరుపేట మండలంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ కార్పొరేషన్‌ల ద్వారా 300 మంది లబ్ధిదారుల ఎంపిక కావడంతో మండల కార్యాలయంలో హడావుడి నెలకొంది.

అనుమతి తప్పనిసరి

బుచ్చిరెడ్డిపాళెంరూరల్: మండలంలో గణేష్ విగ్రాహాల ఏర్పాటుకు పోలీసు ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని గురువారం బుచ్చి ఎస్ఐ. నాగశివారెడ్డి తెలిపారు.

కిక్కిరిసిన ఎంపీడీవో కార్యాలయం

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం ఎంపీ డీవో కార్యాలయంలో గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీల రుణాల కోసం అబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు జరిగాయి. 356 రుణాలకు 1000 మందికి పైగా దరఖాస్తుదారులు తరలిరావడంతో ఎంపీడీవో కార్యాలయం కిటకిటలాడింది. ఎంపీడీవో సుజాత. ఎంపీపీ విజయలక్ష్మి, స్పెషలాఫీసర్ వెంకట స్వామి, కార్పొరేషన్ల అధికారులు, జన్మ భూమి కమిటీ సభ్యులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

సన్మానం



పర్వతారోహకుడిని సన్మానిస్తున్న నిర్వాహకులు

బుచ్చిరెడ్డిపాళెం: కిలిమంజారో పర్వతారోహకుడు కోరికల వెంకట సూర్యప్రకాష్‌ను పెన్నా డెల్టా చైర్మన్ ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, డీఈవో మువ్వా రామలింగం, ఎంపీపీ దొడ్ల విజయలక్ష్మి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని డీఎల్ఎన్ఆర్ హైస్కూల్ ఆవరణంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. అంతకుముందు లక్ష్మీ కాంతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సరస్వతీ విగ్రహం ఏర్పాటుతోపాటు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నాయకులు హరికృష్ణ, తిరివీధి రాధాకృష్ణయ్య, శేషయ్య, పర్వీనా, దుగ్గిశెట్టి హరనాథ్, వింజం రామానాయుడు, సర్పంచులు స్నేహలత, చిన్నమ్మ, ఆలయ ధర్మకర్త మురళీకష్ణారెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, టీడీపీ నాయకులు కావలి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు,సమావేశాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విధుల్లోకి సస్పెన్షన్‌కు గురైన వీఆర్వోలు

ఉదయగిరి: పసుపు కుంభకోణంలో సస్పెండైన్ నలుగురు వీఆర్వోలు విధుల్లో చేరాలని కలెక్టర్ ఆర్. ముత్యాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 31న కలెక్టర్ వారిని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. సస్పెన్షన్‌కు గురైన వారిలో ఉదయగిరి మండలం కృష్ణంపల్లి వీఆర్వో రవిచంద్రబాబు, శకునాలపల్లి వీఆర్వో బీ కేశవరావు, ఉదయగిరి వీఆర్వో కే నాగరాజు, జీ.అయ్యవారిపల్లి-1 వీఆర్వో షేక్ ఖాజావలి ఉన్నారు. వీరిపై సస్పెన్షన్ ఎత్తివేసి విధులు నిర్వహించాలని కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడంతో గురువారం వారు బాధ్యతలు చేపట్టారు. అనంతరం తహీసల్దారు టీ వెంకటసునీల్ వారితో సమావేశమై తగు సూచనలు, సలహాలు అందచేశారు.

సీతారామపురం : పసుపు కుంభకోణంలో సస్పెండ్‌కు గురైన ఐదుగురు వీఆర్వోలకు ఎట్టకేలకు పోస్టింగ్‌లు లభించాయి. ఆ ఐదుగురి వీఆర్వోలకు క్లస్టర్లను మార్చారు. గుండుపల్లి క్లస్టర్‌కు ఏవీ రత్నం, బసినేనిపల్లి క్లస్టర్‌కు బాబురావు, సీతారామపురానికి బిల్లుపాటి వెంకటేశ్వర్లు, నారాయణప్పపేటకు రాజశేఖర్‌రెడ్డి, అయ్యవారిపల్లికి ఖాజామొహీద్దీన్‌లను నియమించారు. వారంతా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

రేపటి నుంచి నవోదయలో అథ్లెటిక్స్ పోటీలు

మర్రిపాడు: మండలంలోని కృష్ణాపురంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం నుంచి అథ్లెటిక్స్ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఎనిమిది నవోదయ విద్యాలయాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఒక్కొక్క విద్యాలయం నుంచి దాదాపు 80 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. మూడు రోజుల పాటు ఈ పోటీలు సాగుతాయన్నారు. ఇక్కడ గెలుపొందిన జట్లు జాతీయస్థాయికి ఎంపికవుతాయని తెలిపారు.

సోమశిల జలాశయానికి స్వల్ప ఇన్‌ఫ్లో

అనంతసాగరం: కడప జిల్లాలో కురుస్తున్న ఓ మోస్తరు వర్షాలకు సోమశిల జలాశయానికి కొద్దిపాటి వరద ప్రవాహం కొనసాగుతుంది. బుధవారం నుంచి కొనసాగుతున్న వరద ప్రవాహం గురువారానికి 429 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రస్తుతం జలాశయంలో 81.510 మీటర్లతో 267.42 అడుగులతో 6.602 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. తాగునీటి అవసరాల కోసం డెల్టాకు 50 క్యూసెక్కులు సరఫరా చేస్తుండగా, మరో 50 క్యూసెక్కులు ఆవిరి రూపంలో వెళుతున్నది.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

నెల్లూరు (క్యాంపస్): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో మిగిలిన సీట్లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ కన్వీనర్ రజియా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నీ ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తు ఫారంలు అందుబాటులో ఉన్నాయని రూ.10 చెల్లించి దరఖాస్తు ఫారంలు పొందవచ్చన్నారు. ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు ఫారంలు అందజేయాలన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో 30వ తేదీ, ప్రైవేటు ఐటీఐలలో 31వ తేదీ కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. గతంలో సీటు పొందని అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

సెలవుల్లోనూ విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

నెల్లూరు (సిటీ) : వినాయక చవితి సందర్భంగా శుక్రవారం, 27న ఆదివారం సెలవు దినాలు అయిననా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయని విద్యుత్ శాఖ ఎస్‌ఈ విజయకుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

9న జాతీయ లోక్ అదాలత్

నెల్లూరు (లీగల్): సెప్టెంబర్ 9వ తేదీన జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. గురువారం మధ్యాహ్నం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ భవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీకి యోగ్యమైన కేసులను ఈ లోక్‌అదాలత్‌లో పరిష్కరిస్తామన్నారు. మోటారు యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు, మున్సిపాలిటీ కేసులు, క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, భార్యాభర్తల కేసులు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ పీజే సుధ తదితరులు మాట్లాడారు.

సౌదీలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

నెల్లూరు (క్యాంపస్): సౌదీ అరేబియాలో ఉద్యోగాలు పొందేందుకు ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కే శ్రీరాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హౌస్‌కీపింగ్, క్లీనింగ్, ఉద్యోగాలకు 45 ఏళ్ల లోపు ఉండి, ఇంగ్లిషు మాట్లాడగలిగిన మహిళలు అర్హులని తెలిపారు. ఎంపికైనవారికి సౌదీలోని అల్‌మజల్, సౌదీ అరేబియాలో ఉచిత వసతి, రవాణా సౌకర్యం కల్పించి, 1300 సౌదీ రియల్ వేతనం, 200 సౌదీ రియల్ భోజన అలవెన్స్ ఇస్తారన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు cleanersomcap @ g mail.com అనే వెబ్‌సైట్‌కు దరఖాస్తు పంపాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా ఉపాధి కార్యాలయం, 81792 04289 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఏరియా వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : కలెక్టర్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు

నెల్లూరు (కలెక్టరేట్): జిల్లాలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ముత్యాలరాజు వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ బంగ్లాలో గురువారం వైద్యఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏరియా వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ఆపరేషన్లు ఎక్కువ చేస్తే ఏరియా వైద్యశాలలు ఆర్థికంగా బలపడటమే కాకుండా తద్వారా మరిన్ని సదుపాయాలు సమకూర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ గురించి ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలన్నారు. ప్రతిరోజూ వ్యాక్సిన్‌కు సంబంధించి ప్రగతి నివేదికను సమర్పించాలని అన్నారు. వైద్యఆరోగ్యశాఖ పనితీరును ప్రతి మంగళవారం సమీక్షిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ వరసుందరం, డీఎల్‌వో డాక్టర్ రమాదేవి, డీసీహెచ్ డాక్టర్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



మాట్లాడుతున్న ద్వారకానాథ్

నెల్లూరు (క్యాంపస్): క్రీడాప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముక్కాల ద్వారకానాథ్ తెలిపారు. నెల్లూరు నవాబుపేటలో ఉన్న ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈనెల 29వ తేదీన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని ప్రతిఏటా క్రీడాకారులకు ప్రతిభా పురస్కారాలు అందచేస్తామన్నారు. ఏడేళ్లుగా క్రీడాకారులకు మెమోంటోలతోపాటు నగదు ప్రోత్సాహాన్ని అందచేస్తున్నామన్నారు. 2016 జూలై 1 నుంచి 2017 జూన్ 31వ తేదీ వరకు అంతర్జాతీయ, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న వారు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నగరంలోని నవాబుపేటలో ఉన్న ఫౌండేషన్ కార్యాలయం, ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం 6గంటలలోపు దరఖాస్తులను అందచేయాలన్నారు. పూర్తి వివరాలకు 9032999000, 9246777777 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎం ప్రసాద్‌రావు,ఎస్ సుబ్రహ్మణ్యం, ఏ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	-	2,774
సవర (8 గ్రాములు)	-	22,192
వెండి కిలో ధర	-	41,800
వెండి గ్రాము ధర	-	41.80

చికెన్ ధరలు

వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	84
లేయర్	82
స్కిన్ చికెన్	139
స్కిన్‌లెస్ చికెన్	163
లేయర్ మాంసం	140

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	86
లేయర్ లైవ్	82
స్కిన్ చికెన్	142
స్కిన్‌లెస్	166
లేయర్	140

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.2,500 నుంచి రూ. 3,200 వరకు

పండ్లు: రూ.1,500 నుంచి రూ.2,000 వరకు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	6.602 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	436 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో :	50 క్యూసెక్కులు
ఆవిరి :	50 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట


నీటిమట్టం :	-------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	------------
నెల్లూరుచెరువుకాలువ :	-----------



వినాయక చవితి శుభాకాంక్షలు

టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.



మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.





మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.





ఔనా!

ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.

తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచ ముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



● భక్తులతో కిక్కిరిసిన గొలగమూడి
● ఇబ్బంది పెట్టిన వరుణుడు



రథం లాగుతున్న భక్తులు

ముగిసిన వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

వెంకటాచలం: గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు గురువారంతో వైభవంగా ముగిశాయి. గ్రామం భక్తులతో కిటకిటలాడింది. ఆశ్రమం వారు భక్తుల కోసం రూ. 50 టికెట్‌తో ప్రత్యేక దర్శన అవకాశాన్ని కల్పించారు.

కన్నులపండువగా రథోత్సవం

గురువారం ఉదయం 10 గంటలకు స్వామి వారికి రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి మనోరథాన్ని గెలవాలని భక్తులు పోటీ పడీమరీ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ ఉత్సవానికి పచ్చా శ్రీహరి నాయుడు సోదరులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

స్వామిసేవలో నాయకులు

ఆరాధనోత్సవాల్లో చివరి రోజైన గురువారం సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వెంకయ్య స్వామి సమాధిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ్రమ అభివృద్ధికి ఈవో బాలసుబ్రహ్మణ్యం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కుంకాల నాగేంద్రప్రసాద్, అనికేపల్లి సర్పంచు గుమ్మడి రాజాయాదవ్, కుంచి శ్రీనివాసులు, కుంచి రమేష్, రామిరెడ్డి చరణ్‌రెడ్డి, ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, బొమ్మి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



వెంకయ్యస్వామికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న కాకాణి దంపతులు

ఎమ్మెల్యే పట్టు వస్త్రాల సమర్పణ

సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి దంపతులు గురువారం ఉదయం స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం కట్టంరెడ్డి విజయమోహన్‌రెడ్డి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కాకాణి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గొలగమూడి ఆశ్రమం దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించిందని, అందుకు అవసరమైన అన్ని హంగులు ఆశ్రమ నిర్వాహకులు సమకూరుస్తున్నారని ప్రశంసించారు.

చాక్లెట్ గణపతి..!!!



చాక్లెట్‌తో వినాయకుడి సూక్ష్మరూపం

చాక్లెట్‌తో వినాయకుడి సూక్ష్మరూపాన్ని తయారుచేసి చవితి శుభాకాంక్షలు తెలిపారు సుబ్బారెడ్డిపాళెం ప్రాథమికోన్నత పాఠశాల తెలుగు పండిట్ సోమా పద్మారత్నం. పర్యావరణానికి ముప్పు లేకుండా పండుగను శుభప్రదంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

- ముత్తుకూరు

రాపూరులో కుండపోత వర్షం

రాపూరు: రాపూరులో గురువారం కుండపోత వర్షం కురిసింది. తెల్లవారుజాము నుంచి 7గంటల వరకు విడవకుండా వర్షం పడటంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. బీడు భూముల్లో నిలిచిన వర్షపు నీటితో చెరువులను తలపించాయి. ప్రభుత్వ కళాశాల, పశువైద్యశాల, సబ్‌రిజిస్ట్రార్, వెలుగు కార్యాలయం, ఆర్టీసీ బస్టాండు ప్రధాన రహదారిపై వర్షపు నీరు చేరింది. దీంతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఈ వర్షంతో మెట్టపంటలైన మామిడి, నిమ్మకు ప్రాణం పోసిందని రైతులు సంబరపడ్డారు. చిన్న, చిన్న కాలువలు ప్రవహించి చెరువులకు నీరు చేరింది. దీంతో మూగజీవాలకు తాగునీటి తిప్పలు తప్పాయని రైతులు చెబుతున్నారు. కొద్దిసేపు కురిసిన భారీ వర్షానికే పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో నీరు చేరడంతో వరుస వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పంట పొలాల్లో చేరిన వర్షపు నీరు



సంచార విజ్ఞాన ప్రదర్శన

వింజమూరు: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ డెమానిస్ట్రేటర్ ధనుంజయ విద్యార్థులకు జ్ఞానేంద్రీయాల పనితీరు, అలా ఎందుకు పని చేస్తున్నాయనే విషయాన్ని ప్రదర్శన ద్వారా తెలిపారు. విద్యార్థులు శాస్త్ర విజ్ఞాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. అప్పుడే అన్నిఅంశాలపై అవగాహన కలుగుతుందన్నారు. జిల్లా సైన్ మ్యూజియం నెల్లూరు వారి సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయినీ వింధ్యావలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లావాదేవీలపై ఆడిట్


మాట్లాడుతున్న ఆడిట్ రిజిస్ట్రార్

ఉదయగిరి: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన లావాదేవీలపై గురువారం జిల్లా ఆడిట్ రిజిస్ట్రార్ పీ ఉషారాణి ఆడిట్ నిర్వహిం చారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడూత జూన్, జులై నెలల్లో నిర్వహించిన క్రయవిక్రయాలపై రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆడిట్ చేపట్టామన్నారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ శ్రీరామ్మూర్తి ఉన్నారు.

గీతాలాపనలో బాలికలకు మన్ననలు

ఉదయగిరి: ఉదయగిరి ఎస్సీ కాలనీకి చెందిన మౌని, షైనీ గీతాలాపనలో మేటిగా ఉన్నారు. ఆంధ్రక్రైస్తవ కీర్తనలు సమర్ధవంతంగా పాడుతు న్నారు. చర్చిల్లో జరిగే ప్రత్యేక ప్రార్ధనల సందర్భంగా పాటలు పాడేందుకు వీరిని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు.ఎటువంటి పాటలనైనా అవలీలగా పాడుతున్నారని పేరు తెచ్చుకున్నారు.

ఎన్ఎంయూ గోల్డెన్‌జూబ్లీ ఉత్సవాలు


ఎన్ఎంయూ నాయకుల నివాళి

ఉదయగిరి: స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట గురువారం నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎన్ఎంయూ వ్యవస్థాపకులు పి.రామ్మోహన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రమణరాజు మాట్లాడారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి సయ్యద్ మౌలాలీ, శీనా రెడ్డి, వెంకటేశ్వర్లు, బాష, పీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

ఉదయగిరి రూరల్: మండలంలోని దుర్గంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. పాఠశాలలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యా యులు పి.వెంకటరెడ్డి, షేక్ గౌస్‌బాష తమ సొంత నిధులతో నోట్‌పుస్తకాలు, పలకలు, జామెంట్రీ బాక్సులు, కాపీరైట్స్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో బాల చెన్నయ్య, గ్రామపెద్దలు, విద్యార్థులుపాల్గొన్నారు.

బాధితుడికి మేకపాటి పరామర్శ

వింజమూరు: మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాజీ ఎంపీటీసీ భోజనపు రమణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమణయ్య భార్య రమణమ్మ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందింది. స్థానిక వైసీపీ నాయకులు జీ బాలకృష్ణారెడ్డి, ఎం.విజయకుమార్‌రెడ్డి, ఎం.లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, ఎం.చిన్నికృష్ణారెడ్డిలతో కలసి మేకపాటి వారి నివాసానికి వెళ్లారు. వారి కుమారుడు గోపిని ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

వింజమూరు: మండల ంలోని గుండెమడగల ఉన్నత పాఠశాలలో గురువారం మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. దా తలైన రెడ్డిమాసు వెంకటసుబ్బ య్య కుమారులు హజరత్తయ్య, వెంకటరత్నప్రసాద్‌లు ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. సింథటిక్ ట్యాంకును కూడా వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు సీహెచ్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం దాతలను అభినందించారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ఉదయగిరి రూరల్: పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అప్పసముద్రం, జీ.చెరువుపల్లి, ఉదయగిరిలలో వెలుగు అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా రోడ్డుకిరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఎం కాంతారావు, సీసీలు, ఆయా గ్రామాల పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల తయారీపై శిక్షణ

ఉదయగిరి రూరల్: స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ చదువుతున్న విద్యార్థులకు గురువారం ట్రాన్స్‌ఫార్మర్ల తయరీపై శిక్షణిచ్చారు. కడపలోని షిర్డిసాయి ట్రాన్స్‌ఫార్మర్ల తయారీలో కంపెనీ తరపున చైనా నుంచి వచ్చిన ఇంజనీరు రవి శాస్త్రి శిక్షణ ఇచ్చారు.

సిద్ధమైన గణనాథులు


ట్రాక్టర్‌లో గణనాథుడి విగ్రహాన్ని తరలిస్తున్న యువకులు


వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్న యువకులు

- పలు గ్రామాల్లో ఉత్సవాలకు ఏర్పాట్లు
- పోటాపోటీగా స్టేజీల అలంకరణ
- ఆకాశాన్నంటిన పూల ధరలు

ఉదయగిరి: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నుంచి గణపతి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. కొందరు గ్రామాలకు చేర్చే ప్రయత్నాల్లో ఉన్నారు. పోటాపోటీగా స్టేజీలను అలంకరిస్తున్నారు. సాంస్కృతిక, అన్నదానం వంటి కార్యక్రమాల నిర్వహణకు నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. పండుగ నేపథ్యంలో పూజా సామగ్రి కొనుగోళ్లు, అమ్మకాలతో వ్యాపార కూడళ్లు రద్దీగా మారాయి. పూల దండలకు గిరాకీ పెరిగింది. సాధారణ రోజుల్లో రూ.800 నుంచి రూ.1000 ధర పలికే వరకు గజమాలలు రూ.1500 వరకూ అమ్ముతున్నారు. పూలకు మంచి గిరాకీ ఏర్పడింది. వస్త్రాల కొనుగోలుదారులతో దుకాణాలు సైతం కళకళలాడుతున్నాయి. వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు ప్రతిరోజూ ఏదో ఒక కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికను రచిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లైటింగ్, మైక్‌సెట్‌లు, స్టేజీ అలంకరణ తదితర వాటికి డిమాండ్ బాగా పెరిగింది. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ పరస్పర సంఘీభావంతో భక్తి పూర్వకంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా చూడాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

వింజమూరు: వినాయక చవితిని పురస్కరించుకొని గురువారం యువకులు తమ గ్రామాలకు వినాయక విగ్రహాలను తరలించారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఈ వేడుకలకు స్థానికంగా తయారు చేసినవే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి విగ్రహాలను కొనుగోలు చేసి తెస్తున్నారు. పలు ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి అమ్మకాలు సాగించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో జైగణేశా అంటూ ట్రాక్టర్లపై గ్రామాలకు ఊరేగింపుగా తీసుకెళ్లారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

- సమావేశంలో జేడీ చంద్రనాయక్



మాట్లాడుతున్న జేడీ చంద్రనాయక్

ఉదయగిరి: రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి కేంద్రీకరించేలా కృషి చేయాలని వ్యవసాయ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్ అన్నారు. గురువారం ఉదయగిరి స్త్రీశక్తి భవనంలో సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయాధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూసార పత్రాలను తక్షణమే అందచేసి వాటికనుగుణంగా పంటలు సాగు చేసేలా చూడాలన్నారు జిప్సం, బోరాన్, మెగ్నీషియంను రైతులు వాడే విధంగా చూడాలన్నారు. పంటలకు సోకే తెగుళ్లపై అవగాహన కల్పించాలన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రైతుబంధు పథకం లబ్ధిదారులకు దరిచేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ సత్యవాణి, పీడీ విజయనిర్మల, ఏవో వేణు, జహీర్, చెన్నారెడ్డి, రాధ పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణలో మొక్కలు కీలకం


మొక్కలు నాటుతున్న వెలుగు సిబ్బంది

వింజమూరు: పర్యావరణ సంరక్షణలో మొక్కలే కీలకమని సర్పంచు జీ.బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక జీబీకేఆర్ ఎస్టీ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు పూనుకోవాలన్నారు. వాతావరణం సమతుల్యత దెబ్బతినకుండా మొక్కలు కాపాడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం టీ శ్రీనివాస్, సంఘబంధ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో చేరండి

వింజమూరు: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ, మధ్యలో బడి మానేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ ఎల్‌సీ రమణారెడ్డి తెలిపారు. గురువారం ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా వింజమూరుకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల, రవి ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులతో చర్చించి ఓపెన్ స్కూల్ కేంద్రాలను ప్రారంభించాలన్నారు. కోర్సుకు సంబంధించిన నియమాలను అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వింధ్యావలి, జీ శ్రీనివాసులు, మహేష్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పీడీ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, మాచర్ల, కుమార్ తదితరులున్నారు.

చిన్నారులకు వ్యాక్సిన్

సీతారామపురం: మండలంలో గురువారం వైద్య సిబ్బంది 182 మంది చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. నెమళ్ల దిన్నె, అయ్యావారిపల్లి హెచ్‌డబ్ల్యూ, కొట్టాలు, నాగరాజుపల్లి తదితర గ్రామాల్లో వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో ఖాజామస్తాన్, హెచ్‌వీలు కృష్ణమ్మ, రమణమ్మ, ఎంపీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో విద్యార్థుల వివరాలు

ఉదయగిరి: చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని ఎంఈవో పి.మోహన్‌రావు అన్నారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో గురువారం ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీయూజీ సిమ్‌కార్డు ద్వారా మధ్యాహ్నభోజన పథకం వివరాలను ఆన్‌లైన్‌లో పంపాలన్నారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా చూడాలని సూచించారు.

ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఉదయగిరి: మండలంలో ప్రైవేటు విద్యాసంస్థలు గురువారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువురు ప్రైవేటు విద్యాసంస్థ యజమానులు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాల ముసుగులో పలువురు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. ఇందుకు నిరసనగా బంద్ చేపట్టామని తెలిపారు. అక్రమ వసూళ్లు, దాడులకు పాల్పడడం దారుణమన్నారు. వాటిని అరికట్టేందుకు రక్షణ చట్టం తీసుకురా వాలన్నారు. బంద్‌కు సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రైవేటు అసోసియేషన్ సభ్యులు వి.సుధాకర్, సయ్యద్ సందానీ తదితరులున్నారు.

ఉపాధి పనుల పరిశీలన

సీతారామపురం: మండలంలోని బసినేనిపల్లి, ఏసీనగర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను గురువారం ఎంపీడీవో కిరణ్‌కుమార్ పరిశీలించారు. చెక్‌డ్యాం నిర్మాణంతోపాటు అలుగు పనులను పరిశీలించి నాణ్యతాప్రమాణాలను విధిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో టీఏలు విష్ణు, తిరుపాలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

సంకల్ప బలంతోనే విజయం

వింజమూరు: విద్యార్థుల సంకల్ప బలమే విజయానికి నాందవుతుందని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ ఎల్‌సీ రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం నేతాజీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

వింజమూరు: మండలంలోని గుండెమడగల బాలుర ఉన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను గురువారం సన్మానించారు. తోటి ఉపాధ్యాయులు వారి సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వింధ్యావలి, సీహెచ్ నాగేశ్వరరావు,ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోండి

వింజమూరు: జిల్లాస్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో ఈ.మాలకొండరావు తెలిపారు. దరఖాస్తులను ఈనెల 26వ తేదీలోపు విద్యావనరుల కేంద్రంలో అందచేయాలని సూచించారు.

చవితి వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు

అనంతసాగరం: వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్టేజీలను ఏర్పాటు చేశారు. సోమశిల, రేవూరు గ్రామాల్లో ఉన్న వినాయకుని ఆలయాల వద్ద శుకవారం వినాయకచవితి పండుగ నిర్వహించేందుకు విద్యుత్‌దీపాలంకరణ చేశారు. గురువారం రాత్రి పట్టణాల నుంచి మండలంలోని అన్ని గ్రామాలకూ వినాయకుని ప్రతిమలు చేర్చారు.

‘భోజనం’కు గ్యాస్ పంపిణీ

ఏఎస్‌పేట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గురువారం గ్యాస్ పంపిణీ చేసినట్లు ఎంఈవో జ్యోతి తెలిపారు. గ్యాస్ లేక వంట చెరుకుతో భోజనం తయారు చేసేందుకు ఇబ్బందులు పడుతుండడంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గ్యాస్‌ను సరఫరా చేసిందన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడ్రన్ పాఠశాలలు మొత్తం 53 పాఠశాలలకు కనెక్షన్లు ఇచ్చామన్నారు.

చవితికి ముమ్మర ఏర్పాట్లు

మర్రిపాడు: మండలంలో శుక్రవారం నుంచి వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు గ్రామాల్లోని యువకులు, ఉభయకర్తలు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ తరుణంలో ప్రతి గ్రామంలో, కాలనీల్లో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేశారు. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా గ్రామాల్లోని నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చక్రపాణిరెడ్డిపై దాడికి ఖండన

ఆత్మకూరు: నంద్యాలలో వైసీపీ నాయకులు శిల్పా చక్రపాణిరెడ్డిపై దాడి జరగడం అమానుషమని, ఖండిస్తున్నామని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే గౌతమ్‌రెడ్డి నివాసంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డిపై ఇష్టారాజ్యంగా ఐదు రౌండ్లు కాల్పులు జరిపి వేటకొడవళ్లతో వీరవిహారం చేసిన రౌడీషీటర్ మధును వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలోనాయకులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, ఉప్పు పెంచలయ్య, కొండా వెంకటేశ్వర్లు, ముస్లిమ్‌మైనార్టీ నాయకులు సయ్యద్ జమీర్‌బాష, జమ్ము, వశీం, సర్దార్, తుమ్మల కొండారెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి, అండ్రా సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి ఉన్నారు.

అనుమతులకు దరఖాస్తులు

సంగం: వినాయక విగ్రహాలు ప్రతిష్టించేందుకు పోలీసుల అనుమతి కోసం గ్రామాల నుంచి దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల అనుమతి తప్పనిసరి చేయడంతో విగ్రహాలు ప్రతిష్టించేవారు ముందస్తుగా కమిటీగా ఏర్పడి పోలీసులు అనుమతి కోరుతున్నారు. ఇప్పటికే 25 దరఖాస్తులు అందాయి.

వీఆర్‌వోలకు పోస్టింగ్‌పై హర్షం

అనంతసాగరం: ఉదయగిరిలో చోటు చేసుకున్న పసుపు కుంభకోణంలో సస్పెండైన 19 మంది వీఆర్‌వోల తప్పు లేదని నిర్ధారించి వారికి పోస్టింగులు ఇవ్వడంపై వీఆర్‌వోల జిల్లా జాయింట్ సెక్రటరీ తిరుమలరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, రాష్ట్ర రెవెన్యూ ప్రధానకార్యదర్శి రవీంద్రబాబు, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఎం.నరసింహులు, అల్లంపాటి పెంచలరెడ్డి, వీఆర్‌వోల సంఘం జిల్లా అధ్యక్షులు శేషయ్య, అశోక్‌రెడ్డి, పీవీ రమణయ్యలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

పారదర్శకంగా పొసెషన్ సర్టిఫికెట్లు

● సమావేశంలో ఆర్డీవో బాపిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో బాపిరెడ్డి

ఆత్మకూరు: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హౌసింగ్ ఫర్ ఆల్ పథకం లబ్ధిదారులకు పారదర్శకంగా పొసెషన్ సర్టిఫికెట్లు మంజూరు చేసే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ఆర్డీవో బాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మున్సిపల్, రెవెన్యూ, గృహనిర్మాణశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు తప్పనిసరైన నేపథ్యంలో త్వరితగతిన సర్వే చేపట్టాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఇంటింటా సర్వే నిర్వహించి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పొజిషన్ సర్టిఫికేట్లను హౌసింగ్ అధికారులకు ఇవ్వాలన్నారు. ఇప్పటికే పలు కారణాల వల్ల లబ్ధిదారుల పక్కాగృహాల మంజూరులో జాప్యం జరిగిందన్నారు. ఇకనైనా వేగవంతం చేసే దిశగా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు బీకె.వెంకటేశులు, హౌసింగ్ అధికారులు శాంతకుమార్, సంధాని, టౌన్ ప్లానింగ్ అధికారి దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠకు అనుమతి తప్పనిసరి

●విగ్రహాలను పరిశీలించిన సీఐ ఖాజావలి

ఆత్మకూరు: వినాయక చవితిని పురస్కరించుకుని విగ్రహాలు ఏర్పాటు చేసే వారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ షేక్ ఖాజావలి పేర్కొన్నారు. గురువారం ఆయన ఆత్మకూరు పట్టణంలోని పలు దుకాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆలయాలకు అనుబంధంగా కాకుండా ప్రత్యేక మండపాల్లో విగ్రహాలు ప్రతిష్టించేవారు మైక్ పెట్టుకోవాలంటే డీఎస్పీ నుంచి అనుమతి పొందాలన్నారు.రాకపోకలకు ఎలాంటి అంతరాయమూ కలగకుండా నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఉత్సవాల్లో మహిళలకు మందుబాబులు, ఆకతాయిల నుంచి ఎలాంటి ఆటంకమూ కలగకుండా నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు. లౌడ్‌స్పీకర్లు వాడకుండా బాక్స్‌టైపు స్పీకర్లు మాత్రమే ఉపయోగించాలన్నారు. గణేష్ ఊరేగింపు సమయంలో ప్రమాదకరమైన బాణాసంచా పేల్చరాదన్నారు. అందరూ సోదర భావంతో గణేష్ ఉత్సవాన్ని, నిమజ్జనాన్ని జరుపుకోవాలన్నారు. మత కల్లోలం కలిగించేవారిపై


విగ్రహాలను పరిశీలిస్తున్న సీఐ ఖాజావలి

ఎలాంటి అనుమానం కలిగినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రత్యేక మండపాలకు విద్యుత్‌లైటింగ్ ఏర్పాటుకు ట్రాన్స్‌కోకు డీడీ చెల్లించి అనుమతి పొందాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

చేపల వేలంపాట లీజుదారుపై ఫిర్యాదు

చేజర్ల: మండలంలోని మడపల్లి గ్రామ చెరువులో చేపలు పెంచేందుకు వేలంపాట పాడిన లీజుదారుడిపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు గురువారం చేజర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారం రోజులుగా చెరువు నిండా పుష్కలంగా నీరు ఉంటే ఎవరూ లేని సమయంలో అర్ధరాత్రివేళ తూముల ద్వారా నీరు వదిలేస్తున్నారని గ్రామస్తుల కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం పంచాయతీ కార్యదర్శి చెరువును పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తులు తూములు ఎత్తి నీరు వృథా చేస్తున్నారని పేర్కొన్నారు. చేపలపెంపకందారులపై అనుమానం ఉండడంతో పంచాయతీ కార్యదర్శి చేజర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపలపెంపకందారుల వివరాలను ఫిర్యాదులో పొందుపరచకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పుష్కలంగా ఉన్న నీరు కేవలం వారం రోజుల్లోనే 70 శాతంపైగా తగ్గడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు నీరు లేక విలవిలలాడుతుంటే, మరోవైపు ఉన్న నీటిని వృథా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ బాబిరెడ్డి తెలిపారు.

రుణాలు చెల్లించాలి

అనంతసాగరం: తీసుకున్న పంట, వ్యక్తిగత రుణాలు సకాలంలో తిరిగి చెల్లించాలని స్టేట్‌బ్యాంక్ అధికారులు ఖాతాదారులకు సూచించారు. మండలంలోని కమ్మవారిపల్లిలో ఎస్‌బిఐ ఆర్ఎం, ఫీల్డ్‌ఆఫీసర్ రాజశేఖర్ గురువారం పర్యటించి రుణాలు తీసుకుని చెల్లించకుండా ఉన్న రైతులను కలిసి రుణాల రికవరీపై చర్చించారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే తిరిగి రుణాలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. తాము బ్యాంకుకు వెళ్లిన సమయంలో సిబ్బంది సహకారం అందించడం లేదని, కొందరు రుణాలు చెల్లిస్తున్నా తిరిగి ఇవ్వడంలో జాప్యం వహిస్తున్నారని రైతులు తెలిపారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

అనంతసాగరం: విధినిర్వహణలో ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తే మన్ననలు పొందుతారని అనంతసాగరం విద్యాశాఖాధికారి చలమయ్య తెలిపారు. మండలంలోని శంకరనగరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన కృష్ణయ్యను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు కృష్ణయ్య చేసిన సేవలను స్థానికులు అభినందించారు. ఎంఈవో చలమయ్య, ఎంఆర్‌పీ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఎంపి డాక్టర్ సుబ్బరాయుడు, స్థానికులు కృష్ణయ్యకు శాలువాలు కప్పి సత్కరించారు.

చంద్రన్న బీమా రూ. 2 లక్షలు

ఆత్మకూరు: చంద్రన్న భీమా పథకంలో ఇప్పటి వరకు సహజ మరణానికి ఇస్తున్న రూ.30 వేలను రూ.2 లక్షలకు పెంచారని మెప్మా పీడీ చిరంజీవి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో టీఎల్ఎఫ్ సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ చంద్రన్న బీమాలో చేరని వారిని గుర్తించి బీమాలో చేర్పించే దిశగా టీఎల్ఎఫ్ సభ్యులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎస్ఎల్ఎఫ్ గ్రూపుల పనితీరు మెరుగుపడాల్సి ఉందన్నారు. ఎస్ఎల్ఎఫ్ సభ్యులకు స్త్రీనిధి, వడ్డీలేని రుణాలు మంజూరవుతాయన్నారు. ఎస్ఎల్ఎఫ్ సభ్యులు రుణాలు పొంది సకాలంలో చెల్లిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు, మెప్మా సీవోలు భారతి, భాస్కర్, టీఎంసీ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన చవితి సందడి


సంగం బస్టాండ్‌లో కొనుగోలుదారుల సందడి

ఆత్మకూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకచవితి సందడి ప్రారంభమైంది. నిర్వాహకులు గురువారం విగ్రహాలను తమ గ్రామాలకు తరలించారు. గ్రామాల్లో వినాయకచవితి పందిళ్లు ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజలు సైతం విగ్రహాలను, పూజాసామగ్రిని కొనుగోలు చేసి ఇళ్లకు తీసుకెళ్లారు. పోటాపోటీగా విద్యుత్‌దీపాలంకరణ, ఏర్పాట్లను పూర్తి చేశారు. శుక్రవారం నుంచి నిర్వహించనున్న వినాయకచవితి వేడుకలకు ఉత్సవకమిటీ నిర్వాహకులు సర్వసిద్ధం చేశారు.

సంగం: మండలంలోని అన్ని గ్రామాలల్లో వినాయక విగ్రహాలు ప్రతిష్ఠకు ముమ్మరంగా ఏర్పాట్లు సిద్ధం చేశారు. గురువారం విగ్రహాలను కొని ముందుగానే గ్రామాలకు తరలించారు. సంగం బస్టాండులో మట్టి వినాయక ప్రతిమలను సిద్ధంగా ఉంచారు. అరటి పిలకలు, మామిడి వంటి పూజా ప్రతిమలను అమ్మకానికి సిద్ధం ఉంచారు. సాయంత్రం కొనుగోలుదారులతో బస్టాండు సెంటర్ రద్దీగా మారింది.

చేజర్ల: మండలంలోని అన్ని గ్రామాల్లోనూ యువకులు విగ్రహ ప్రతిష్ఠకు ముస్తాబు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో మూడు నుంచి నాలుగు విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు మండపాలు సిద్ధం చేస్తున్నారు. చేజర్ల, ఆదురుపల్లిలో వినాయకచవితి పండుగకు కావాల్సిన పత్రీలు, ప్రతిమలను విక్రయించడంతో ప్రజలు జోరుగా కొనుగోలు చేశారు. చిన్నసైజు మట్టివినాయకవిగ్రహాలను బస్టాండ్‌లో విక్రయిస్తుండడంతో ముందుగానే ప్రజలు కొనుగోలు చేసేందుకు గుమిగూడారు. శుక్రవారం జరిగే వినాయకచవితి వేడుకలకు సర్వం సిద్ధం చేశారు.

ఘనంగా వెంకయ్య ఆరాధన


గాలిపాలెంలో వెంకయ్యస్వామి

చేజర్ల: భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు స్వగ్రామమ పల్లనీళ్లపల్లితో పాటు గాలిపాలెం, ఆదురుపల్లి గ్రామాల్లో ఉత్సవాలను అత్యంతవైభవంగా చేపట్టారు. ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే వివిధ రకాల అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భజన కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పోలీసు బందోబస్తును ఎస్ఐ బాబిరెడ్డి పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి
శుక్రవారం,
25 ఆగస్టు 2017
ఆత్మకూరు జోన్
5
అనంతసాగరం(సోమశిల) । ఏఎస్‌పేట । సంగం । చేజర్ల । మర్రిపాడు

వినాయక ఉత్సవాలకు ఏర్పాట్లు

ఏఎస్‌పేట: మండల కేంద్రమైన ఏఎస్‌పేటతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించనున్న వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక ప్రతిమల కోసం ప్రత్యేక మండపాలు సిద్ధమవుతున్నాయి. ఈ సందర్భంగా వాడ వాడలా విద్యుత్‌దీపాలు, తోరణాలతో మండపాలను సిద్ధం చేస్తున్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు గ్రామాల్లో ఉత్సవ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

అసంపూర్తి అంగన్‌వాడీ కేంద్రాలకు
అదనపు నిధులు

- అద్దె, అసంపూర్తి భవనాలకు మోక్షం
- రూ. 68.2 లక్షల నిధుల మంజూరు
- భవనాల పూర్తితో తీరనున్న అవస్థలు
- కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రుల హర్షం


రెండేళ్ల నుంచి అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్ర భవనం

మండలంలోని పలు గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి మోక్షం కలిగింది. అదనపు నిధులు మంజూరయ్యాయి. భవనాలు పూర్తయితే అద్దె భవనాల్లో పడుతున్న అవస్థలు తీరుతాయి. ప్రభుత్వపై అద్దె భారమూ తగ్గుతుంది. నిధుల మంజూరు పట్ల కార్యకర్తల్లోనూ, చిన్నారుల తల్లిదండ్రులల్లోనూ హర్షం వ్యక్తమవుతోంది.

సంగం: గ్రామీణ ప్రాంతాలలో గర్భిణులు, బాలింతలతోపాటు ఐదేళ్ల లోపు చిన్నారులకు పౌష్ఠికాహారం అందించి మాతాశిశు మరణాలను తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశాయి. సంగం మండలంలో 52 అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రానికి కార్యకర్త, ఆయాను నియమించారు. కొన్ని కేంద్రాలకు సొంత భవనాలున్నా మరికొన్ని పంచాయతీ, కమ్యూనిటీ, అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. అద్దె భవనాల్లో సరైన వసతులు లేక కార్యకర్తల తోపాటు చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.

రెండేళ్ల క్రితం 20 భవనాలు మంజూరు

అద్దె భవనాల్లో అవస్థలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం స్థలాలు ఉన్నచోట అంగన్‌వాడీలకు భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసింది. మండలంలోని నీలాయపాళెం, తలుపూరుపాడు, చెన్నవరప్పాడు, రాళ్లచెలిక, తిరుమనతిప్ప, సిద్ధీపురం, మర్రిపాడు, దువ్వూరు తదితర గ్రామాలల్లో 20 అంగన్‌వాడీ భవనాలను మంజూరు చేసింది. ఒక్కో దానికి రూ. 6.25 లక్షల చొప్పున కేటాయించింది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణాలను చేపట్టారు.

రెండేళ్లుగా అసంపూర్తి భవనాలు

భవనాలకు శ్లాబులు వేసి గోడలకు పూతపని చేశారు. ఆ తరువాత నిధులు చాలలేదని అసంపూర్తిగా నిలిపేశారు. ఫ్లోరింగ్‌తోపాటు కిటికీలు, తలుపులు తదితర పనులు చేపట్టాలి. ఇంజనీర్ అధికారులు అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు పంపారు. రెండేళ్ల నుంచి అదిగో, ఇదిగో అంటూ అధికారులు, పాలకులు కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో నిధులు మంజూరయ్యాయి.

రూ. 68.2 లక్షల అదనపు నిధుల మంజూరు

రెండేళ్లుగా అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవన నిర్మాణాలను పూర్తి చేసేందుకు కలెక్టర్ ముత్యాలరాజు చొరవ తీసుకున్నారు. మినరల్ సెస్ ద్వారా (ఏపీఐపీ) ఒక్కో కేంద్రానికి రూ. 3.2 లక్షల నుంచి 3.8 లక్షల వరకూ 20 అసంపూర్తి భవనాలకు రూ. 68.2 లక్షల అదనపు నిధులు మంజూరు చేశారు. దీంతో అసంపూర్తి భవనాలకు మోక్షం కలగనుంది.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- పోలీసు స్టషన్‌ను పరిశీలించిన సీఐ


ఏఎస్‌పేట పోలీసు స్టేషన్‌లో విగ్రహ ఏర్పాట్లకు అనుమతి పత్రాలను పరిశీలిస్తున్న సీఐ ఖాజావలి

ఏఎస్‌పేట: వినాయకచవితి ఉత్సవాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆత్మకూరు సీఐ ఖాజావలి హెచ్చరించారు. గురువారం ఆయన ఏఎస్‌పేట పోలీసు స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసే విగ్రహాలకు, మైక్‌లకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఉత్సవాల వద్ద రికార్డుడ్యాన్స్, బేబీ డ్యాన్స్ వంటివి నిర్వహించకూడదన్నారు. వర్షం కురిసినా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వంటివి సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో పిల్లలను పెద్దవారి పర్యవేక్షణలో ఉంచుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా,పూర్తి బాధ్యత ఉత్సవ కమిటీ నిర్వాహకులదేనన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఉత్సవ విగ్రహాల ఏర్పాటుకు అనుమతుల కోసం వచ్చిన పలువురి వినతిపత్రాలను పరిశీలించి అనుమతులు మంజూరు చేశారు.

సమస్యల పరిష్కారానికే రాత్రి బస

ఏఎస్‌పేట: గ్రామాల్లో ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాత్రిబస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దారు నాగరాజు తెలిపారు. బుధవారం రాత్రి ఆయన అనుమసముద్రం గ్రామంలో రాత్రిబస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాసమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. దీనిద్వారా అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరవన్నారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలు శుభ్రపరచాల్సి ఉందన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల వ్యాపించే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం పలువురు గ్రామస్తుల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. త్వరలో వాటిని పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఎంతో సదుద్దేశంతో నిర్వహి స్తోందన్నారు. అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు. ప్రజలూ సహక రించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, వీఆర్వో, తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం


దర్గా ఆవరణలోని గదులను ప్రారంభిస్తున్న సజ్జాదా, ముతవలి హఫీజ్‌పాషా

ఏఎస్‌పేట: దర్గా అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని దర్గా సజ్జాదా, ముతవలి షాగులాంనక్షబంద్‌హఫీజ్‌పాషా తెలిపారు. గురువారం ఆయన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ ఖాజానాయబే రసూల్ దర్గాలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా దేశవ్యాప్తంగా పూజలందుకుంటున్న నాయబ్‌రసూల్ దర్గా అభివృద్ధిలో పలువురు పాలుపంచుకోవడం హర్షదాయకమన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకొచ్చిన వారికి తమ సహాయసహకారాలు అందించడానికి ఎళ్లవేళలా సిద్దంగా ఉన్నామన్నారు. గ్రామానికి చెందిన రాజా బాలాజీ, రాజా శ్రీనివాసులు, రాజా వెంకటసుధీర్‌బాబు తమ తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు-ప్రభావతి జ్ఞాపకార్థం దర్గా ఆవరణలో గదులను నిర్మించారు. అలాగే చేజర్ల గ్రామానికి చెందిన దొరసానయ్య-స్వర్ణ దంపతులు తమ తల్లిదండ్రుల నరసయ్యఆచారి-కాంతమ్మ జ్ఞాపకార్థం దర్గా ఆవరణలో గదిని నిర్మించారు. వాటిని సజ్జాదా, ముతవలి ప్రారంభించి దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్గా ఇంజనీర్ ఆరీఫ్, దర్గా సిబ్బంది, దాతల కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


సజ్జాదా, ముతవలి హఫీజ్‌పాషాతో దాతలు

పాఠశాలకు స్థలం కేటాయించాలి

చిల్లకూరు: నక్కలవారికండ్రిగ గిరిజన కాలనీలో పాఠశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని ఎంఈవో మధుసూదన్‌రావు, ఎపీపీడీవో విజయేంద్రకుమార్ గురువారం తహసీల్దారు రమణయ్యను కోరారు. ఈ కాలనీలో చిన్నారులు చదువులకు దూరమవుతున్నారని, వారికి విద్యను అందించాలనే ఉద్దేశంతో చేడిమాలకు చెందిన రాజనేని రామానాయుడు ట్రస్టు పాఠశాల భవన నిర్మాణానికి ముందుకు వచ్చిందన్నారు. గిరిజనుల విద్యాభివృద్ధికి కాలనీలో పాఠశాల ఏర్పాటుకు త్వరితగతిన స్థలం కేటాయించాలని తహసీల్దారును వారు కోరారు.


పూల దుకాణాల వద్ద నెలకొన్న రద్దీ

వినాయక చవితికి సర్వం సిద్ధం

గూడూరు: పట్టణంలో వినాయకచవితి సందడి మొదలయ్యింది. గురువారమే బొజ్జగణపయ్యలతోపాటు గొడుగు, పత్రి, పండ్లు, పూలు విక్రయాలు జోరుగా విక్రయించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ముందుగా పూజా సామగ్రి కొనుగోలు చేశారు. డివిజన్‌లోని పలు ప్రాంతాలలో శుక్రవారం ఏర్పాటు చేయాల్సిన విగ్రహాలను ట్రాక్టర్లలో, ఆటోలలో తరలించారు. కొనుగోలుదారులు, విగ్రహాల తరలింపుతో పలు ప్రాంతాలలో ట్రాఫిక్ స్తంభించింది. ప్రధానంగా ముత్యాలపేట, టవర్‌క్లాక్, ఆసుపత్రిరోడ్డు, కుమ్మరవీధి, గాంధీబొమ్మ, సంగం థియేటర్ సెంటర్‌లలో వినాయక ప్రతిమల విక్రయాలు జరిగాయి. అయితే ఈసారి భక్తులు ప్రధానంగా మట్టి ప్రతిమల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. అదేవిధంగా ముత్యాలపేట, రాణిపేట, అశోక్‌నగర్, దూర్జటినగర్, బనిగిసాహెబ్‌పేట, సత్రపువీధి, అరుంధతీయవాడ, శాంతినగర్, అశోక్‌నగర్, మాళవ్యనగర్, నరశింగరావుపేట, కోనేటిమిట్ట, పాతబస్టాండులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా పట్టణంలోని పలు ఆలయాలలో ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి చవితి ఉత్సవాలను జరిపేందుకు సిద్ధమయ్యారు. దీంతో గూడూరులో వినాయక చవితి సందడితో రద్దీ నెలకొంది. ఉచితంగా మట్టి ప్రతిమలను పంపిణీ చేసేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి.


వినాయక విగ్రహం కొనుగోలు చేస్తున్న ప్రజలు

మట్టి ప్రతిమలతో పర్యావరణాన్ని కాపాడుదాం

గూడూరు(రూరల్): పర్యావరణ పరిరక్షణకై వినాయకచవితి నాడు మట్టి వినాయక ప్రతిమలను వినియోగిద్దామని మైఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాహుల్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హరి, విష్ణు, మోహన్, హర్ష, కిరణ్, సాయి పాల్గొన్నారు. స్థానిక సీఆర్ రెడ్డి ఆసుపత్రి వద్ద ఆంధ్రమహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రమహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్లాస్టో ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువందన, లక్ష్మి, సౌజన్యమ్మ, స్నేహలతారెడ్డి, ప్రభా, డాక్టర్ లక్ష్మి పాల్గొన్నారు. స్థానిక జీఎస్ఆర్ మున్సిపల్ పాఠశాలలో పీఈటీ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించి విద్యార్థులచే మట్టి ప్రతిమలను తయారు చేయించి పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మట్టి ప్రతిమలతో విద్యార్థులు


మట్టి వినాయక ప్రతిమలు అందజేస్తున్న రోహిణి

ప్రశాంతంగా ఉత్సవాలు

గూడూరు(టౌన్): పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు పట్టణ సీఐ సుబ్బారావు అన్నారు. గురువారం స్థానిక సీఐ కార్యాలయంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పట్టణంలో దసరా ఉత్సవాల మాదిరిగానే వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నారన్నారు. అందులో భాగంగా విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు జారీ చేశామన్నారు. నిర్వాహకులు నిబంధనలు మేరకు విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సమయంలో ప్రజలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నిర్వాహకులు పోలీస్‌శాఖకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలన్నారు.


సీఐ సుబ్బారావు

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస

గూడూరు(టౌన్): స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో గురువారం ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ అత్యవసర సమావేశం రసాభాసగా మారింది. విపక్ష కౌన్సిలర్లు అజెండాలోని అంశాల ప్రతిపాదన కన్నా ముందుగా పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యపై ధ్వజమెత్తారు. కండలేరు వాటర్ స్కీం పటిష్టంగా అమలు చేయడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని, తరచూ పైపులైన్లు మరమ్మతులకు గురికావడంతో పట్టణవాసులకు తాగునీరు సరఫరా సక్రమంగా జరగడం లేదని మండిపడ్డారు. గత సమావేశంలో తీర్మానించిన విధంగా కండలేరు స్కీం నిర్వహణకు అదనంగా 20 మంది సిబ్బందిని నియమించినా, వారు కార్యాలయంలోనే ఉండటంతో ప్రయోజనం శూన్యమని వైసీపీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ఇక ప్రత్యేక కమిటీ వేసి పథకంలోని లోపాలను సరిదిద్దేందుకు రూ.5 కోట్ల మేర నిధులు అవసరమవుతాయని ఉన్నతాధికారులు గతంలో కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని కౌన్సిలర్లు వాపోయారు. స్వపక్ష, ప్రతిపక్ష కౌన్సిలర్లు పరస్పరం ఆరోపణలకు దిగడంతో సమావేశ మందిరంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నాశిన నాగులు, వాటంబేడు శివకుమార్, ఎంబేటి చంద్రయ్య, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


కౌన్సిలర్ల వాగ్వివాదం

ఎస్సీ వర్గీకరణ సాధనే ధ్యేయం

చిల్లకూరు: ఎస్సీ వర్గీకరణ సాధనే మాదిగల ధ్యేయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మంద కృష్ణయ్య అన్నారు. గురువారం మండలంలోని కలువకొండ గ్రామంలో మాదిగలకు వర్గీకరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోవిందు శ్రీనివాసులు, తాళ్లపాక నరేంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రైవేటు విద్యాసంస్థల పరిరక్షణకు చట్టం తేవాలి

గూడూరు(రూరల్): ప్రైవేటు విద్యాసంస్థల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ప్రైవేటు విద్యాసంస్థల అసోసియేషన్ గూడూరు నియోజకవర్గ అధ్యక్షుడు పసుపులేటి కిషోర్ అన్నారు. గురువారం స్థానిక డీఎన్ఆర్ కమ్యూనిటీ హాలు నుంచి బస్సులలో నెల్లూరులో జరిగే ప్రదర్శన కార్యక్రమానికి ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంఘాల నాయకులు కర్నూలులోని ప్రైవేటు విద్యాసంస్థ యాజమాన్యంపై దాడికి పాల్పడటం దారుణమన్నారు. దీనికి నిరసనగా ఒకరోజు పాటు గురువారం ప్రైవేటు విద్యాసంస్థలను మూసివేసి బంద్ పాటించామన్నారు. జిల్లా కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, కేఆర్ రెడ్డి, చంద్రమోహన్, బాలకృష్ణంరాజు, కమలాకర్ పాల్గొన్నారు.



ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయుల నిరసన

సినిమా గైడ్

గూడూరు

శ్రీనివాస్ తేజ:	వివేకం
సుందరమహల్:	జయ జానకి నాయక
సీవీ :	వివిపి 2
సంగం:	అర్జున్‌రెడ్డి

కోట

ఆర్ఆర్‌టి :	ఫిదా
రామ్‌రాజ్:	జయ జానకి నాయక
అరుణ:	నేనే రాజు నేనే మంత్రి

అభివృద్ధికి సహకరించండి

కోట: అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని టీడీపీ నాయకులు అన్నారు. కోటలో గురువారం టీడీపీ నాయకులు నెల్లూరు మోహన్‌రెడ్డి, పెన్నక్క చెరువు ఆయకట్టు అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, సిద్ధవరం సింగల్ విండో అధ్యక్షుడు పాదర్తి కోటేశ్వరరెడ్డి విలేఖరులతో మాట్లాడారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సహకారంతో మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఆయా పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించలేదన్నారు. కొంతమంది పనిగట్టుకుని జరుగుతున్న అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి


ఆధార్‌కార్డుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో అరుణ్‌బాబు

గూడూరు : ఆధార్ కార్డులోని తప్పులను సవరించుకునేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల ని ఆర్డీవో అరుణ్ బాబు అన్నారు. గురువారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో తపాలా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సవరణల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తపాలాశాఖ సూపరింటెండెంట్ వై.రాజు, తపాలా శాఖ అధికారులు రవికుమార్, అనిల్‌కుమార్, గురునాథరావు, నాగమల్లేశ్వరరావు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.41.59 కోట్లు : ఎమ్మెల్యే

గూడూరు: నియోజకవర్గంలో పలు రోడ్లు, వంతెనల అభివృద్ధికి రూ. 41.59 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం చంద్రబాబునాయుడు సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గూడూరు ప్రజల చిరకాల కల అయిన పంబలేరు బ్రిడ్జి నిర్మాణానికి రూ.18 కోట్లు మంజూరయ్యాయన్నారు. తన హయాంలో వంతెన నిర్మాణం జరగడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా మండలంలోని చెన్నూరులో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి రూ.5.49 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా 11 రోడ్ల అభివృద్ధి పనులకు రూ.8.68 కోట్లు, పోటుపాళెం రోడ్డులోని బ్రిడ్జి, నియోజకవర్గ పరిధిలోని మరో ఆరు చోట్ల వంతెనల నిర్మాణాలకు రూ.9.42 కోట్లు మంజూరయ్యాయన్నారు. త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. అదేవిధంగా చెన్నూరు ఈస్ట్రన్ రోడ్డు అభివృద్ధికి రూ.1.70 కోట్లు ప్రతిపాదనలు నాబార్డ్‌కు పంపి ఉన్నామని త్వరలో నిధులు మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నెలబల్లి భాస్కర్‌రెడ్డి, అల్లీ గోవర్ధన్, షంషీర్, భారతి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

పద్మనాభరెడ్డి సంస్కారం ఇదేనా..?

● నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

విద్యానగర్(కోట): నేదురుమల్లి పద్మనాభరెడ్డి, ఆయన కుమారుడు రంజన్‌రెడ్డి, మనుమడు గౌరవ్‌రెడ్డి సభ్యత, సంస్కారం నేర్చుకుంటే ఎంతో మంచిదని ఎన్‌బీకేఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి హితవు పలికారు. విద్యానగర్‌లో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డిపై పద్మనాభరెడ్డి భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటన్నారు. నేదురుమల్లి కుటుంబానికి ఉన్న పేరు ప్రతిష్ఠలు అప్రతిష్ఠపాలు చేశారన్నారు. కోర్టుకెళితే కేసులు కొట్టేశారని, అనుచరులతో అడ్డదారుల్లో కళాశాలకు వచ్చి ఇబ్బందులు సృష్టిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం కూడా ఇలాగే వ్యవహరించారన్నారు. ఆయన వయస్సు, పెద్దరికానికి ఇస్తున్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పద్మనాభరెడ్డిపై ఉందన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే మంచిదికాదన్నారు. అంతకు ముందు ఆయన ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో పరామర్శించారు. ఆయన వెంట వాకాడు సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు భక్తవత్సల్‌రెడ్డి, దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.


విజయ్‌కుమార్‌రెడ్డిని పరామర్శిస్తున్న రాంకుమార్‌రెడ్డి

స్పీడ్ ట్రయల్ విధానానికి స్వస్తి పలకాలి

గూడూరు(టౌన్): రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు అమలు చేస్తున్న స్పీడ్ ట్రయల్ విధానానికి స్వస్తి పలకాలని గూడూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేస్తూ విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీడ్ ట్రయల్ విధానం ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశంతో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అయితే న్యాయవాదులు సకాలంలో సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టలేకపోవడం, వాదోపవాదాలకు సిద్ధం కాకపోవడం, ప్రభుత్వ కార్యాలయాల నుంచి రికార్డులను తెప్పించుకోలేక న్యాయవాదులు నానా యాతనలు పడుతున్నారన్నారు. అందుకు తార్కాణంగా కొన్ని దావాలు డిస్మస్డ్ ఫర్ డిపాల్ట్ అవుతున్నాయన్నారు. దీంతో కక్షిదారులు నష్టపోతున్నారన్నారు. దీంతో విధులు బహిష్కరించామన్నారు. న్యాయవాదులు సాయికుమార్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, అబ్బయ్యరెడ్డి, పెంచలయ్య, హరనాథప్రసాద్‌రావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయవాదులు

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

గూడూరు(రూరల్): విద్యార్థినులు ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేవతీదేవి అన్నారు. గురువారం స్థానిక డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు యాంటి ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో చదివే సీనియర్ విద్యార్థినులు కొత్తగా చేరిన విద్యార్థినుల పట్ల గౌరవంగా మెలగాలన్నారు. శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పెడితే ర్యాగింగ్ కిందకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతిలక్ష్మి, విజయకళ, అనురాధ, విద్యార్థినుల పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

గూడూరు(టౌన్): కర్నూలులో ఓ ప్రైవేటు విద్యాసంస్థ యాజమాన్యంపై దాడికి పాల్పడిన విద్యార్థి సంఘం నాయకులపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డివిజన్ కార్యదర్శి మనోజ్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక కేశవనిలయంలో విలేఖరులతో మాట్లాడుతూ విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే వారి తల్లిదండ్రులను పరామర్శించేందుకు వచ్చిన యాజమాన్యంపై విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చందు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

చవితి వేడుకలకు సర్వం సిద్ధం

తడ : వినాయక చవితిని వేడుకగా జరుపుకునేందుకు అవసరమైన సామగ్రి సిద్ధమైంది. ప్రత్యేక ఆకృతులతో తయారైన వినాయక విగ్రహాలను పెద్ద ఎత్తున భక్తులు కొనుగోలు చేస్తున్నారు. గ్రామాల్లో పెద్దఎత్తున విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. పాములమిట్ట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మట్టివినాయక విగ్రహాలను తయారుచేశారు.

కిక్కిరిసిన దుకాణాలు

సూళ్లూరుపేట : వినాయకచవితి పండుగ కోసం కావాల్సిన పత్రి.. పండ్లు.. ఫలాలు.. కొనుగోలు చేసే ప్రజలతో సూళ్లూరుపేట బజారు గురువారం కిటకిట లాడిపోయింది. దుకాణాల వద్ద జనం బారులుతీరారు.

విగ్రహ ఏర్పాటుకు ఆటంకాలు లేకుండా చూడాలి

నాయుడుపేటరూరల్ : వినాయక చవితి పండుగ పర్వదినానికి వినాయక స్వామి విగ్రహ ఏర్పాటుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని న్యాయవాది పోట్లాపూడి శ్రీనివాసులు, రామకృష్ణాపురం వాసులు నాయుడుపేట రెవెన్యూ డివిజన్ పాలనాధికారి రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయుడుపేట ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఆర్డీవోతో మాట్లాడుతూ రామకృష్ణాపురంలో 20 సంవత్సరాలుగా వినాయక చవితికి వినాయకస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. 20 సంవత్సరాలుగా వినాయక చవితి వేడుకల్లో ఎటువంటి శాంతిభద్రతలకు విఘాతం కలగలేదని తెలిపారు. ఈ ఏడాది ఈ ప్రాంతంలో ఉన్న ఒక్క కుటుంబం విగ్రహ ఏర్పాటుకు అభ్యంతరాలు తెలుపుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో అన్ని కుల మతాల దాదాపు 200 కుటుంబాలు వినాయకస్వామి విగ్రహ ఏర్పాటుకు సముఖతగా ఉన్నారని ఆమేర వారి నుంచి సంతకాలు సేకరించామని తెలిపారు. ప్రశాంతంగా విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం వాసులు శేషాద్రి, వంశీ, రత్నశ్రీ, తదితరులు ఉన్నారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాది శ్రీనివాసులు, ఆర్‌కెపురం వాసులు

విజయ గణపతి ఉత్సవాలు ప్రారంభం

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపులో కొలువైన విజయగణపతి దేవస్థానంలో వినాయకచవితి పండుగను పురస్కరించుకుని గురువారం విజయ గణపతి ఉత్సవమూర్తి విగ్రహ ప్రతిష్ఠ, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి శ్రీలక్ష్మి బృందంవారిచే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. శుక్రవారం వినాయకచవితి సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు, శ్రీ మహాగణపతి హోమం, అనంతరం ప్రసాద వినియోగాలు, శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, సాయంత్రం నగరోత్సవం, టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు వారిచే కోలాటాలు, బాణసంచా వేడుకలతో అతి వైభవంగా నిర్వహిస్తామని నిర్వాహకులు వివరించారు.

చంద్రన్న బీమా పేదలకు వరం



బీమా పత్రం, చెక్కులను అందజేస్తున్న జడ్పీటీసీ విజేత, వేనాటి సతీష్‌రెడ్డి, టీడీపీ నాయకులు, అధికారులు

దొరవారిసత్రం: చంద్రన్న బీమా పథకం పేదకుటుంబాలకు ఒక గొప్ప వరం లాంటిందని దొరవారిసత్రం జడ్పీటీసీ సభ్యురాలు ముప్పాళ్ల విజేత అన్నారు. గురువారం దొరవారిసత్రం మండల కార్యాలయంలో మృతుల కుటుంబాలకు చంద్రన్న బీమా యోజన పథకం కింద చెక్కులు, బీమా పత్రాల పంపిణీ చేశారు. స్థానిక మండల టీడీపీ అధ్యక్షులు వేనాటి సతీష్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ పథకం కింద పది మంది లబ్ధిదారులకు చెక్కులు, బీమా పత్రాలను వారు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సర్పంచ్ జాన్‌రమేష్, మండల కో-ఆప్షన్ సభ్యులు షబ్బీర్, నాయకులు బుదూరు చంద్రయ్య, రామక్రిష్ణనాయుడు, అధికారులు ఐకేపి ఎపిఎం సుజనా, మండల చంద్రన్న బీమా మిత్ర రమణమ్మ, వారి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి వైసీపీ బలోపేతం

కోట: గ్రామస్థాయి నుంచి వైసీపీని బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలతో పాటు బూత్ కమిటీలు వేస్తున్నామని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మేరగ మురళీధర్ అన్నారు. కోటలోని ఎంపీపీ నల్లప్పరెడ్డి వినోద్‌రెడ్డి నివాసంలో గురువారం వైసీపీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మండలంలోని 21 పంచాయతీల్లో బూత్ కమిటీలు వేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ నల్లప్పరెడ్డి వినోద్‌రెడ్డి, కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

పద్మనాభరెడ్డి వయసుకు తగ్గట్లు ప్రవర్తించాలి

విద్యానగర్(కోట): వయస్సులో పెద్దవాడైన నేదురుమల్లి పద్మనాభరెడ్డి ఆయన స్థాయికి తగ్గట్టుగా వ్యవహరించాలని, దౌర్జన్యకాండకు దిగడం మంచి పద్ధతి కాదని బీజేపీ నాయకులు హితవుపలికారు. విద్యానగర్‌లో గురువారం బీజేపీ నాయకులు దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, పాపారెడ్డి శశిధర్‌రెడ్డి, తూపిలి రామచంద్రారెడ్డి, వేమారెడ్డి సనీల్‌రెడ్డి, పల్లెమళ్ల విజయసారథిరెడ్డి విలేఖరులతో మాట్లాడారు. ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోకి పద్మనాభరెడ్డితో పాటు ఆయన కుమారుడు, మనవడు దౌర్జన్యంగా విధ్వంసం చేయడం ఎంత వరకు సబబన్నారు. ఆయనలాంటి వ్యక్తికి ఇలాంటి పనులు తగవని పేర్కొన్నారు. ఇలాంటి సంస్కృతి వదిలి న్యాయబద్ధంగా ఉండాలని కోరారు.

వినాయక విగ్రహాల విక్రయాలతో ట్రాఫిక్ జామ్

సూళ్లూరుపేట : భారీ వినాయక విగ్రహాలను వివిధ సెంటర్లల్లో ప్రతిష్ఠించేందుకు వినాయక విగ్రహాలను కొనుగోలు చేసేందుకు వచ్చిన వాహనాలతో సూళ్లూరుపేటలోని విక్రమ్‌సారాబాయి మార్గ్‌లో ట్రాఫిక్ జామ్ అయిపోయింది. గురువారం రాత్రి సుమారు 2 గంటలపాటు ఎక్కడ వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. జాతీయ రహదారి నుంచి ఫ్లైఓవర్ వంతెన చివరి వరకు వాహనాలు బారులు తీరాయి. చివరికి స్థానిక ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో వచ్చి అడ్డదిడ్డంగా ఉన్న వాహనాలను క్రమబద్ధీకరించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

చెత్త నుంచి సంపద తయారీ

పెళ్లకూరు : పెళ్లకూరులో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో అధికారులు వాన పాములను వదిలిపెట్టారు. పంచా యతీల అభివృద్ధిలో భాగంగా వారి పంచాయతీలోనే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ద్వారా నిధులు సమకూర్చు కునేవిధంగా అధికారులు ఆయా గ్రామాలలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో నాగప్రసాద్, నాయకులు బైనా చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శులు యాస్మిన్, రూప్‌కుమార్, వసంతకుమార్ పాల్గొన్నారు.



వానపాములను విడిచిపెడుతున్న అధికారులు

రెండు మోటారు సైకిళ్ల ఢీ

- ఒకరి పరిస్థితి విషమం
- నలుగురికి తీవ్ర గాయాలు

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట పట్టణం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గురువారం రాత్రి రెండు మోటారు సైకిళ్లు ఢీకొన్న ఘటనలో ఐదుగురు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం మేరకు..ఓజిలి మండలం భట్లకనుపూరు గ్రామానికి చెందిన లోకేష్, వెంకటేశ్వర్లు, హేమంత్ నాయుడుపేటలో పనులు ముగించుకొని స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా తుమ్మూరు గ్రామానికి చెందిన కృష్ణ, జయ మరో మోటారు సైకిల్‌పై నాయుడుపేటకు వస్తుండగా ఈ రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరిలో లోకేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఉన్నత వైద్యసేవల కోసం నెల్లూరుకు తరలించారు. గాయాలపాలైన వెంకటేశ్వర్లు, హేమంత్, కృష్ణ, జయలను ప్రాథమిక చికిత్సల అనంతరం ఉన్నత వైద్యసేవల కోసం తిరుపతికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్లు బారులు



కాళంగినదిలో బారులు తీరిన ఇసుక ట్రాక్టర్లు

దొరవారిసత్రం: స్థానిక అవసరాలకు సైతం ఇసుక దొరకడం కష్టమైపోయిన పరిస్థితుల్లో .. అధికారులు రెండు రోజుల క్రితం తీసుకొన్న నిర్ణయాలతో ఇసుక రవాణా ట్రాక్టర్ల యజమానులకు ఊరటనిచ్చినట్లయింది. స్థానిక నిర్మాణాలకు ఇసుకను ఆయా ప్రాంతాల్లోని నదులు, కాలువలోని ఇసుకను తీసుకొనే వెసులుబాటు కల్పించడంతో గురువారం దొరవారిసత్రం మండలంలో తనియాలి వద్ద కాళంగినదిలో ఇసుక ట్రాక్టర్లు బారులు తీరాయి. ఇళ్ల నిర్మాణాలు, మరుగుదొడ్లు, ఇతర అవసరాల కోసం ట్రాక్టర్లతో ఇసుకను తరలించే పనిలో పడ్డారు. అధికారుల ఆంక్షలతో రెండు నెలలుగా కదలని ఇసుక ట్రాక్టర్లు, రెండు రోజులుగా ఇసుకను జోరాగా తరలిస్తున్నాయి.

చదువుకుంటే.. మంచి భవిష్యత్తు



దుస్తులు అందజేస్తున్న కిషోర్‌బాబు

నాయుడుపేటరూరల్ : చిన్ననాటి నుంచి బాగా కష్టపడి చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ నాయకులు పెసల కిషోర్‌బాబు అన్నారు. నాయుడుపేట మండలం విన్నమాల గిరిజనకాలనీలోని అనాథ చిన్నారులకు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని దుస్తులను పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు సంగీత, నవీన్, బాబులను కిషోర్‌బాబు చేరదీసి వారికి విద్యాభ్యాసాలు, సదుపాయాల కోసం ప్రతి నెలా 3వేల రూపాయలు అందజేస్తున్నారు.

తడలో గొలుసు చోరీ

తడ : తడలో గురువారం మహిళ మెడలో బంగారు గొలుసును దొంగలు లాక్కెళ్లారు. స్థానికంగా భాను అనే మహిళ ఓ పరిశ్రమలో పనిచేస్తుంది. గురువారం రాత్రి సమయంలో ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో నిప్పో పరిశ్రమకు ఎదురుగా జాతీయ రహదారిపై సైకిల్‌పై వెళ్తున్న భాను మెడలోని నాలుగు సవర్ల బంగారు గొలుసును పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు లాక్కెళ్లారు. బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది.

సెల్‌ఫోన్ చోరీ : స్థానిక శ్రీసిటీ సెజ్‌లోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న ఒక వ్యక్తి స్థానిక స్టేట్‌బ్యాంక్ సర్వీస్‌రోడ్డు వద్ద సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నడిచి వెళ్తుండగా బైక్‌పై వచ్చిన దొంగలు సెల్‌ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

సినిమా గ్రేడ్

నాయుడుపేట

సీఎస్‌తేజ	:	జయ జానకి నాయక
మురారి	:	ఫిదా
శ్రీవెంకటేశ్వర	:	నేనే రాజు..నేనే మంత్రి

సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి	:	జయ జానకి నాయక
ఎన్‌వీఆర్	:	నేనే రాజు..నేనే మంత్రి

మట్టి గణపతి ప్రదర్శన

సూళ్లూరుపేట : పర్యావరణం పాడుకాకుండా ఉండాలంటే మట్టి గణపతి విగ్రహాలనే ఉపయోగించాలని పేట గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ పెంచల్ లక్ష్మి విద్యార్థులకు చెప్పారు. ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయినులు తన్నీరు శశి, సంపూర్ణ మట్టిగణపతి ప్రతిమలను తయారుచేసే విధానాన్ని విద్యార్థులకు నేర్పించారు. అలా 60 మంది విద్యార్థులు రూపొందించిన వినాయక మట్టి ప్రతిమలతో ప్రదర్శన నిర్వహించారు.

వెంకయ్యస్వామి ఆరాధన

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట సమీపం మన్నారుపోలూరులోని భగవాన్ వెంకయ్యస్వామి మందిరంలో గురువారం ఆరాధన మహోత్సవం వైభవంగా జరిగింది. తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాతంతో ఆరాధన ఉత్సవాలను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం పేదలకు అన్నదానం చేశారు. సాయంత్రం 5 గంటలకు దశరథ బృందంచే నాదస్వర కచేరి జరిగింది. రాత్రి వెంకయ్యస్వామిని గ్రామంలో ఊరేగించారు.

నాయుడుపేటలో చవితి సందడి



వినాయకుడి తరలింపు

నాయుడుపేట : హిందువులకు ఏడాదిలో మొట్టమొదటి పండుగ వినాయక చవితి కావడంతో ప్రజలు ఎంతో ఆనందోత్సాహాలతో ఉత్సాహంగా వినాయక చవితి పండుగను జరుపుకొంటారు. గురువారం బజారువీధుల్లో పండ్లు, జాపత్రి, గొడుగులు, కొనుగోళ్లతో బిజీగా కనిపించారు. వస్త్ర దుకాణాలలో, కిరాణా దుకాణాలలో, పిండి మిల్లులు వీధులన్నీ కిటకిటలాడాయి. బజారువీధులన్నీ వినాయక విగ్రహాలతో, అరటిచెట్ల బోదెలతో, రంగురంగుల ఛత్రాలతో, పత్రిలతో, వివిధ రకాల పండ్లతో, చెరకుగడలతో, బజారువీధులు నిండిపోయాయి. యువత వినాయక విగ్రహాల ఏర్పాటులో నిమగ్నమయ్యారు.



పూలదుకాణం వద్ద జనం

న్యాయవాదుల నిరసన

సూళ్లూరుపేట : సూళ్లూరుపేటలో న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. 5 సంవత్సరాలు పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించాలని హైకోర్టు ఆదేశించడం వల్ల న్యాయమూర్తులు, న్యాయవాదులపై ఒత్తిడి పెరిగి కక్షిదారులకు సరైన న్యాయం జరగదని తెలిపారు. సూళ్లూరుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీవీ రమణారావు, ఎల్ చలపతి, చేని రమేష్‌బాబు, జలంధర్‌రెడ్డి, శ్రీరాములయాదవ్, జ్యోతి ప్రకాష్‌రెడ్డి, శాంతికుమార్, కవిత, తిలక్, పిఎన్ఆర్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగితే చర్యలు తప్పవు

చిట్టమూరు : వినాయక చవితి ఉత్సవాలు మొదలు నిమజ్జనం వరకు మద్యం ముట్టినట్లు తెలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ వేణుగోపాల్ హెచ్చరించారు. వినాయక చవితి కార్యక్రమాల్లో టీమ్ సభ్యులు తప్పనిసరిగా బొమ్మ వద్ద ఉండాలని సూచించారు. విద్యుత్ దీపాలంకరణలో ఎక్కడా నిర్లక్ష్యం చేయరాదన్నారు. నిమజ్జనం సమయంలో ఎక్కడైనా మద్యం సేవించి వెళ్తున్నట్లు తెలిసిన చర్యలు తీసుకుంటామన్నారు.

బస్ పాస్‌ల పంపిణీ



బస్ పాస్‌లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, ఆర్టీసీ అధికారులు

చిట్టమూరు : మండల పరిధిలోని గునపాడు ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు బస్ పాస్‌లు పంపిణీ చేశారు. తిన్నెలపూడి గ్రామానికి చెందిన కావేరి అశోక్‌రెడ్డి వితరణతో 60 మంది విద్యార్థులకు పాస్‌లు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు వెంకయ్య, ఓబుల్‌రెడ్డి, తిరుపతినాయుడు, అప్పాడి సుధాకర్, సుబ్బమ్మ, ఆర్టీసీ సిబ్బంది ఎస్ఆర్ చంద్రయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు.

ప్రాథమిక మిథ్య..!

- సమయపాలన పాటించని టీచర్లు
- తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య
- సెల్‌ఫోన్లతో కాలక్షేపం

ప్రాథమిక పాఠశాలలు	:	73
ప్రాథమికోన్నత పాఠశాలలు	:	01
ఉన్నత పాఠశాలలు	:	09
బాలికలు	:	2250
బాలురు	:	1850
ఉపాధ్యాయులు	:	127



ప్రాథమిక పాఠశాల

చిట్టమూరు : చక్కటి విద్యను అందించే అన్ని అర్హతలు కలిగిన గురువులు ఉన్నారు.... విద్యార్థులకు సరిపడు వసతులు ఉన్న పాఠశాల భవనాలు ఉన్నాయి... పిల్లల ఆటపాటలకు ఆటస్థలాలు.. మరుగుదొడ్లు, మంచినీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్య మిథ్యగా మారుతోంది. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదివిన విద్యార్థులు ఆరో తరగతికి వెళ్లినా తెలుగు సక్రమంగా చదవలేని పరిస్థితుల్లో ఉండడం శోచనీయం. ఏటా ప్రతి విద్యార్థికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫారం ప్రభుత్వం అందిస్తోంది. సర్వశిక్షాఅభియాన్ ద్వారా విద్య మా హక్కు నినాదంతో ప్రతి ఇంటా పిల్లలను చదివించాలని ప్రభుత్వం ఏటా కోట్లాదిరూపాయలు విద్యాశాఖ ద్వారా ఖర్చు చేస్తోంది. ప్రభుత్వ బడికెళ్లే విద్యార్థులు ప్రస్తుతం విద్యలో చాలా వెనుకబడి ఉన్నారు. పాఠశాల్లో ఉన్నంత వరకు మొక్కుబడి చదువులు, ఇంటికెళితే తల్లిదండ్రులు కనీసం అర గంట కూర్చోబెట్టి చదివించలేని పరిస్థితి నెలకొని ఉంది. బాధ్యతకలిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ప్రాథమిక విద్య పటిష్టత ఎలా ఉంటుందని కొందరి అభిప్రాయం. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధులు నిర్వర్తించడంలో రాజీపడక విద్యార్థుల భవిష్యత్ కోసం పాటుపడుతుంటే, మరికొంత మంది ఉపాధ్యాయులు వచ్చామా వెళ్లామా అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. దీంతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు ఇష్టపడం లేదు. గతంలో విద్యార్థులతో కళకళలాడిన యాకశిరి పాటిమిట్ట, జెకెపల్లిలో ఏడుగురు విద్యార్థులు, ఏకశిరి ఎస్ఇలో ముగ్గురు, గణ్ణంగిదిబ్బ బయ్యవారికండ్రిగలో ఎనిమిది మంది విద్యార్థులతో పాఠశాలలు నేడు వెలవెలపోతున్నాయి. అలాగే అరవపాళెం, మల్లాం మెయిన్ పాఠశాలలు పూర్తిగా మూత పడ్డాయి.

సమయపాలన గాలికి..

చిట్టమూరు మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సమయపాలన లేదు. ఉదయం 9గంటలకు మొదట గంట కొట్టాలి, తరువాత 9.05 గంటలకు రెండో గంట కొట్టాలి, ఆ తరువాత 9.15 గంటలకు ప్రార్థన చేయాలి. ఇదంతా ఉపాధ్యాయుడు, విద్యార్థుల ఇద్దరు తప్పనిసరిగా పాటించాలి. ఇలా కాకుండా ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు రాకపోవడంతో విద్యార్థులే ప్రార్థన పూర్తి చేసి బడిలో కూర్చుంటున్నారు. ఈ లోపు ఆలస్యంగా ఉపాధ్యాయులు బడికి వస్తుంటారు. కొందరు టీచర్లు వాట్సాప్‌లు, నెట్ ఆన్ చేసుకొని కాలక్షేపం చేస్తుంటారన్నా ఆరోపణలు ఉన్నాయి. సాయంత్రం 3.40 గంటలకు పాఠశాల మూతవేయాల్సి ఉండగా పలు ప్రాంతాల్లో 3కే క్లోజ్ చేసుకొని వెళ్లిపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరి నాణ్యమైన విద్య ఎలా వస్తుందని ప్రశ్నిస్తున్నారు.

ప్రాథమిక విద్య మెరుగుపడాలి



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కలగాలి. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఉంటే ప్రాథమిక విద్య మెరుగవుతుంది. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పేందుకు తల్లిదండ్రులు ముందుకొస్తారు.

– కొమ్మలపూడి అభిరామ్ (ఈశ్వరవాక)

బయో మెట్రిక్ విస్తరింపజేయాలి



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని విస్తరింపజేయాలి. తద్వార పాఠశాలల పనితీరు తెలుస్తుంది. ఈ విధానంపై పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల పర్యవేక్షణ ఉండాలి.

– ఎర్రబోతు కుమార్ (బురదగాలి)

పాఠశాలలపై పర్యవేక్షణ లేదు



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పని తీరుపై అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయింది. ఉపాధ్యాయులు వస్తున్నారా లేదా అన్న సమాచారం కూడా తెలుసుకోవడం లేదు. దాంతో ప్రాథమిక విద్య కుంటు పడుతోంది. ఉన్నతాధికారులు ఆలోచించాలి.

– క్రిష్ణయ్య (బయ్యవారికండ్రిగ)

నిత్య అన్నదానానికి రిక్షా వితరణ

తడ : మండల పరిధిలోని తడ కండ్రిగకు చెందిన శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్య అన్నదానానికి అమ్మ భగవాన్ సేవాట్రస్టు అన్నదాన సామగ్రి తరలించేందుకు వీలుగా రిక్షాను ఉచితంగా అందజేసింది. గురువారం సాయంత్రం స్థానిక దళితవాడలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో సేవాసంస్థ ప్రతినిధి ఉమాపతి దాసాజీ ఈ రిక్షాను ఫౌండేషన్ సభ్యులకు అందజేశారు. మునిక్రిష్ణయ్య, నాగరాజు, మురుగన్‌రెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

తడలో దోమలపై దండయాత్ర

తడ : తడ పంచాయతీలో సర్పంచ్ ఏడుమల్లె, పంచాయతీ కార్యదర్శి రమణయ్య గురువారం ఫాగింగ్ చేయించారు.

వెంకయ్య ఆరాధనోత్సవాలు

తడ : మండలంలోని చిన్నమాంబట్టు గ్రామంలో నిర్మాణంలో ఉన్న వెంకయ్యస్వామి దేవస్థానంలో గురు వారం స్వామివారికి ఆరాధనోత్సవాలు జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం చేశారు. మాంబట్టు సర్పంచ్ వేనాటి రాజారెడ్డి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు సురేష్‌రెడ్డి, దళపతి పాల్గొన్నారు.

శ్రీసిటీలో కలాం సందేశ్ వాహిని రథయాత్ర

తడ : మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం నిర్దేశించిన విజన్ 20:20ని చాటిచెప్పేలా రూపొందించిన కలాం సందేశ్ వాహిని ప్రచారరథం గురువారం శ్రీసిటీకి చేరుకుంది. ఈ రథయాత్ర అక్టోబరు 15వ తేదీ నాటికి రాష్ట్రపతి భవన్‌కు చేరుకోనుంది. ఆ రోజున అబ్దుల్ కలాం 86వ జయంతిని పురస్కరించుకొని ఈ రథయాత్ర రాష్ట్రపతి భవన్‌కు చేరుకునేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఇలా బయలుదేరిన ప్రచారరథం మార్గమధ్యంలో శ్రీసిటీకి చేరుకోగా చిన్మయ విద్యాలయ విద్యార్థులు , శ్రీసిటీ అధికారులు ప్రచారరథానికి స్వాగతం పలికారు.

విద్యుత్‌ఘాతానికి గేదెలు మృతి

పెళ్లకూరు : మండలంలోని కానూరు గ్రామానికి చెందిన వెంకటయ్య, వెంకటసుబ్బరాజులకు సంబంధించిన మూడు గేదెలు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాయి. గేదెలను మేతకు తోలుకొని వెళ్లి ఉండగా ఈ సంఘటన జరిగింది. 10 రోజుల క్రితం వీచిన గాలులకు విద్యుత్ స్తంభాలు ఒరిగి విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుండటంతో ఈ సంఘటన జరిగింది. విద్యుత్‌స్తంభాలు ఒరిగి పోయి విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయన్న సమాచారాన్ని విద్యుత్‌శాఖ అధికారులకు తెలిపినా వారు పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో సుమారు 60వేల రూపాయలు నష్టం వాటిల్లిందంటూ బాధిత రైతులు వాపోయారు. అధికారులు ఆదుకోవాలని కోరుతున్నారు.

పిడుగుపాటుకు ఇల్లు ధ్వంసం



ధ్వంసమైన ఇంటి ముందు బాధితుడు

సూళ్లూరుపేట : మండల పరిధిలోని ఇలుపూరు గ్రామ దళితవాడలో బుధవారం అర్ధరాత్రి పిడుగుపడి ఓ గృహం ధ్వంసమైంది. అదృష్టవశాత్తూ ఆ గృహంలో నిద్రిస్తున్న కుటుంబసభ్యులు ప్రాణాలతో బయటపడ్డారు. ఆ గ్రామ దళితవాడలో కొప్పా మోహన్ కుటుంబం స్వగృహంలో నిద్రిస్తుండగా అర్ధరాత్రి భారీ శబ్దంతో అతని ఇంటిపై పిడుగుపడింది. దాంతో వరండా కుప్పకూలింది. లోపల నిద్రిస్తున్న కుటుంబసభ్యులు భయంతో కేకలు పెట్టారు. చుట్టుపక్కలవారు లేచి ఆ గృహంలో ఉన్నవారిని బయటకు తీసుకువచ్చారు. రెవెన్యూ సిబ్బంది వెళ్లి సంఘటనను నమోదు చేశారు.

తడలో భారీ వర్షం



వేనిగుంట వద్ద పొలాల్లో చేరిన వర్షపునీరు

తడ : తడలో బుధవారం అర్ధ రాత్రి భారీ వర్షం పడింది. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్ల వారుజాము వరకు భారీ వర్షం కురిసింది. రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది. కరిపేటికాలువలో సైతం ఈ వర్షపునీరు ఓ మోస్తారుగా ప్రవహించింది. ఈ ఏడాది ఈ 8 నెలల సమయంలో ఇదే అతి పెద్ద వర్షంగా చెప్పుకోవచ్చు. 46.2 మిలీమీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ ఏడుకొండలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పిట్లకు కన్నీటి వీడ్కోలు

- నివాళులర్పించిన గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి ఎమ్మెల్యేలు, దేశం నేతలు



పిట్ల భౌతికకాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యేలు పాశంసునీల్, కురుగుండ్ల రామకృష్ణ, దేశం నేతలు కొండేపాటి గంగాప్రసాద్, వేనాటి

సూళ్లూరుపేట : మూడుమార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా నిరాడంబరజీవితం గడిపి బుధవారం కన్నుమూసిన పిట్ల వెంకటసుబ్బయ్య అంతిమయాత్ర గురువారం సాయంత్రం జరిగింది. సూళ్లూరుపేటలోని ఆయన కుమారుడు పిట్ల సుబ్రహ్మణ్యం గృహం నుంచి మన్నారుపోలూరు గ్రామంలోని వారి సొంత పొలాల వరకు ఈ అంతిమయాత్ర సాగింది. ఆ పొలంలో పిట్ల వెంకటసుబ్బయ్య భౌతికకాయానికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. పిట్ల వెంకటసుబ్బయ్య భౌతికకాయాన్ని ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ మంత్రి పరసారత్నం, దేశం నేతలు కొండేపాటి గంగాప్రసాద్, వేనాటి రామచంద్రారెడ్డి, వై హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నూలేటి విజయలక్ష్మి, పెంచలకోన ఆలయ చైర్మన్ నానాజీ, చెంగాళమ్మ ఆలయ చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఇవో ఆళ్ల శ్రీనివాసులురెడ్డి, కాంగ్రెస్ నేత బద్దెపూడి వేణుగోపాల్‌రెడ్డి, ముత్తుముద్దుకృష్ణ మొదలి, నాయుడుపేట దేశం నేతలు గూడూరు రఘునాథరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు నివాళులు అర్పించారు.

చిట్టమూరు : సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే పిట్ల వెంకటసుబ్బయ్య మృతిపై చిట్టమూరు మండల టీడీపీ టీడీపీ నేతలు గురువారం నివాళులర్పించారు. టీడీఈ మండల కన్వీనర్ గణపర్తి కిశోర్‌నాయుడు, జడ్పీటీసీ సభ్యులు దువ్వూరు భారతమ్మ, మండల మాజీ కన్వీనర్ దువ్వూరు మస్తాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, చిట్టమూరు సొసైటీ అధ్యక్షులు వి రాజగోపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎల్లశిరి మంజులమ్మ, సర్పంచ్‌లు పోలీన శ్రీనివాస్, సునీల్‌రెడ్డి, మురళి, సుబ్బరామయ్య, గొట్టికాటి కుమార్‌రెడ్డి, గుపర్ల శ్రీనివాసులు, నాగూరయ్య అంజలి ఘటించారు.

జూనియర్ కళాశాలలో రక్తదాన శిబిరం

మనుబోలు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కోదండరామపురంకు చెందిన చల్లా శ్రీకాంత్ ఆధ్వర్యంలో గూడూరు ప్రాంతీయ వైద్యశాల వైద్యులు సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎస్ఐ. శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మౌలాలి ప్రారంభించారు. ఎస్ఐ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల రక్తదానం చాలా గొప్పదన్నారు. ఒకరి రక్తదానం పలువురికి ఆ పదల్లో ఉపయోగపడుతుందన్నారు. 20 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసినవారికి నిర్వాహకులు పండ్లరసాలు అందజేశారు. రక్తదానం ఆరోగ్య ప్రదమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చింతగింజపై సూక్ష్మ గణపతి



మనుబోలు మండలంలోని యాచవరం గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఆలూరు రాము ఆచారి శుక్రవారం వినాయకచవితి సందర్భంగా చింతగింజపై లంబోదరుడిని చిత్రించి ప్రదర్శించాడు. వినాయక చవితి సందర్భగా ప్రజలకు గణేశ్ శుభాలు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించాడు.

- మనుబోలు

ఆదర్శప్రాయం డానియన్ ఫౌండేషన్

తోటపల్లిగూడూరు : జిల్లాలో డానియన్ ఫౌండేషన్ ట్రస్టు సేవలు ఆదర్శప్రాయంమని జిల్లా అదనపు వైద్యశాఖాధికారి డాక్టర్ రమాదేవి తెలిపారు. గురువారం మండలంలోని వరిగొండ హరిజనవాడలో కుష్టువ్యాధికి చికిత్స పొందుతున్న పేరం కొండమ్మకు ఆసరాగా డానియన్ ఫౌండేషన్ ట్రస్టు దాదాపు రూ.20వేలతో చిల్లర అంగడి ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ దూరంగా ఉన్న ప్రతి ఒక్కరిని జనజీవన స్రవంతిలోకి తెచ్చేందుకు డానియన్ ఫౌండేషన్ చేస్తున్న కృషి నిరుపమానమన్నారు. ఈ కార్యక్రమంలో వరిగొండ పీహెచ్‌సీ వైద్యుడు అమర్‌నాథ్‌రెడ్డి, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సతీష్, ఈపీఎంవో మన్మధరావు, ఫిజియోథెరపిస్ట్ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు ప్రోత్సాహం కరువు

వెంకటాచలం : పరిశ్రమలకు ప్రభుత్వం సరైన ప్రోత్సాహం ఇవ్వడం లేదని పలువురు పారిశ్రమికవేత్తలు ఆవేదన వ్యక్తం చేశారు. కాకుటూరు జిల్లా పరిశ్రమల కేంద్రం వద్ద చందు పశువుల మేత ఫ్యాక్టరీ నిర్మాణం కోసం గురువారం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సభలో వారు మాట్లాడారు. ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన వసతులు కల్పిస్తామని చేస్తున్న ప్రకటనలు ఆచరణలో కనిపించడంలేదని పారిశ్రమిక వేత్త శ్రీధర్ విమర్శించారు. క్షేత్ర స్థాయిలో పరిశ్రమలకు కనీస వసతులు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదన్నారు. ఈ విధానం వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు రావని మరో పారిశ్రామికవేత్త వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో వెంకటసుబ్బయ్య, ఆర్డీవో వెంకటేశ్వర్లు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ప్రమోద్‌కుమార్, తహసీల్దారు సోమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

చుక్కల భూమికి దరఖాస్తు చేసుకోండి

మనుబోలు : చుక్కల భూమి సమస్య ఎదుర్కొంటున్నవారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ బీ. లీలారాణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ చుక్కల భూమిగా చూపిన పట్టాపొలాలుగా రిజిష్టర్ అయిన భూమి గతంలో ప్రభుత్వం పాసుపుస్తకాలు రద్దు చేసిందన్నారు. దీనిని సవరిస్తూ ప్రభుత్వం అలాంటి భూ యజమానులు దరఖాస్తు చేసుకుంటే క్రమబద్ధీకరించాలని ఆదేశించిందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి 3నెలల గడువులోగా క్రమబద్ధీకరిస్తారన్నారు.

వాహనం డీకొని దంపతులకు గాయాలు

తోటపల్లిగూడూరు : ఇందుకూరుపేట మండల కొత్తూరు గ్రామానికి చెందిన మస్తానయ్య, సుభాషిణి దంపతులు బుధవారం రాత్రి ముత్తుకూరులోని బంధువుల ఇంటికి వెళుతున్నారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. అటుగావస్తున్న రావురువారి కండ్రిగ గ్రామానికి చెందిన శ్రీధర్ అనే వారిని గుర్తించి 108కు తెలిపాడు. 108 సిబ్బంది నగరంలోని ప్రభుత్వ వైద్యశాలకు వారిని తరలించారు. వారిఏరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

చలివేంద్రలో వైద్యశిబిరం

ముత్తుకూరు: ముత్తుకూరు పంచాయతీ చలివేంద్ర గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. చలివేంద్రలో ఇటీవల జరాలు ప్రబలడంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎపిడమిక్ వైద్యాధికారి వీరప్రతాప్, డాక్టర్ శశికళ శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా వుండవచ్చన్నారు. ప్రధానంగా కలుషిత నీరు తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ కాచి చల్లార్చిన నీరు తాగాలని ఆయన ప్రజలకు సూచించారు. వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.

మట్టి వినాయకుడే ముద్దు

మనుబోలు : మట్టి వినాయకుడే ముద్దు..రంగుల వినాయకులు వద్దంటూ స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం నినాదాలు చేశారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ తోకల పూడి సురేష్ మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించి పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. రంగుల వినాయకుడిని చెరువుల్లో, కాలువల్లో వదిలితే నీరు కలుషితం అవుతుందన్నారు. ఈ విషయంపై విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో రమేష్ కుమార్, బానుశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

స్థానిక శివాలయం ప్రాంగణంలో బీజేపీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ఆ పార్టీ మండలాధ్యక్షుడు బోలా శ్రీనువాసులు మహిళలకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రంగులు, రసాయనాలతో తయారు చేసిన బొమ్మలతో వాతావరణం కలుషితమవుతున్నాయన్నారు. .

నాగార్జున పాఠశాలలో..

పొదలకూరు: స్థానిక నాగార్జున ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తుగా గణేష్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయకుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎన్ లక్ష్మీదుర్గ మాట్లాడుతూ ఏటా భాద్రపద శుక్ల చవితి నాడు ఈ పండుగను ఆనందంగా జరుపుకుంటామన్నారు. వినాయక వ్రత కథను విద్యార్థులకు చదివి వినిపించారు. విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ గాయత్రీ, పీ లావణ్య, ఏ రజని, ప్రియాంక, సౌజన్య, మల్లీశ్వరి, లక్ష్మీప్రసన్న, వాణి పాల్గొన్నారు.



మనుబోలు : విద్యార్థులకు మట్టి విగ్రహాల పంపిణీ



పొదలకూరు: నాగార్జున స్కూల్‌లో గణపతి పూజ

రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

తోటపల్లిగూడూరు : మండలంలోని 2017-18 సంవత్సరానికిగాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు అభ్యర్థులకు గురువారం నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. 240 యూనిట్లు మండలానికి మంజూరు అవటంతోపాటు 6 సొసైటీలకు నిధులు మంజూరయ్యాయి. ఇందుకుగాను 1177 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎస్సీ కార్పొరేషన్ కింద మంజూరైన 82 యూనిట్లకుగాను 400 మంది దరఖాస్తు చేసుకోగా ఎస్టీ కార్పొరేషన్‌కు మంజూరైన 19 యూనిట్లకుగాను 100 మంది అభ్యర్థులు హాజరయ్యారు. బీసీ కార్పొరేషన్ కింద మంజూరైన 50 యూనిట్లకు 236 మంది, కాపు కార్పొరేషన్ కింద మంజూరైన 32 యూనిట్లకుగాను 120 మంది, మైనార్టీ కార్పొరేషన్ కింద 79 యూనిట్లకుగాను 164 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. క్రిష్టియన్ మైనారిటీలకు మంజూరైన రెండు యూనిట్లకు ఇద్దరు అభ్యర్థులు హాజరయ్యారు. వీరితోపాటు చాకలి, ఉప్పరసాగర, కృష్ణబలిజ, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, కల్లుగీత కార్మిక సొసైటీలకుగాను 153 మంది అభ్యర్థులు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన దరఖాస్తు పరిశీలనకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, టీడీగూడూరు, ఇందుకూరుపేట ఎస్బీఐ, పినాకినీ గ్రామీణ బ్యాంక్ ఈదూరు, సిండికేట్ బ్యాంకు కోడూరు, ఎస్‌బీఐ కొత్తూరు బ్యాంకు మేనేజర్లు, జడ్పీటీసీ సభ్యుడు మన్నెం చిరంజీవి, మండల ఉపాధ్యక్షురాలు సరళ కుమారి, ఎంపీటీసీ సభ్యులు బైనబోయిన శ్రీనివాసులు, సౌత్‌ఆమలూరు, తోటపల్లి, మాచర్లవారిపాళెం సర్పంచులు జి. పద్మ, స్వప్న, వినీలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తోటపల్లిగూడూరులో దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

ఎగబడిన అభ్యర్థులు

పొదలకూరు: పొదలకూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన రాయితీ రుణాల ఇంటర్వ్యూలకు లబ్ధిదారులు అధిక సంఖ్యలో హజరయ్యారు. ఎంపీడీవో, బ్యాంకర్లు, మండల స్కానింగ్ కమిటీ పాల్గొని ఈ ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇంటర్వ్యూల్లో ఎంపికైన వారి జాబితాను జీవో నెంబర్ 72 ప్రకారం 72 గంటల్లోగా ఆన్‌లైన్‌లో పొందు పరచడం జరుగుతుందన్నారు. మండలానికి మూడు సొసైటీ రుణాలు, కాపు రుణాలు 116, బీసీలకు 60, ఎస్సీలకు 83, ఎస్టీలకు 22, ముస్లిం మైనార్టీలకు 33, కల్లుగీత కార్మికులకు 92, మూడు సొసైటీ రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. మొత్తం మండలానికి 409 రుణాలు మంజూరు కాగా సుమారు 1600మంది వరకు ఇంటర్వ్యూలకు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల స్కీనింగ్ కమిటీ కన్వీనర్ మోపూరు శ్రీనివాసులురెడ్డి, సభ్యులు షేక్ జమీర్‌బాషా, తలచీరు అరుణాప్రసాద్, బొల్లినేని భారతమ్మ, పిల్లిపాక పెంచలప్రసాద్, సిండికేట్ బ్యాంక్, ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంక్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

సంతకాలతోనే సరి..

మనుబోలు : ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చే రాయితీ రుణాలకోసం నిర్వహించే ఇంటర్వ్యూలు దరఖాస్తుదారుల వద్ద అభాసపాలవుతున్నాయి. మండల పరిషత్ కార్యాలయంవద్ద గురువారం 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఇచ్చే రాయితీ రుణాలకు మండలంలో 1572 మంది దరఖాస్తులు చేసుకోగా ప్రభుత్వం మండలానికి వివిధ సొసైటీలు, కార్పొరేషన్‌ల నుంచి 218 యూనిట్లు మాత్రమే మంజూరు చేసింది. ఇంటర్వ్యూలు అనగానే దూర ప్రాంత గ్రామాల్లోంచి దరఖాస్తుదారులంతా పది గంటలకల్లా మండల కార్యాలయానికి చేరుకున్నారు. అయితే ఇంటర్వ్యూలకు పలు బ్యాంకుల నుంచి రావాల్సిన బ్యాంకర్లు 12 గంటల వరకు హాజరుకాకపోవడంతో దరఖాస్తుదారులకు నిరీక్షణ తప్పలేదు. మధ్యాహ్నం సమయంలో మండల రుణాల ఎంపీక కమిటీ సమక్షంలో దరఖాస్తుదారులంచి కుల, ఆదాయ, నకళ్లు సేకరించి సంతకాలు చేయించారు. ఇంటర్వ్యూ అయిపోయింది పోండి అనగానే ఇంతేనా అంటూ దరఖాస్తుదారులు వెనుదిరిగారు. సిండికేట్ బ్యాంకు క్షేత్రస్థాయి అధికారిణి మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూల కోసం 500మంది దాకా మండల కార్యాలయంలో పడిగాపులు కాచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్టమూరు అనితమ్మ, జడ్పీటీసీ సభ్యుడు తిరువీధి రమేష్, ఎంపీటీసీలు మమత, శ్రీనువాసులు, సర్పంచులు రంగయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరు: ముత్తుకూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రుణాల లబ్ధిదారుల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రుణాల ఎంపికకు సంబంధించి నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల ధ్రువీకరణలను పరిశీలించారు. కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ కుమార్ ఆధ్వర్యం వహించారు. మండలంలో 239 రుణాలు మంజూరు కాగా 900 మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారు. రుణాల మంజూరులో అర్హతలను పరిశీలించి పారదర్శకతతో లబ్ధిదారులను ఎంపిక చేశామని రమేష్‌కుమార్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను అధికారులకు అందజేస్తామన్నారు. ఎంపికైన వారికి త్వరగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పర్రి రత్నయ్య, పట్టపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరులో..



ముత్తుకూరులో..



మనుబోలులో హాజరైన అభ్యర్థులు

మట్టి వినాయకుడ్ని పూజించాలి

● మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్ర



మట్టి వినాయక ప్రతిమను మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారదకు అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్ర

వెంకటగిరి: మట్టి వినాయక ప్రతిమకు పూజ చేయడమే సమాజానికి మేలని రాజకుటుంబీకులు, మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్ర అన్నారు. గురువారం వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకొని పర్యావరణ పరిరక్షణ కోసం కుమార్ రాజా సర్వజ్ఞకుమార యాచేంద్ర స్థానిక నగరి వద్ద ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తొలి విగ్రహాన్ని ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారదకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాక ప్రతిమలకు పూజ చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. విషపూరిత పదార్థాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నీళ్లలో వేయడం అనేక జీవరాసులు మృత్యువాత పడటంతో పాటు పర్యావరణం క్షీణించి తద్వారా అనేక అనర్థాలు జరిగే ప్రమాదం ఉందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన కుమార్‌రాజా సర్వజ్ఞకుమార యాచేంద్రను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతు బాల, డాక్టర్ శేషంనాయుడు, కోటి నాయుడు, వాసునాయుడు, పునుగోటి విశ్వనాథనాయుడు, కావేరి పాకం రమేష్, బీరం రాజేశ్వరావు, శ్రీధర్, నారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు పాపారావు, రాగవయ్య పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ జాతర



పోలేరమ్మను దర్శించుకొంటున్న ప్రజాప్రతినిధులు

అముడూరు(డక్కిలి): మండలంలోని అముడూరు గ్రామంలో గురువారం గ్రామశక్తి పోలేరమ్మ జాతర అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి ఏటా గ్రామంలో పోలేరమ్మ జాతరను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీ. ఉదయం నుంచి పోలేరమ్మ ఆలయం వద్ద గ్రామస్థులు పొంగళ్లు పొంగించి అమ్మవారిక నైవేద్యం సమర్పించారు. తెల్లవారు జామున అమ్మవారికి పెద్ద సంఖ్యలో పొట్టేళ్లు, మేకలను బలిచ్చారు. అమ్మవారికి బలిఇచ్చిన పొట్టేళ్ల రక్తంతో కలిసిన అన్నంను పంటపొలాల్లో పొలి చల్లితే పంటలు బాగా పండుతాయన్నది భక్తుల నమ్మకం. అనంతరం అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. జాతరలో అమ్మవారిని జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, వెంకటగిరి ఏఎంసీ చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, ఆసుపత్రి సలహా కమిటీ చైర్మన్ చెలికం భాస్కరరెడ్డి, ఎల్ కోటేశ్వరరావు, క్రిష్ణయ్య తదితరులు దర్శించుకున్నారు.

ఎర్రచందనంపై అవగాహన

ఆకిలివలస(రాపూరు): ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు తిరుపతి అధికారులు గురువారం ఆకిలివలస గ్రామంలో ఎర్రచందనంపై రోడ్‌షో, లేజర్ షో ప్రదర్శన నిర్వహించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తే కఠినమైన చట్టాలు అమలులో ఉన్నట్లు హెచ్చరించారు. స్మగ్లింగ్ కార్యకలాపాలు విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, పాపారావు, శ్రీనివాసరావు, రమేష్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటగిరి

త్రిభువని: లై
జ్యోతిమహాల్: నేనే రాజు నేనే మంత్రి
భ్రమరాంభ : జయ జానకి నాయక

రాపూరు

శ్రీనివాసమహల్: నేనే రాజు నేనే మంత్రి
వేంకటేశ్వరమహల్: జయ జానకి నాయక

పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు

డక్కిలి: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ స్కూళ్లకు ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్‌లు మంజూరు అయినట్లు తహసీల్దార్ సయ్యద్ మునీర్‌బాషా తెలిపారు. అందుబాటులోని గ్యాస్ కార్యాలయానికి వెళ్లి కనెక్షన్ పొందవచ్చని తెలిపారు.

మొదలైన చవితి సందడి

వెంకటగిరి: పట్టణంలో గురువారం వినాయక చవితి కోలాహలం సంతరించుకొంది. పట్టణంలోని రోడ్డుకు ఇరువైపులా పూజా సామగ్రి దుకాణాలు, మట్టి, ప్లాస్టో ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక ప్రతిమలు అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. పల్లెల నుంచి పూజా సామగ్రి కొనుగోలుకు వచ్చిన జనంతో పురవీధులు కిటకిటలాడాయి. మండలంలో మూడేళ్లగా అతివృష్టి అనావృష్టి కారణంగా చెరువుల్లో నీరు లేక, కరెంట్ కష్టాలతో కరువు విలయ తాండవం చేస్తున్నా ప్రతి ఏటా వీధుల్లో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలు యథావిధిగా ఏర్పాటు చేయడంలో యువత నిమగ్నమయ్యారు. కరువు పరిస్థితులతో చందాలు పెద్దగా రాకపోయినా వచ్చిన కొద్దిపాటి మొత్తంతోనే ప్రతిమలను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో విగ్రం పెట్టి ఈ ఏడాది విగ్రహం ఏర్పాటు చేయకుండా ఉండటం చిన్నతనంగా భావించిన పలు ప్రాంతాల యువత వచ్చిన చందాలు నిర్వహణకు సరిపడవని తెలిసినా వెనకాడకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహాలను కొనుగోలు చేసిన వారు విగ్రహాలను వాహనాలపై ఉంచి గ్రామాలకు తీసుకు వెళుతూ చేసిన నినాదాలతో పట్టణం హోరెత్తింది.



వెంకటగిరి: పూజా సామగ్రి దుకాణాలు



రాపూరులో విక్రయానికి వినాయక ప్రతిమలు

కొలువుదీరిన గణనాథులు

రాపూరు: వినాయక చవితి సంబరాలు గురువారం సాయంత్రం నుంచే ప్రారంభమయ్యాయి. పట్టణంతో పాటు పల్లెల్లో తాత్కాలిక మండపాలు ఏర్పాటుచేశారు. మండపాల్లో గణనాథుడ్ని కొలువుదీర్చారు. మండపం ప్రాంగణమంతా విద్యుత్తు దీపాలంకరణ చేపట్టి శోభాయమానంగా తీర్చిదిద్దారు. తాత్కాలిక మండపాల వద్ద యువకుల సంబారాలు మిన్నుముట్టుతున్నాయి. బజారువీధిలో మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలతోపాటు, పూజా సామగ్రి కొనుగోలు చేశారు.

రుణమేళాకు పోటెత్తిన లబ్ధిదారులు

రూపూరు: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన రుణమేళాకు నిరుద్యోగ యువతీ యువకులు పోటెత్తారు. పెద్ద ఎత్తున ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు యువతీ యువకులకు రుణమంజూరుకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు రెండు వేల మందికి పైగా హాజరయ్యారు. మండలానికి 223 యూనిట్లు మంజూరు కాగా 1,700 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుకున్నారు. అయితే 2వేల మందికి పైగా హాజరైనట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు.



కిక్కిరిసిన లబ్ధిదారులు

పకడ్బందీగా రికార్డుల సవరణ: ఆర్డీవో

డక్కిలి: రెవెన్యూ రికార్డుల సవరణలు యుద్ధప్రాతికపదిన పకడ్బందీగా పూర్తిచేయాలని గూడూరు ఆర్డీవో అరుణ్‌బాబు ఆదేశించారు. బుధవారం డక్కిలికి వచ్చిన ఆయన తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. రికార్డుల క్రమబద్ధీకరణ, సవరణలపై ఆరా తీశారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు సకాలంలో సేలందించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సయ్యద్ మునీర్ బాషా ఉన్నారు.

ఉపాధ్యాయినికి ఘన సన్మానం

వెంబులూరు(డక్కిలి): వెంబులూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ కొడవలూరు మండలం రెడ్డిపాళెం ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన కోమలిని బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విధి నిర్వహణలో కోమలి చేసిన సేవలు ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దూడల పెంచలయ్య పాల్గొన్నారు. వెంబులూరు యూత్ సభ్యులు పాఠశాల అభివృద్ధికి రూ.10 వేలు విరాళం అందించారు.



ఉపాధ్యాయినిని సన్మానిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

నేడు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

డక్కిలి: మండలంలోని కమ్మపల్లి గ్రామంలో శుక్రవారం నర్రావుల ఫౌండేషన్ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందిస్తున్నట్టు నర్రావుల ఫౌండేషన్ కన్వీనర్ నర్రావుల ప్రకాశంనాయుడు తెలిపారు. ఈ ఏడాది మండల స్థాయిలో ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించి ప్రోత్సహిస్తామన్నారు. అదేవిధంగా వెంబులూరు పంచాయతీ పరిధిలో ఇంటర్, 10వ తరగతి, 8వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కూడా ఈ పురస్కారాలు అందుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి మువ్వా రామలింగం, నెల్లూరుకు చెందిన ప్రముఖ షుగర్ వ్యాధి వైద్య నిపుణులు జగదీష్, కిడ్నీ వ్యాధి వైద్య నిపుణులు మాధవ్ దేశాయ్ తదితరులు హాజరఅవుతారని తెలిపారు.



వెంకయ్యస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో వెంకయ్య ఆరాధన

రాపూరు: రాపూరు, తెగచెర్ల, గోనుపల్లి గ్రామాల్లో వెంకయ్యస్వామి ఆరాధనోత్సవలు గురువారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూల అలంకరణ చేసి భజనలు చేశారు. అనంతరం గ్రామోత్సవాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. గౌరమ్మస్వామి, పీ. వెంకయ్యస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ మోటార్లు వినియోగించుకోండి

రాపూరు: విద్యుత్ ఆదా చేసేందుకు ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంపు సెట్లు ఇస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ సబ్ ఇంజనీరు కార్తీక్ కోరారు. మండలంలోని సిద్ధవరం, గోనుపల్లి గ్రామాల్లో గురువారం రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యుత్తు ఆదా చేసేందుకు ప్రభుత్వం పాత మోటార్లును తీసుకుని వాటి స్థానంలో ఉచితంగా మోటార్లు ఇస్తుందని, రైతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. తొలి విడతగా రైతుల వద్ద నున్న 5 హెచ్‌పీ మోటార్లను మాత్రమే మార్చుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈఎస్‌ఎల్ ఇన్‌చార్జి ఇంజనీరు సందీప్, లైన్ ఇన్‌స్పెక్టర్లు గిరిబాబు, భాస్కర్ ఎల్‌ఎం నరసయ్య, రైతులు పాల్గొన్నారు.



సిద్ధవరంలో రైతులతో చర్చిస్తున్న అధికారులు